
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

22-3-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 51 పేజీలు: 12 వెల: 6.50



తమిళ గవర్నర్ రవిపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే
5లో




గురువారం చంద్రబాబుతో భేటీ అయిన పవన్

## చంద్రబాబుతో పవన్ భేటీ

### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

### ఉమ్మడి ప్రచార వ్యూహంపై చర్చ

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి గురువారం టిడిపి అధినేత చంద్రనాయుడుతో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. హైదరాబాద్‌లోని చంద్రబాబు నివాసంలో జరిగిన సమావేశంలో ఉమ్మడి కూటమికి సంబంధించి మిగిలిఉన్న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలపై అగ్రనేతల మధ్య చర్చలు సాగాయి.. ఎన్నికల్లో అనుసరించాల్సిన ఉమ్మడి వ్యూహంపై గంటపాటు సమావేశమయ్యారు. ఇప్పటికే టిడిపి 128 శాసన సభ స్థానాలకు సంబంధించి అభ్యర్థులను ప్రకటిం >>2

## లిక్కర్ స్కాం.. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ అరెస్టు

### రాజధానిలో టెన్షన్..టెన్షన్

రెండున్నర గంటల పాటు విచారణ అనంతరం అదుపులోకి తీసుకున్న ఇడి

రేపు కోర్టులో హాజరుపరచనున్న అధికారులు

లిక్కర్ వ్యాపారాలకు అనుగుణమైన పాలసీ తయారుచేసినట్లు కేజ్రీవాల్‌పై ఆరోపణ

కేసులో ఇప్పటికే సిసోడియా, కవిత సహ పలువురి అరెస్టు



**న్యూఢిల్లీ, మార్చి 21:** మద్యంపాలసీ కేసులో ఇప్పటివరకూ తొమ్మిదిసార్లు సమన్లు అందుకున్న ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను ఎట్టకేలకు ఇడి అధికారులు అరెస్టుచేసారు. గురువారం మధ్యాహ్నమే సెర్చివారంట్‌తో కేజ్రీవాల్ నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు కేజ్రీవాల్ ఆయన సతీమణి ఫోన్లను స్వాధీనంచేసుకుని మొత్తం సోదాలు నిర్వహించారు. రెండున్నర గంటలపాటు విచారించిన తర్వాత కేజ్రీవాల్‌ను అరెస్టుచేస్తున్నట్లుప్రకటించారు. దేశ చరిత్రలో తొలిసారి ఒక ముఖ్యమంత్రిని అరెస్టుచేసారు. అయితే ఆమ్ ఆద్మీపార్టీ మాత్రం కేజ్రీవాల్ ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ప్రకటించింది. అంతకుముందు ఢిల్లీ హైకోర్టులో దాఖలుచేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కేసు పురోగతిలో ఉన్నందున ఈదశలో రక్షణ ఇవ్వడం వీలుపడదని పేర్కొంటూ కేజ్రీవాల్‌పిటిషన్‌ను తిరస్కరించింది. వెంటనే సుప్రీంకోర్టులో హైకోర్టు ఉత్తర్వులను సవాల్‌చేసినప్పటికీ కేజ్రీవాల్‌కు ఊరటలభించలేదు. ఈలోపే సెర్చివారంట్‌తో సిఎం నివాసానికి చేరుకున్న ఇడి అధికారులు పటిష్టమైన బందోబస్తు >>2

## శాంతి భద్రతల్లో రాజీ పడొద్దు

### బాధ్యతలు విస్మరిస్తే కఠిన చర్యలు

గిద్దలూరు, ఆళ్లగడ్డ, మాచర్ల ఘటనలపై సిఇఒ అసహనం

ముగ్గురు ఎస్పీలకు క్లాస్ తీసుకున్న ముఖేష్ కుమార్ మీనా

**విజయవాడ,మార్చి21, ప్రభాతవార్త:** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల బాధ్యతలను విస్మరిస్తే తీవ్రంగా పరిగణిస్తామని ఎన్నికల ప్రధాన అధికారి(సిఇఒ) ముఖేశ్‌కుమార్ మీనా హెచ్చరించారు. పల్నాడు,ప్రకాశం,నంద్యాల జిల్లాల ఎస్పీలు పరమేశ్వర్‌రెడ్డి, రవిశంకర్‌రెడ్డి, కె,రఘువీరారెడ్డిలను ఏపీ ఎన్నికల ప్రధాన అధికారి (సిఇఒ) ముఖేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు ఆయన ఎదుట హాజరయ్యారు. గిద్దలూరు, ఆళ్లగడ్డ నియోజక వర్గాల్లో జరిగిన రాజకీయ హత్యలు, మాచర్లలో వాహనం తగలబెట్టిన ఘటనలపై ముఖేశ్‌కుమార్ మీనా తీవ్ర అసహనం వ్యక్తం చేసారు. ముగ్గురు ఎస్పీలతో ఆయన గురువారం >>2



ఎన్నికల ప్రధాన అధికారి ముఖేశ్‌కుమార్ మీనా

## అసంతృప్తులతో భేటీలు

### నియోజకవర్గాల వారీగా పార్టీ నేతలతో చర్చలు జరుపుతున్న సిఎం జగన్

### పిఠాపురం ఎమ్మెల్యే దొరబాబుతో ప్రత్యేకంగా భేటీ

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** రాష్ట్రంలో అనుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తిరిగి మంచి మేజార్టీతో అధికారంలోకి వస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ప్రతి నియోజక వర్గంలోను క్షేత్ర స్థాయి నుంచి పార్టీ శ్రేణులు వీలైనన్ని ఎక్కువ సార్లు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులు వివరించి ఓట్లు అభ్యర్థించాలని కోరారు.ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించామన్నారు. వారంతా ప్రచారంలో నిమగ్నం కావాలన్నారు. ప్రజలతో మమేకమై పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. అధికారపార్టీ వైకాంగ్రెస్ రాష్ట్రంలోని 175 అసెంబ్లీ నియోజకవర్గాలకు అభ్యర్ధులను ప్రకటించింది. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ,మహిళా అభ్యర్దులకు 50 శాతం వరకు టిక్కెట్లు కేటాయించింది.అగ్రవర్ణ సామాజిక వర్గాల ప్రభావం అధికంగా ఉండే చోట్ల బీసీ,మైనార్టీ అభ్యర్థులను పోటీకి నిలిపింది. ఫలితంగా అధికార పార్టీ ఎంపీలు,ఎంఎల్ఎలు పార్టీ రాజీనామా చేసి టిడిపి,కాంగ్రెస్,జనసేనల్లో చేరిన పరిస్థితులు ఏర్పడ్డాయి.70కిపైగా సీట్లులో సిఎం జగన్ అభ్యర్థులు, మార్పు స్థాన చలనం వంటి నిర్ణయాలు తీసుకున్నారు.ఫలితంగా ఆయా నియోజకవర్గాల్లో వచ్చిన అసంతృప్తిని సిఎం జగన్ క్రమంగా పరిష్కరిస్తూ వస్తున్నారు. వారికి ప్రత్యామ్నయ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ నెల 27 నుంచి "మేమంతా సిద్ధం" పేరిట బస్సుయాత్రను ఆయన చేపడుతున్నారు. ఇందులో భాగంగా ఆయన పలు జిల్లాల్లో పర్యటించడంతో పాటు జనంతో ఇంట్రాక్ట్ అవుతారు.ఈ నేపథ్యంలో సిఎం జగన్ రాష్ట్రంలో అభ్యర్దుల మార్పులు,చేర్పులు ఇతర అంశాలపై సాధ్యమైనంత వరకు ప్రతి రోజు పార్టీ శ్రేణులతో అక్కడి అసంతృప్తివాదులతో ఇంటార్ట్ అవుతున్నారు.ప్రతి నియోజకవర్గం నుంచి నాయకులను తన కార్యాలయానికి రప్పించి,వారితో మౌఖికంగా మాట్లాడుతున్నారు.ఆయా నియోజక వర్గాల నుంచి వచ్చే నాయకులతో ఆయన బిజీ, బిజీగా ఉంటున్నారు.ఈ క్రమంలో సిఎం గురువారం పిఠాపురం ఎంఎల్ఎ దొరబాబును తన కార్యాలయానికి పిలిపించారు. నిన్న ఎపి రాధా, రంగా మిత్రమండలి రాష్ట్ర అధ్యక్షుడు, కాపు నాయకుడు వంగవీటి నరేంద్ర వైకాంగ్రెస్ పార్టీలో సిఎం జగన్ సమక్షంలో చేరారు.ఇంచుమించు ఇదే



సమయంలో పిఠాపురం వైఎస్సార్సీ అభ్యర్థిని వంగా గీతా,ఎంపీ మిధున్‌రెడ్డిల వెంట జనసేన పిఠాపురం ఇన్‌చార్జ్ మాకినీడి శేషుకుమారి వైఎస్సార్సీలో చేరారు.ఈ పరిణామంపై దొరబాబు కొంత మనస్తాపం చెందినట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుసుకున్న సిఎం జగన్ వెంటనే ఆయనను తన దగ్గరకు పిలిపించారు.ఈ అంశంతో సహా పలు అంశాలపై ఆయనకు స్పష్టతను >>2


## విశాఖలో 25వేల కిలోల డ్రగ్స్ పట్టివేత



### ఇంటర్‌పోల్ సాయంతో షిప్‌యార్డ్‌పై దాడులు చేసిన సిబిఐ

### డ్రగ్స్ విలువ వేలకోట్ల పైనే, బ్రెజిల్‌నుంచి వచ్చినట్లు గుర్తింపు

**విశాఖ క్రైం- ప్రభాతవార్త:** విశాఖ నగరంలో ఆపరేషన్ గరుడ పేరిట ఇంటర్ పోల్ సహాయంతో సిబిఐ అండ్ కస్టమ్స్ అధికారులు దాడులు నిర్వహించి భారీఎత్తున డ్రగ్స్‌ను పట్టుకున్నారు. విశాఖ షిప్ యార్డులో జరిపిన దాడుల్లో ఇరవై ఐదు వేల కిలోల డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇంటర్ పోల్ సాయంతో ఈ డ్రగ్స్‌ను సిబిఐ దాడులు చేసి మరీ డ్రగ్స్‌ను స్వాధీనంచేసుకుంది. ఇంత భారీ మొత్తంలో డ్రగ్స్ పట్టుబడటం ఇదే మొదటిసారి అని అధికారులు అంటున్నారు. వెయ్యి బ్యాగుల్లో >>2





### గ్రూప్-1 మెయిన్స్ వివాదం

## సింగిల్‌బెంచి తీర్పుపై తాత్కాలిక స్టే

### హైకోర్టు కీలక ఆదేశాలు జారీ

**విజయవాడ,మార్చి21,ప్రభాత వార్త:** ఎపిపిఎస్సీ గ్రూప్-1 పరీక్ష రద్దుపై గురువారం ఎపి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పుపై తాత్కాలిక స్టేవిధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ప్రస్తుతం ఉద్యోగాల్లో ఉన్న వాళ్లు యధావిధిగా కొనసాగుతారని డివిజన్ బెంచ్ ఊరట ఇచ్చింది. ఎపిపిఎస్సీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ 27కి వాయిదా వేసింది. 2018 గ్రూప్-1 సర్వీసు 167 పోస్టులకి ఎపిపిఎస్సీ ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చింది. హైకోర్టు ఆదేశాలతో డిజిటల్ ముల్యాంకన రద్దు చేసి, ఒకసారి మాత్రమే మాన్యువల్‌గా మూల్యాంకన చేసామని ప్రభుత్వం,ఎపిపిఎస్సీ హైకోర్టులో వాదనలు విన్పించింది. ఎపిపిఎస్సీ బోర్డు,ఇరువర్గాల వాదనలు విన్న సింగిల్ జడ్జి బెంచ్ మెయిన్స్ పరీక్షను రద్దు చేస్తూ తీర్పును ఇచ్చింది. 2022న మే 26న ఎపిపిఎస్సీ ప్రకటించిన ఉద్యోగుల జాబితాను తిరస్కరించింది.ఆ నోటిఫికేషన్ కింద >>2

### ప్రచారం చేయకుండా

## ఖాతాలు ఫ్రీజ్!

### కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల స్తంభనపై అగ్రనేతల ఆగ్రహం

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీకి వరుస షాకులు తగులుతున్నాయి. ఓవైపు సీనియర్లు, జూనియర్లు పార్టీని వీడిపోతుంటే మరికొందరు కూటమిలో సీట్లపంపకాలు సక్రమంగా సజావుగా సాగడంలేదని చెపుతున్నారు. ఇటు అధికారంలో ఉన్న నరేంద్రమోడీ ఎన్డీయే కూటమి ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ పార్టీ మాత్రం ఆమేరకు దూకుడు ప్రదర్శించలేకపోతోంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ పార్టీకి చెందిన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్‌చేస్తూ కేంద్రనప్రభుత్వం ఆంక్షలు విధించడంతో మూలిగే నక్కపై తాటి



పండు పడ్డచందంగా హస్తం పార్టీ పరిస్థితి ఉంది. ఈ క్రమంలోనే ఎన్నికల ప్రచారంచేసుకునేందుకు తమ వద్ద డబ్బులు కూడా లేకుండా పోయాయని సోనియా, రాహుల్, ఖర్గే సహా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఆవేదన వ్యక్తం చేస్తు >>2

### చంద్రబాబుకు మళ్లీ

## గత ఫలితాలే: సజ్జల

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** అధికారంలోకి రావడానికి విపక్షనేత చంద్రబాబు ఆఖరి ప్రయత్నం చేస్తున్నారని ఎపి ప్రభుత్వ సలహాదారు, వైఎస్సార్సీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అందుకోసం ఆయన పలు అబద్ధాలు, కట్టుకథాలు, వింత ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఆయన ప్రయత్నాలు సాగవన్నారు. 2019లోనే చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలు గ్రహించినందున ఆయనను ఓడించారన్నారు. మళ్లీ ఆయన ఆ ఫలితాలే చూడబోతున్నారన్నారు.దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు అన్నారు.సీనియర్ పాత్రికేయుడు పి,విజయబాబు రచించిన "మహాదోపిడి" పుస్తకాన్ని సజ్జల ఆవిష్కరించారు. ఈ >>2



గురువారం రాత్రి ఢిల్లీలోని కేజ్రీవాల్ నివాసం వద్దనభారీ బందోబస్తు దృశ్యం

# అసంతృప్తులతో భేటీలు

>> ఇచ్చారు. దొరబాబు సేవలను ఎలా వినియోగించుకుంటాం,ఆయనకు ఎటువంటి ప్రాధాన్యత ఉండబోతుంది వివరించారు. దొరబాబు సిఎం జగన్‌తో మాట్లాడిన తరువాత సంతృప్తికరంగా వెళ్లారని పార్టీ నాయకులు చెబుతున్నారు.ఈ సందర్భంలో సిఎం జగన్ పిఠాపురంలో పవన్ పోటీ చేస్తున్నందున నాయకులందరు ప్రతిష్టాత్మకంగా తీసుకుని గెలుపును సాధించాలని ఆదేశించారు. ఇక్కడ మనం గెలవడం ఖాయం,మేజార్టీ చరిత్రలో నిలిచిపోవాలని సిఎం జగన్ వ్యాఖ్యానించినట్లు చెబుతున్నారు. కుప్పం నియోజకవర్గంలోను గెలుపు లక్ష్యంగా కార్యకర్తలంతా పనిచేయాలని సిఎం జగన్ ఆదేశించారు. కార్యకర్తలతో ఆయా అంశాలపైన ప్రభుత్వం సాధించిన విజయాలపైన వివరిస్తున్నారు.ఇప్పటికే పార్టీ శ్రేణులకు ఇచ్చిన ఆదేశాల్లో పలు మార్గదర్శకాలు జారీ చేసారు సిఎం జగన్. మేలో జరిగే సార్వత్రిక ఎన్నికలకు మన పార్టీ సర్వసన్నద్ధంగా ఉందన్న విషయంపై కార్యకర్తలు,ఇతర శ్రేణులు ఒకస్పష్టతతో ప్రజల మధ్యకు వెళ్లాలన్నారు.ఎన్నికలకు సంబంధించి పార్లమెంటు, అసెంబ్లీకి అభ్యర్థుల జాబితాను వెల్లడించామన్నారు. తాము వైనాట్ 175 లక్ష్య సమర నినాదంతో ముందుకు వెళ్తున్నామన్నారు. సామాజిక న్యాయం దిశలో అభ్యర్థుల ఎన్నిక జరిగిందన్నారు. తాము తమ అయిదేళ్ల పాలన కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళలు, మైనార్టీ, అగ్రవర్ణ పేదలకు పూర్తి స్థాయిలో సంక్షేమాన్ని అందించామన్నారు. గత ఎన్నికల సందర్భంలో ఎన్నికల ప్రణాళికను అనుసరించి నవరత్నాలు పథకాలు అమలుచేసామన్నారు.త్వరలోనే ప్రజల మనోభావాలు,వారి అవసరాలకు అనుగుణంగా తాజా ఎన్నికల మేనిఫెస్టో రూపొందిస్తున్నామన్నారు.ఇప్పుడు అమలవుతున్న సంక్షేమ పథకాలన్ని కొనసాగిస్తూ మరింత ప్రయోజనాత్మకంగా, పేదరికాన్ని తగ్గించే దిశలో పథకాలు అమలు చేస్తామన్నారు.ప్రజలు తమపై అత్యంత నమ్మకంతో తమకు అండగా నిలిచారన్నారు.వారి కలలను నేరవేర్చడం తమ బాధ్యత అన్నారు.ప్రజల పట్ల తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు.తమ ప్రభుత్వం పోత్తు నేరుగా ప్రజలతోనే అన్నారు. చేయగలిగిందే చేస్తామని చెబుతామన్నారు.మాట ఇచ్చాక అమలు చేస్తామన్నారు.

రాష్ట్రంలో మళ్లీ గెలుపుపై తనకు అత్యంత విశ్వాసం ఉందన్నారు. సిఎం జగన్ తనను కలుసుకున్న పార్టీ శ్రేణులకు, కార్యకర్తలకు గెలుపును ఎలా అందిపుచ్చుకోవాలనే దిశలో గైడ్ చేస్తున్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విపక్షాల విమర్శలు,వాటికి ఆటంకం కలిగించడానికి చేసిన ప్రయత్నాలు తదితరంశాలపై ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు వివరిస్తున్నారు.

# గత ఫలితాలే: సజ్జల

సందర్భంగా ఆయన మాట్లాడుతూ జన్మభూమి కమిటీలు ఏర్పాటు చేసి చంద్రబాబు ఏ విధంగా దోపిడీ సాగించారో అందరికి తెలుసునన్నారు. చంద్రబాబు వ్యవస్థలను ఎలా మేనేజ్ చేస్తాడన్న విషయాన్ని "మహాదోపిడి" పుస్తకంలో రచయిత విజయబాబు చక్కగా వివరించారన్నారు. కేంద్ర, రాష్ట్ర నిధులను చంద్రబాబు దోచుకున్న విధానాన్ని కుడా ఈ పుస్తకంలో స్పష్టంగా తెలియజేసారని వివరించారు. రాజకీయం అంటే దోపిడీ అన్నట్లుగా చంద్రబాబు పాలన సాగిందన్నారు.దేశానికి అవినీతిని పరిచయం చేసిన వ్యక్తి చంద్రబాబు తప్ప మరొకరు కాదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు దృష్టంతా మళ్లీ అధికారం చేజిక్కించుకోవడంపైనే ఉందన్నారు. అందుకోసం పవన్ కల్యాణ్‌ను, బిజెపిని వాడుకుంటున్నారని ఆరోపించారు. సిఎం జగన్ ప్రజల సంక్షేమం కోసం గత అయిదేళ్లుగా కష్టపడుతున్నారని ఎపి ప్రభుత్వ సలహదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.గత అయిదేళ్లల్లో ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలు 99శాతం వరకు అమలు చేసారన్నారు.ప్రజలతో మమేకమై,ఎన్నికల్లో మరోకసారి వారి ఆశ్శీస్సులను కోరేందుకు సిఎం జగన్ "మేమంతా సిద్ధం" పేరిట బస్సుయాత్రను చేపట్టారన్నారు. సిఎం జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారంటే చంద్రబాబు భయపడుతున్నాడన్నారు.

యాత్ర ఎందుకో చెప్పాలంటున్నారు.ఆయన బుది ఉంటే మేముచేసిన వాగ్దానాలను అమలు చేసామంటున్నాం, ఏమిచేయలేదో చంద్రబాబు చెప్పాలన్నారు. చంద్రబాబు వచ్చే ఎన్నికల తరువాత రాజకీయంగా కనుమరుగుకావడం తప్పదన్నారు.



గురువారం వారణాసిలోని మణికర్ణిక ఘాట్‌లో హోలీ వేడుకల దృశ్యం

# కేజ్రీవాల్ అరెస్టు

>> మధ్య సోదాలు నిర్వహించారు. ఆ తర్వాత కేజ్రీవాల్‌ను విచారించిన అధికారులు అరెస్టుచేస్తున్నట్లు ప్రకటించారు. అరెస్టుకు ఉన్న ఆధారాలతో ఉన్న అభియోగపత్రాన్ని కేజ్రీవాల్‌కు అందచేసారు. మద్యంకేసులో మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద అరెస్టుచేస్తున్నట్లు ఇడి వెల్లడించింది. రద్దుచేసిన ఎక్సైజ్‌పాలసీ కేసుకు సంబంధించి ఇడి అధికారులు ఆధారాలతోసహా వచ్చి కేజ్రీవాల్‌ను విచారించారు. మనీలాండరింగ్ నిరోధక చట్టంసెక్షన్ 50 కింద కేజ్రీవాల్‌ను విచారిస్తున్నట్లు కరెప్పారు. కేజ్రీవాల్ నివాసంలో రెండు ట్యాబ్లెట్లు, నాలుగు ఫోన్లను ఇడి అధికారులు స్వాధీనంచేసుకున్నారు. మొత్తం 12 మందికిపైగా సీనియర్ అధికారులు జాయింట్ డైరెక్టర్ నేతృత్వంలో కేజ్రీవాల్ నివాసానికి చేరుకుంది. మద్యంకేసులో 100 కోట్లు వరకూ సేకరించిన సొమ్ము ఎవరికి వెళ్లింది? ఎక్కడికి వెళ్లింది? ఏంచేసారన్న అంశాలపైనే కేజ్రీవాల్‌ను విచారణలో పదేపదే ప్రశ్నించినట్లు తెలిసింది. ఈకేసుకు సంబంధించి విచారణకు రావాలని ఇడి ఇప్పటికే తొమ్మిదిసార్లు సమన్లు ఇచ్చినా కేజ్రీవాల్ హాజరయ్యేందుకు నిరాకరించారు. మరోవైపు ఈకేసులో కేజ్రీవాల్‌కు ఢిల్లీ హైకోర్టులో ఊరట కూడా లభించక పోవడంతో అరెస్టునుంచి మినహాయింపు లభించలేదు. పైగా ఈకేసులో వివరణ ఇవ్వాలని ఇడి అధికారులకు నోటీసు ఇచ్చిన హైకోర్టు వచ్చేనెల 22నాటికి నివేదిక ఇవ్వాలని కోరింది.

హైకోర్టు చెప్పిన కొన్ని గంటల వ్యవధిలోనే ఇడి అధికారులు ఇంటికి చేరుకుని ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టుచేసిన కేజ్రీవాల్‌ను ఇడి కార్యాలయానికి తరలించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల వేళ కేజ్రీవాల్ అరెస్టు ఆపార్టీకి ఢిల్లీ, పంజాబ్‌పరంగా భారీ షాక్ అనే చెప్పాలి. ఇప్పటికే ఈకేసులో తెలంగాణ ఎమ్మెల్యే కల్వకుంట్ల కవిత, ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియా ఇతర ప్రముఖులందరినీ అరెస్టులు చేసారు. కొందరు అప్రూవర్లుగా మారి బెయిల్‌పై ఉన్నారు.

కేజ్రీవాల్ నివాసంలో సోదాలు జరుగుతున్న సందర్భంగా సిఎం నివాసం వద్ద 144వ సెక్షన్ విధించారు. ఆప్ మంత్రులు ఎవ్వరినీ కూడా లోనికి అనుమతించలేదు. ఆప్ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడకు చేరుకుని నిరసనప్రదర్శనలు నిర్వహించారు. ఢిల్లీపోలీసులతోపాటు సిఆర్‌పిఎఫ్ వంటి కేంద్ర బలగాలను కూడా రప్పించారు. వందలాది మంది ఢిల్లీపోలీసులు, ర్యాపిడ్ యాక్షన్‌ఫోర్స్ బృందాలు సిఎం కేజ్రీవాల్ నివాసం వద్ద బందోబస్తు విధులకు మొహరించారు. ఢిల్లీ ఉత్తర డిసిపి స్థాయిలో మొత్తం కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లుజరిగాయి. ఇదిలా ఉంటే ఆప్ మంత్రి అతిషి మాట్లాడుతూ తమ నాయకుడు జైలునుంచే పాలన సాగిస్తారని, ఇప్పటివరకూ ఈకేసులో ఒక్కరూపాయికూడా రికవరీచేయలేకపోయారని వాదించారు.

ఈ పోరాటం ఆగదని, సుప్రీంకోర్టులో సైతం సవాల్‌చేస్తున్నట్లు వెల్లడించారు. అత్యవసర విచారణకింద మా న్యాయవాదులబృందం విచారణచేస్తోందని ప్రకటించిన అతిషి తమ నాయకుడిని ఏచట్టం కూడా ప్రభుత్వం నడపకుండా అడ్డుకోలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఎన్నికల సమయంలో ఇదంతా ఓటుబ్యాంకు రాజకీయాలకోసమేనని, ప్రతిపక్షాలను అణగదొక్కేందుకే ఇడి, సిబిఐ వంటి దర్యాప్తుసంస్థలను ఎన్డీయే బిజెపిలుప్రయోగిస్తున్నాయని మోడీ, అమిత్‌షాలే ఇందుకు బాధ్యత వహించాలని అతిషి పేర్కొన్నారు.

# ఖాతాలు ఫ్రీజ్!

>> న్నారు. లోక్‌సభ ఎన్నికలముందు తమ పార్టీ బ్యాంకు అకౌంట్లను ఫ్రీజ్‌చేసి కేంద్ర ప్రభుత్వం దెబ్బతీస్తున్నదని కాంగ్రెస్ ఆరోపించింది. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాలను స్తంభింపచేయడం, ఎన్నికల బాండ్ల అంశంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్‌గాంధీలు గురువారంమ ఆట్లాడుతూ మోడీ సర్కారుపై తీవ్ర విమర్శలుచేసారు. కాంగ్రెస్ పార్టీ ఆర్థికమూలాలను దెబ్బతీయడంద్వారా పార్టీని ఎన్నికల్లో మరింత దెబ్బతీయాలని మోడీ కుట్రచేస్తున్నారని ఆరోపించారు. అకౌంట్లు స్తంభింపచేయడంతో ప్రచారం చేయలేకపోతున్నామని ఆవేదన వ్యక్తంచేసారు. ప్రచారంకోసం తమ పార్టీ నాయకులను ఎక్కడికీ పంపించలేకపోతున్నామని, విమానాలసంగతి అటుంచితే కనీసం నేతలకు రైలు టికెట్లు కొనడానికికూడా తమ పార్టీవద్ద డబ్బులు లేవని రాహుల్‌గాంధీ అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓటర్లలో 20శాతం ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇస్తున్నారని, కానీ ప్రస్తుతం కేంద్రం తీసుకున్న చర్యలతో తాము రెండురూపాయలుకూడా ఖర్చుచేయలేని దీనస్థితిలో ఉన్నామని రాహుల్ ఆవేదన వ్యక్తంచేసారు. తమ బ్యాంకు ఖాతాలు స్తంభింపచేస్తోందని ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసినా ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని రాహుల్ వివరించారు. కేంద్రం చేస్తున్న పనులు కేవలం కాంగ్రెస్ పార్టీఖాతాలను స్తంభింపచేయడం కాదని, భారత దేశప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమేనని ప్రస్తుతం దేశంలో అదెక్కడా లేదని మండిపడ్డారు.

ఎన్నికల్లో పోటీలేకుండా చేసుకోవాలనే కాంగ్రెస్ పార్టీనికుట్రలతో అడ్డుకుంటున్నారన్నారు. అంతేకాకుండా పార్టీ ఖాతాలోని డబ్బులను కేంద్రం బలవంతంగా లాగేసుకుంటున్నదని సోనియా గాంధీ ఆరోపించారు. ఆర్థికంగా దెబ్బతీసేందుకు ప్రధానిమోడీ కేంద్ర ప్రభుత్వ వ్యవస్థలను ఉపయోగించుకుని నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఎన్నిక అడ్డంకులు సృష్టించినా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సమర్థవంతంగా ప్రచారంచేస్తుందని సోనియా అన్నారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా జరగాలంటే స్తంభింపచేసిన పార్టీ ఖాతాలను పునరుద్ధరించాలని మల్లిఖార్జున్‌ఖర్గే కోరారు. ఎన్నికల సమయాన్ని చూసి కావాలనే ఇలా వ్యవహరించారని ఖర్గే మండిపడ్డారు.

# పవన్ భేటీ

>> చిన సంగతి విదితమే.. అయితే పెండింగులో ఉన్న అసెంబ్లీ స్థానాలు, పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల జాబితాను ఇవాళో, రేపో విడుదల చేసే అవకాశం ఉందని తెలిసింది.. ఇదిలా ఉండగా ఈనెల 26 నుంచి టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఎన్నికల ప్రచారం ప్రారంభించనున్నారు. అందుకు గానూ ఎన్నికల ప్రచారానికి సంబంధించి జనసేన అధినేత పవన్ ప్రణాళికలు చేస్తున్నారని సమాచారం.. అంతే కాకుండా ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం , ఎంపికైన అభ్యర్థుల జాబితాపై తుది కసరత్తు, ఉమ్మడి ప్రచార వ్యూహంపై ఇరు పార్టీల అధినేతల మధ్య కీలకంగా చర్చసాగింది.

# లిక్కర్ కేసులో ఇప్పటివరకూ 14 మంది అరెస్టు

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఢిల్లీప్రభుత్వం రద్దుచేసిన వివాదాస్పద ఎక్సైజ్ పాలసీ కేసుకు సంబంధించి ఇప్పటివరకూ ఇడి, సిబిఐ అధికారులు 14 మందిని అరెస్టుచేసారు. వీరిలో మొట్ట మొదటిసారిగా ఆప్ కమ్యూనికేషన్స్ ప్రతినిధి విజయ్‌నాయర్‌ను సిబిఐ అరెస్టుచేసింది. తర్వాత ఢిల్లీ ఉపముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను అరెస్టుచేసింది. అంతకుముందు ఆప్ నేతలు సంజయ్‌సింగ్; బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కవితలు ఇదే కేసులో అరెస్టు అయిన సంగతి తెలిసిందే. ఈడీ నలుగురిని అరెస్టుచేస్తే సిబిఐ బిజినెస్‌మాన్ అమిత్ అరోరాను అరెస్టుచేసింది.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:21/03/24

| DAY - SINGAM SERIES Dr No:231 | DAY - KUIL SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 225321 | 1st Prize Rs.100000/- 766467 |
| 2nd Prize Rs.7000/- 78166 | 2nd Prize Rs.7000/- 88412 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10849 21335 25728 29146 38628 | 30212 37102 56248 61420 73007 |
| 45791 57627 69323 71826 78394 | 79430 80882 85108 91514 96855 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1175 1208 2373 5475 6069 6442 6530 | 0987 1003 1127 1692 1770 5440 6636 |
| 7769 8306 9753 | 7011 7562 9646 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0136 0374 2050 2134 3912 5356 6262 | 0440 0502 5592 6650 6712 7033 7470 |
| 8881 9878 9939 | 8109 9101 9773 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0065 1266 2271 3377 4410 5460 8602 | 0086 1346 2768 4351 6540 7990 9322 |
| 0183 1330 2426 3384 4516 5720 8615 | 0239 1549 2771 4400 6576 8031 9332 |
| 0299 1431 2461 3400 4578 5873 8646 | 0256 1582 2930 4519 6594 8184 9476 |
| 0594 1476 2493 3772 4585 6543 8750 | 0371 1584 2933 4620 6875 8206 9662 |
| 0650 1566 2594 3824 4604 6671 9015 | 0465 1629 3123 4786 6904 8217 9781 |
| 0657 1665 2635 3828 4632 7013 9235 | 0514 1741 3237 4854 6917 8339 9817 |
| 0740 1705 2865 3832 4688 7274 9277 | 0600 1782 3272 4873 7058 8495 9823 |
| 0886 1776 2915 4029 4845 7383 9281 | 0762 1845 3290 5147 7209 8552 9828 |
| 0924 1876 3006 4153 4886 7461 9492 | 0847 2311 3520 5215 7442 8577 9960 |
| 0937 1973 3066 4179 4984 7557 9700 | 0879 2334 3527 5235 7495 8816 9989 |
| 0942 1996 3178 4208 5101 7577 | 0923 2432 3787 5661 7585 8838 |
| 1067 2053 3184 4211 5112 7613 | 1043 2485 3801 5769 7590 8907 |
| 1089 2062 3221 4215 5140 7740 | 1081 2590 3846 6010 7707 9019 |
| 1125 2095 3233 4253 5166 8030 | 1200 2609 4059 6059 7908 9189 |
| 1228 2259 3245 4352 5264 8109 | 1269 2744 4198 6224 7955 9236 |

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:21/03/24

| DAY - ROSA SERIES Dr No:231 | DAY - DEAR SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.100000/- 984882 | 1st Prize Rs.100000/- 542902 |
| 2nd Prize Rs.7000/- 84247 | 2nd Prize Rs.7000/- 69913 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15817 15877 22069 27311 28112 | 09970 22426 23309 25212 31321 |
| 41270 47104 50484 62293 74328 | 60336 62438 64176 65243 92344 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0392 0800 1312 1629 2846 5789 6225 | 0003 0836 3777 4080 6342 6591 8110 |
| 6420 7877 8244 | 8589 8711 8779 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0518 1116 2490 2960 3223 4951 6118 | 0340 1930 4377 5131 5644 5656 5757 |
| 6941 9277 9761 | 6316 6692 7636 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0120 1393 2799 4729 5855 7943 9245 | 0064 1453 2642 3805 5682 7015 8635 |
| 0136 1520 2870 4801 5947 7968 9401 | 0076 1674 2643 3814 5795 7036 8663 |
| 0500 1638 3007 4810 6104 7990 9519 | 0291 1738 2774 4100 5903 7325 8682 |
| 0764 1778 3059 4839 6117 8007 9583 | 0379 1756 2816 4195 5922 7327 8723 |
| 0782 1789 3390 4841 6187 8226 9628 | 0547 1816 2908 4475 5923 7581 8729 |
| 0789 1813 3572 4842 6504 8265 9629 | 0567 1934 2930 4486 5963 7612 8814 |
| 0839 1846 3728 5035 6583 8271 9644 | 0595 1957 2985 4648 6049 7645 9051 |
| 0922 2026 3735 5194 6752 8578 9735 | 0893 2048 3027 4676 6102 7719 9133 |
| 0975 2044 3754 5222 6969 8587 9859 | 1040 2105 3096 4860 6165 7846 9167 |
| 1083 2057 4103 5318 7057 8598 9891 | 1181 2140 3177 5181 6177 8111 9669 |
| 1178 2170 4237 5366 7320 8744 | 1231 2215 3245 5275 6257 8176 |
| 1191 2239 4332 5523 7474 8821 | 1294 2330 3306 5290 6404 8254 |
| 1235 2484 4408 5573 7530 8842 | 1326 2348 3648 5317 6815 8267 |
| 1303 2546 4615 5628 7561 8914 | 1397 2530 3712 5372 6819 8304 |
| 1368 2558 4673 5689 7903 9033 | 1430 2582 3717 5619 6873 8605 |

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:21/03/24

| DAY - THANGAM SERIES Dr No:231 | DAY - VAIRAM SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.100000/- 176736 | 1st Prize Rs.50000/- 831693 |
| 2nd Prize Rs.7000/- 34060 | 2nd Prize Rs.7000/- 69740 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00468 07401 10147 17782 28363 | 18118 30950 39416 52610 59408 |
| 54284 60938 86057 88173 98925 | 61661 74163 81940 87577 95059 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1880 2390 2624 2787 3657 3845 6989 | 1041 1064 1504 1928 5592 6690 7437 |
| 7482 8563 8792 | 7948 8222 9350 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0007 1537 2037 4480 4582 4600 5471 | 0381 1045 1318 1683 2653 2670 5724 |
| 6064 8592 9622 | 7012 7024 8633 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0171 1102 2806 4270 5998 7618 8734 | 0144 2163 3565 4949 6363 7713 8998 |
| 0206 1135 2834 4275 6136 7633 8863 | 0256 2285 3628 5053 6434 7911 9142 |
| 0236 1161 2922 4355 6148 7680 9011 | 0348 2459 3651 5065 6462 7914 9180 |
| 0283 1457 2992 4609 6198 7768 9019 | 0412 2491 3652 5128 6480 8035 9275 |
| 0378 1752 3021 4825 6421 7771 9027 | 0933 2568 3753 5333 6647 8069 9464 |
| 0399 1835 3269 4899 6550 7926 9193 | 1070 2625 3834 5392 6928 8070 9733 |
| 0435 1961 3420 5016 6565 8087 9319 | 1299 2628 4089 5397 6968 8087 9812 |
| 0437 1972 3464 5235 6600 8200 9392 | 1347 2699 4140 5526 7003 8179 9856 |
| 0539 2075 3494 5273 6694 8203 9781 | 1352 2824 4184 5668 7080 8274 9957 |
| 0606 2209 3501 5374 6752 8284 9963 | 1452 2873 4264 5768 7129 8336 9968 |
| 0626 2398 3627 5382 6796 8405 | 1564 2966 4449 5792 7249 8380 |
| 0748 2466 3676 5420 7204 8584 | 1658 2969 4642 5920 7289 8796 |
| 0777 2529 3685 5470 7272 8613 | 1695 3163 4649 6008 7355 8824 |
| 0800 2570 3688 5668 7343 8642 | 1721 3228 4665 6324 7489 8879 |
| 0850 2597 4144 5851 7499 8695 | 2057 3307 4846 6343 7524 8942 |

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:21/03/24

| DAY - NALLANERAM SERIES Dr No:231 | DAY - MANI SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 635220 | 1st Prize Rs.50000/- 475272 |
| 2nd Prize Rs.7000/- 31012 | 2nd Prize Rs.7000/- 16602 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 31340 36131 39359 58316 70641 | 21469 22045 25593 29513 33312 |
| 73901 80744 87160 88577 91825 | 35715 67191 74240 79959 80151 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0386 1283 3615 5752 5805 7518 8277 | 0647 2039 2334 3269 4021 4713 5308 |
| 8892 8970 9105 | 6557 7452 9487 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2165 2927 3135 3196 3553 5126 6747 | 0004 0030 1543 2720 3434 4920 6675 |
| 7972 8476 9247 | 6874 9736 9892 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0134 0980 2568 4403 5596 7049 8755 | 0001 1743 3797 4899 6122 7485 8654 |
| 0144 1029 2665 4576 5684 7245 8854 | 0008 1848 3815 4938 6151 7620 8677 |
| 0178 1032 2687 4661 5796 7308 8950 | 0066 1873 3887 5018 6187 7671 8781 |
| 0193 1177 2787 4778 5860 7504 8963 | 0344 1986 4018 5049 6391 7678 8857 |
| 0212 1213 2789 4795 6026 7714 8972 | 0467 2361 4063 5146 6537 7798 9012 |
| 0218 1308 2957 4843 6265 7723 9035 | 0826 2462 4113 5327 6579 7909 9380 |
| 0286 1390 2984 4844 6337 7747 9140 | 0922 2570 4137 5331 6720 8033 9434 |
| 0408 1553 3003 5062 6344 7799 9214 | 1008 2594 4423 5398 7050 8057 9919 |
| 0545 1607 3320 5144 6403 7850 9332 | 1085 3108 4476 5427 7057 8087 9979 |
| 0591 1872 3478 5147 6405 7855 9472 | 1111 3207 4494 5506 7076 8107 9980 |
| 0600 2012 3613 5199 6424 8062 | 1375 3237 4657 5660 7124 8200 |
| 0633 2055 3786 5238 6440 8142 | 1441 3472 4729 5664 7253 8319 |
| 0789 2145 3885 5328 6475 8262 | 1630 3527 4738 5669 7288 8416 |
| 0842 2310 4005 5416 6894 8457 | 1654 3642 4819 5800 7312 8446 |
| 0898 2555 4100 5451 6895 8551 | 1698 3770 4865 5846 7471 8473 |

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:21/03/24

| DAY - KUMARAN SERIES Dr No:231 | DAY - VISHNU SERIES Dr No:231 |
|---|---|
| 1st Prize Rs.50000/- 366749 | 1st Prize Rs.50000/- 742328 |
| 2nd Prize Rs.7000/- 52719 | 2nd Prize Rs.7000/- 83878 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10118 35958 39443 54417 73377 | 06757 07803 24119 25831 28915 |
| 84986 88776 90720 96569 98808 | 30557 74386 88905 97409 98900 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1833 3372 4343 5148 5590 6159 6229 | 0716 1071 2487 4374 7059 7699 7758 |
| 7184 7610 7755 | 8244 8700 9676 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1122 2502 2611 4142 8227 8652 9146 | 0687 2341 3434 3873 4365 4465 5710 |
| 9201 9531 9798 | 5758 7173 9702 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0182 2133 3397 5322 6860 8119 9389 | 0102 1295 2629 4074 5213 6537 9104 |
| 0183 2215 3603 5692 6903 8156 9497 | 0121 1394 2910 4178 5231 6584 9167 |
| 0318 2346 3640 5841 6993 8228 9504 | 0128 1435 2964 4355 5409 6664 9376 |
| 0637 2471 3641 5844 7150 8235 9559 | 0199 1558 2976 4521 5430 6993 9427 |
| 0762 2645 3683 5862 7183 8324 9682 | 0213 1785 3202 4551 5621 7029 9449 |
| 0797 2666 3831 5865 7360 8355 9694 | 0261 1814 3226 4646 5896 7181 9456 |
| 0956 2680 3848 6007 7402 8531 9758 | 0339 1831 3252 4699 5903 7602 9556 |
| 0994 2892 4010 6065 7521 8540 9903 | 0443 2029 3267 4730 6035 8068 9779 |
| 1082 2913 4248 6178 7682 8688 9910 | 0472 2069 3387 4789 6041 8128 9965 |
| 1108 2938 4302 6182 7812 8703 9998 | 0578 2098 3772 4967 6120 8361 9990 |
| 1480 2951 4392 6280 7824 8731 | 0670 2304 3806 5034 6126 8582 |
| 1667 2997 4629 6550 7923 8734 | 0762 2312 3915 5064 6142 8595 |
| 1721 3044 4840 6689 7967 9137 | 0807 2433 3930 5128 6376 8684 |
| 1731 3153 5200 6739 8083 9226 | 1168 2488 3970 5134 6384 8989 |
| 1766 3348 5214 6776 8116 9270 | 1273 2539 4066 5169 6502 9094 |

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:21/03/24

| SWARNALAXMI SERIES Dr No:231 | DAY - LION SERIES Dr No:90 |
|---|---|
| 1st Prize Rs.50000/- 321930 | 1st Prize Rs.50000/- 153853 |
| 2nd Prize Rs.7000/- 65929 | 2nd Prize Rs.7000/- 31331 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19578 21671 32406 43260 43944 | 18317 29490 42546 53300 64115 |
| 54427 65268 76939 87554 98406 | 64971 75597 86141 86642 97126 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2933 4016 4119 5164 5788 6956 8844 | 0908 1533 2467 3061 3105 4794 5617 |
| 9797 9932 9987 | 6570 6600 9605 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0364 1265 2631 5692 5810 6584 7584 | 2035 2654 3698 5311 5880 6288 7108 |
| 7791 8561 9493 | 7154 8499 9805 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1348 3160 4437 5948 7198 9320 | 0075 1301 2412 3903 5566 7493 8979 |
| 0108 1649 3405 4450 5968 7255 9411 | 0127 1408 2425 3999 5770 7718 9044 |
| 0835 1657 3411 4680 6027 7304 9480 | 0128 1431 2463 4085 5794 7753 9240 |
| 0854 1658 3457 4875 6277 7519 9540 | 0181 1440 2611 4088 5874 7777 9295 |
| 0898 1695 3474 4903 6363 7525 9684 | 0182 1518 2705 4176 5933 7806 9628 |
| 0993 1811 3652 4915 6487 7563 9824 | 0292 1626 2732 4333 5937 8114 9635 |
| 1009 1888 3666 5022 6499 7756 9837 | 0344 1660 2768 4484 6220 8143 9744 |
| 1096 1925 3713 5095 6573 7853 9928 | 0388 1661 2814 4658 6225 8213 9880 |
| 1122 2426 3752 5186 6594 7874 9937 | 0394 1751 2935 4718 6296 8229 9907 |
| 1142 2515 3902 5327 6770 8213 9972 | 0473 1865 3080 4785 6607 8234 9983 |
| 1192 2542 4128 5491 6891 8222 | 0474 1921 3792 4899 7033 8236 |
| 1205 3049 4296 5632 6918 8489 | 0515 2184 3807 5006 7115 8436 |
| 1257 3066 4334 5645 6931 8715 | 0532 2227 3814 5174 7272 8486 |
| 1267 3127 4354 5752 7061 8978 | 0852 2332 3839 5287 7303 8703 |
| 1326 3148 4392 5794 7147 8998 | 1187 2366 3874 5376 7339 8936 |

# లిక్కర్‌పాలసీలో కుట్రదారు కేజ్రీవాల్: ఇడి

**న్యూఢిల్లీ,మార్చి 21:** ఢిల్లీ లిక్కర్‌పాలసీలో అవకతవకలు, అవినీతికి కుట్రదారు ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అని ఇడి అధికారులు ప్రకటించారు. బిఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, ఆప్ నాయకులు మనీష్ సిసోడియా, సంజయమ్‌సింగ్ వంటివారితో కేజ్రీవాల్ పథకం ప్రకారం అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని, ఈకేసులో కేజ్రీవాల్ కుట్రదారుడుగా ఇడి అధికారులు ఆరోపించారు. దక్షిణాది లిక్కర్ లాబీకి ప్రయోజనాలు కలిగించేవిధంగా మద్యం పాలసీని రూపొందించారని, ఇడి అధికారులు ఈకేసును సౌత్ లాబీగా వర్ణించారు. అందుకు ప్రతిగా దక్షిణాది లాబీ ఆప్‌కు 100 కోట్లు ముడుపులు ఇచ్చేటట్లు ఒప్పందం జరిగిందని ఆరోపించింది. సాక్షులుగా వచ్చిన వారి కొందరినోట కేజ్రీవాల్‌పేరు కూడా వచ్చిందని, ఇడి తన రిమాండ్ నోట్‌లోను, ఛార్జిషీట్లలో కూడా నప్రకటించింది. ఈకేసులో ప్రధానంగా విజయ్ నాయర్ అనే నిందితుడు పదేపదే ఎక్కువసార్లు కేజ్రీవాల్ కార్యాలయంలోనే తిష్టవేసారని, లిక్కర్ వ్యాపారులకు ఢిల్లీ లిక్కర్‌పాలసీ గురించి ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చారని ఆరోపించారు. ఇండోస్పిరిట్ ఓనర్ సమీర్ మహేంద్రుకూడా కేజ్రీవాల్‌ను కలిసారని ఇడి తన ఛార్జిషీటులో వెల్లడించింది. దక్షిణాది లాబీలో మాగుంట రాఘవ మొదటి నిందితుడని, ఇపుడు సాక్షిగా ఉన్నారని, లిక్కర్‌పాలసీ గురించి మరింతగా తెలుసుకునేందుకు ఆయన తండ్రి వైఎస్‌ఆర్‌పార్టీ నేత కేజ్రీవాల్‌ను కూడా కలిసారని ఇడి ఆరోపణలుచేసింది. ఈకేసులో సిసోడియా మాజీ కార్యదర్శి సి అరవింద్‌తన సాక్ష్యం ఇస్తూ ఒక మంత్రుల బృందం ముసాయిదాను తనకు ఇచ్చిందని సిసోడియానుంచి తనకు వచ్చినట్లు చెప్పారు. తనకు ఇచ్చిన పత్రాల ఆధారంగా తనను గ్రూప్‌ఆఫ్ మినిస్టర్స్ నివేదికగా రూపొందించి ఇవ్వాలని కోరారని ఈడీ అధికారులు తమ అభియోగపత్రంలో వివరించారు.

# డ్రగ్స్ పట్టివేత

>> డ్రగ్స్‌ను నింపి విశాఖ పోర్టుకు కన్సింగ్ కంపెనీకి తీసుకువచ్చినట్లు సిబిఐ అధికారులు ప్రాథమికంగా గుర్తించారు. ఇంటర్ పోల్ నుంచి వచ్చిన సమాచారంతో విశాఖ షిప్ యార్డులో సిబిఐ దాడులు నిర్వహించింది. ఈ డ్రగ్స్‌ను బ్రెజిల్ నుంచి తెచ్చినట్లు తెలుస్తోంది. అయితే ఎవరు ఈ డ్రగ్స్‌ను ఎక్కడకు తీసుకెళ్లడానికి విశాఖ పోర్టుకు తీసుకు వచ్చారన్న దానిపై అధికారులు విచారణ జరుపుతున్నారు. సీజ్ చేసిన డ్రగ్స్ విలువ వేల కోట్ల రూపాయలు ఉంటుందని తెలిసింది.

# రాజీ పడొద్దు

>> విడివిడిగా మాట్లాడి,ఆయా ఘటనలకు దారితీసిన అంశాలపై వివరణ తీసుకున్నారు.శాంతి భద్రతలు కాపాడే విషయంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీలను ఆయన ఆదేశించారు.జరిగిన ఘటనలను బట్టి గమనిస్తే పోలీసు నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తుందన్నారు.ఆయా అంశాల మూలలను ఎందుకు గుర్తించలేదు, రాజకీయ హత్యల దాకా పరిస్థితులు దిగజారే వరకు ఎందుకు వేచి చూడాల్సి వచ్చిందని ఎస్పీలను ప్రశ్నించారు.మాచర్ల నియోజకవర్గం సుదీర్ఘకాలం నుంచి సున్నిత ప్రాంతాల జాబితాలో ఉన్న విషయాన్ని తీవ్రంగా ఎందుకు పరిగణించలేదని ప్రశ్నించారు.ఎన్నికల కోడ్ వచ్చిన తరువాత హెచ్చరికలు జారీ చేసినా ఎందుకు నిర్లక్ష్యం చేసారని ప్రశ్నించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో నేరుగా ఇసి నిఘా పెట్టిందన్నారు. ముగ్గురు ఎస్పీలు ఆయా ఘటనలపై ఇచ్చిన వివరణల నివేదికలను సిఇఒ కేంద్ర ఎన్నికల సంఘానికి పంపుతామని తెలిపారు.రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత నిబంధనల ఉల్లంఘన,వివిధ స్వాధీనాలకు సంబంధించి మొత్తం 385 కేసులు నమోదు చేసామన్నారు.రూ 1,60కోట్లు విలువైన మద్యం, రూ.80లక్షల నగదు, రూ.కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు, ఉచితంగా పంపిణీ చేస్తున్న సామాగ్రి స్వాధీనం చేసుకున్నామన్నారు.

మద్యం ఉత్పత్తి, విక్రయాలపై రోజు పర్యవేక్షణ నిర్వహిస్తున్నామన్నారు.గత ఏడాది ఇదే రోజుకు ఉన్న ఉత్పత్తి నిల్వల కంటే మించకుండా చూస్తున్నామన్నారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై సి-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేస్తే 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామన్నారు.దీని కోసం రాష్ట్ర వ్యాప్తంగా 1173 ఫ్లయింగ్ స్క్వాడ్లు పనిచేస్తున్నాయన్నారు.

మొత్తం 1307 ఫిర్యాదులు అందగా,వాటిలో 40 మినహా అన్ని పరిష్కరించామన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సెక్షన్ అమలులో ఉన్నందు ఏ కార్యక్రమానికైనా అనుమతి తప్పనిసరి అన్నారు. సువిధ యాప్ ద్వార అనుమతులను పొందొచ్చు అన్నారు.ఇప్పటికే ఇందుకు సంబంధించి 392 దరఖాస్తులు అందాయన్నారు.

# సింగిల్‌బెంచి తీర్పుపై తాత్కాలిక స్టే

>> ఎంపికై ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్లలో ఆందోళన మొదలైంది.ఈ విషయంలో ఎటువంటి ఆందోళన అవసరంలేదని,అభ్యర్థుల ప్రయోజనాలు కాపాడి తీరతామని ఎపి ప్రభుత్వం ప్రకటించింది.ఈ క్రమంలో సింగిల్ బెంచి తీర్పును ఎపిపిఎస్సీ డివిజన్ బెంచి ఎదుట సవాల్ చేసింది. ధర్మాసనం సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై స్టే విధించాలని కోరింది.మాన్యువల్‌గా ఒక్కసారే మూల్యాంకన చేసిన సిసి కెమెరా పుటేజీని బెంచికీ సమర్పించింది.సింగిల్ బెంచి ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు ధర్మాసనం న్యాయమూర్తులు జస్టిస్ రవినాథ్ తిల్హారి, జస్టిస్ హరినాథ్ క్షుణంగా విచారణ జరిపారు.ఈ కేసులో ఇరుపక్షాల వాదనలను సమగ్రంగా విన్నారు.అన్ని పరిశీలించిన మీదట సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పుపై స్టే విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసారు.

## వారం - వర్జ్యం

**తేది: 22-03-2024,శుక్రవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**ఫాల్గుణ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, శుక్ల పక్షం**
త్రయోదశి పూర్తి , మఖ తె 4:27
వ,మ 02:56 -4:45,
దు:ఉ 08:45 - 09:34,2) మ 12:47-1:36
శుభసమయం ఉ.6:00-7:00,
రాహుకాలం - ఉ. 10:30-12:00 వరకు

## వార్తాఫలం

**మేషం**: వృత్తి, వ్యాపారాలలో పురోగతి సాధిస్తారు. ఆకస్మిక ధన లాభం పొందుతారు.

**వృషభ**:గృహనిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి.పాత వ్యాపారాలు బాగుంటాయి.

**మిథునం**: పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.శుభకార్యాలు ఘనంగా నిర్వహిస్తారు.

**కర్కాటకం**: కొత్త మిత్రులు పరిచయమై నూతన వ్యాపారాలు ప్రారంభిస్తారు.

**సింహం**: సంఘంలో గౌరవం పెరుగుతుంది.దైవదర్శనాలు చేసుకుంటారు.

**కన్య**: నూతన వస్తువులు, వస్త్రాలు విలువైన ఆభరణాలు, కొనుగోలు చేస్తారు.

**తుల** : చేపట్టిన పనుల్లో విజయం సాధిస్తారు.జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**వృశ్చికం**:ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు.

**ధనుస్సు**: శ్రమాధిక్యం. పనులలో తొందరపాటు వద్దు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**మకరం** : కుటుంబ సమస్యలు తీరి ఊరట చెందుతారు.రాజకీయ పైరవీలు లాభిస్తాయి.

**కుంభం**:దూరప్రాంతాల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి.


**మీనం**: సన్నిహితుల సహాయంతో వ్యవహారాలు సకాలంలో పూర్తి చేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## హోలీ పండుగకు 540 ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మార్చి 21 ప్రభాతవార్త** ప్రస్తుత హోలీ పండుగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని, దేశ వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రజల సౌకర్యార్థం కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ 540 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. గత ఏడాదిలో 321 హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేక రైళ్లను నడిపిన రైల్వే శాఖ, ఈ ఎడారిలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అదనంగా మరో 219 ప్రత్యేక రైలు సర్వీసులను కలిపి మొత్తం 540 పండుగా ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు తెలిపారు. జోన్‌ల వారీగా నడుపుతున్న రైళ్ల వివరాలు ఇలా ఉ న్నాయి. సెంట్రల్ రైల్వే జోన్ లో 88, ఈస్ట్ సెంట్రల్ రైల్వే -79, ఈస్టన్ రైల్వే-17, తూర్పు తీర రైల్వే-12, నార్త్ సెంట్రల్ రైల్వే-16, నార్త్ ఈస్టన్ రైల్వే-39, ఈశాన్య రైల్వే-14, నార్థన్ రైల్వే అత్యధికంగా-93, నార్త్ వెస్టన్ రైల్వే-25, దక్షిణ మధ్య రైల్వే-19, సౌత్ ఈస్టన్ రైల్వే 34, సౌత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే-04, సదరన్ రైల్వే-19, నైరుతి రైల్వే-06, వెస్ట్ సెంట్రల్ రైల్వే-13, పశ్చిమ మధ్య రైల్వే-62 చొప్పున దేశ వ్యాప్తంగా మొత్తం 540 హోలీ పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నామన్నారు.

## జగన్ నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఆరోగ్యవిపత్తు



**- పేదల ఆరోగ్యంతో చెలగాటం - పెండింగ్‌లో 'ఆరోగ్యశ్రీ' బిల్లులు రూ.1,500 కోట్లు - బినామీ కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి కమీషన్లు దోచుకున్న సర్కార్ - మాజీ మంత్రి ఆలపాటి రాజా**

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** వైద్యో నారాయణలో. హరి. అనే నానుడిని పూర్తిగా నిర్వీర్యంచేసిన సిఎం దేశం మొత్తం మీద జగన్‌రెడ్డి ఒక్కరే అని ఆయన మాటలు కోటలు దాటతాయని, చేతలు మాత్రం చేతులు కూడా దాటవని టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి ఆలపాటిరాజేంద్రప్రసాద్ ధ్వజమెత్తారు.. జగన్‌రెడ్డి నిర్లక్ష్యతో రాష్ట్రంలో వైద్యవిపత్తు తలెత్తిందని అన్నారు. దేవుని దయ, పేదల కోసమే నేను వచ్చాఅంటూ. కల్లబొల్లి మాటలతో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ఆరోగ్య సురక్ష కింద ఇంటింటికీ వైద్యం కేవలం ఎన్నికల స్టంట్‌గానే మిగిలిపోయిందని అన్నారు. పిహెచ్‌సిల్లో కనీసం సిబ్బంది లేరని, వైద్యులు లేరని అన్నారు. జ్వరం బిళ్లలు కూడ దొరకని పరిస్థితి నెలకొందని అన్నారు. టిడిపి హయాంలో నెలకొల్పిన డయాలసిస్ కేంద్రాలను కూడ మూసివేశారంటే,, వైద్యఆరోగ్యశాఖ ఎలా పనిచేస్తుందోఅర్థం చేసుకోవచ్చని అన్నారు. ఆరోగ్యశ్రీతో పేదలకు ఆరోగ్యం అంటూ భారీ ప్రకటనలకు కోట్లు ఖర్చుచేసిన జగన్‌రెడ్డి పథకం ద్వారా ఒక్క పేదవాడికైనా ఉచిత వైద్యం అందించారా? అని ప్రశ్నించారు.. పేదల ఆరోగ్యంపై జగన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు రూ.1500 కోట్లు ఎందుకు చెల్లించలేదని నిలదీశారు.. బిల్లులు రాక వైద్యంచేసేందుకు ఆసుపత్రులు ముందుకు రాకపోవటంతోపేదల ప్రాణాలు పోతున్నాయని అన్నారు. ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించటానికి మనసురాని జగన్‌రెడ్డి తన బినామీ కాంట్రాక్టర్లకు మాత్రం అప్పులు తెచ్చి, మరీ కోట్ల రూపాయల బిల్లులు చెల్లించి కమీషన్లు దండుకుంటున్నారని ధ్వజమెత్తారు.. ఎలక్షన్ కోడ్‌కు 10 రోజుల ముందు తన అస్మదీయ కాంట్రాక్టర్లకు జగన్‌రెడ్డి అక్షరాలా రూ.6,500 కోట్లు చెల్లించి కమీషన్లు అందుకున్నారని దుయ్యబట్టారు.. బిల్లుల చెల్లింపు కోసం ఏకంగా రూ.4,700 కోట్లు అప్పు తెచ్చింది వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. ప్రభుత్వాసుపత్రుల్లో మౌలిక సదుపాయాల కల్పనకు 15వ ఆర్థిక సంఘం 2023-24 కింద రూ.514 కోట్లు నిధులిస్తే, కేవలం రూ.25 కోట్లుమాత్రమే విడుదల చేసి మిగిలిన సొమ్ము దారి మళ్లించేశారన్నారు. అభయహస్తం నిధులు రూ.21.18 కోట్లు జగన్‌రెడ్డి దారిమళ్లించింది నిజం కాదా? అని ప్రశినచారు.. గతంలో చంద్రబాబు , ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా మెరుగైన వైద్యం అందిస్తే, జగన్‌రెడ్డి ఆరోగ్యశ్రీ పేరుతో ప్రచారమే తప్ప చేసిందేమీ లేదన్నారు. ఈ ఐదేళ్లలో పేదలకు చేసిన ఒక్క మంచి పనైనా చేశానని జగన్‌రెడ్డి చెప్పగలరా? అని అన్నారు.

## తిరుమల సమాచారం

### తెప్పపై మూడు ప్రదక్షిణలు చేసిన శ్రీకృష్ణుడు



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** సాలకట్ల తెప్పోత్సవాల్లో భాగంగా రెండవరోజు గురువారం సాయంత్రం రుక్మిణీసమేత శ్రీకృష్ణ స్వామి ఉత్సవమూర్తులు తెప్పపై పుష్కరిణిలో మూడుప్రదక్షణలు చేశారు. పుష్కరిణిలో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల గోవిందనామస్మరణల మధ్య తెప్ప ముందుకు కదిలింది. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు స్వామివారిపై భక్తిసంగీతాలను ఆలపించారు. ఈ తెప్పోత్సవంలో టిటిడి పెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, విఎస్ఒ నందకిశోర్, గిరిధర్, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

కాగా నేటి నుండి మూడురోజులు శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామివారు తెప్పపై పుష్కరిణిలో ప్రదక్షణలు చేయనున్నారు.

## శ్రీవారి సేవలో నారా లోకేష్ కుటుంబం



### - దేవాన్ష్ పేరున ఒకరోజు అన్నదానం

**తిరుమల, మార్చి 21ప్ర భాత వార్త ప్రతి నిధి:** తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధా న కార్య దర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ కుటుంబంతో కలసి గురువారం ఉదయం ఇలవేల్పు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా లోకేష్, తల్లి నారా భువనేశ్వరి, సతీమణి నారా బ్రాహ్మణి ఇతర కుటుంబసభ్యులతో ఇష్టదైవమ్ తిరుమలేశుని సేవలో పాల్గొన్నారు. ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో సాంప్రదాయదుస్తులు ధరించి ఆలయంలోనికి ప్రవేశించారు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలుతో సాదాసీదాగా వీరంతా ఈ దఫా స్వామివారిని దర్శించుకోవడం ప్రత్యేకత. ఎక్కడా ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా పరిమిత సంఖ్యలో వచ్చారు. తొలుత ధ్వజస్తంభం మొక్కిన లోకేష్ ,బ్రాహ్మణి, దేవాన్ష్ అనంతరం ఆనందనిలయంలోనికి చేరుకున్నారు. ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ప్రతి ఏడాది దేవాన్ష్ పుట్టిన రోజున తిరుమలేశుని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది ఎన్నికల కోడ్‌తో కేవలం పార్టీ శ్రేణులకే పరిమితమయ్యారు.

లోకేష్ వెంట ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, తిరుపతి నాయకులు నరసింహయాదవ్, సుగుణమ్మ, రవినాయుడు, హేమాంబరదరనాయుడు తదితరులు ఉన్నారు. కుమారుడు నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాదం వితరణకు 38లక్షలు రూపాయలు విరాళమిచ్చారు. ఒకరోజు పూర్తిగా దేవాన్ష్‌పేరున అన్నప్రసాదం వితరణ జురుగుతుంది.

ఉదయం వేళ భక్తులకు స్వయంగా నారా లోకేష్, బ్రాహ్మణి,కుమారుడు కలసి అన్నప్రసాదాలు వడ్డించారు. భక్తులతో కలసి అన్నప్రసాదం స్వీకరించారు. అనంతరం వంటశాలను సందర్శించి అన్నదాన వివరాలను తెలుసుకున్నారు. తిరుమల ఆలయ క్షేత్రసాంప్రదాయాన్ని పాటిస్తూ తొలుత భూవరాహస్వామిని దర్శించుకున్నారు. అక్కడ ఆలయ అర్చకులు లోకేష్, బ్రాహ్మణి, దేవాన్ష్ పేరున పూజలు చేసి, తీర్థప్రసాదాలు, శఠారితో ఆశీర్వదించారు.

## టెన్త్ పరీక్ష రాస్తున్న నకిలీ విద్యార్థి అరెస్ట్

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** విజయవాడ అజిత్ సింగ్ నగర్ పరిధిలోని ఓ విద్యాసంస్థలో నిర్వహిస్తున్న ఓపెన్ టెన్త్ పరీక్షను రాస్తున్న నకిలీ విద్యార్థిని ఆ ఎగ్జామ్ సెంటర్ ఇన్విజిలెటరు పట్టుకున్నారు. పట్టుబడిన విద్యార్థి వేరొకరిని పరీక్షను తాను రాస్తుండగా హాల్‌టిక్కెట్‌పై ఫొటోను,అతన్ని పరిశీలించిన ఇన్విజిలెటరు గమనించారు.అతని నుంచి ప్రశ్నా పత్రం, అన్సర్‌షీట్‌ను, హాల్‌టిక్కెట్ స్వాధీనం చేసుకున్నారు. పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ విజయలక్ష్మికి అతన్ని అప్పగించారు.అతను తన స్నేహితుని కోసం అతని బదులుగా పరీక్ష రాస్తున్నట్లు అంగీకరించాడు.ఈ వ్యవహారంపై అజిత్‌సింగ్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు పరీక్షా కేంద్రం సూపరింటెండెంట్ విజయలక్ష్మి తెలిపారు. సార్వత్రిక పాఠశాల టెన్త్, ఇంటర్ పరీక్షల్లో ఈ రకమైన తప్పిదాలు నగరంలో అధికంగా జరుగుతున్నాయి.


## తిరుపతి టిక్కెట్‌పై తేల్చేసిన లోకేష్ !

### - జనసేన అభ్యర్థి పోటీ చేస్తారని నిర్ధేశం



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** సార్వత్రిక ఎన్నికల్లో తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గం ఉమ్మడి పార్టీల జనసేన ప్రతిపాదించిన అభ్యర్థి పోటీ చేస్తారని తెలుగుదేశం యువనేత ,జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ పార్టీ శ్రేణులకు స్పష్టమైన సంకేతాలిచ్చారు. ఎన్నికల పొత్తులో భాగంగా తిరుపతి స్థానాన్ని జనసేన పార్టీకి కేటాయించిన విషయం విదితమే. ఈ మేరకు తిరుపతిలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఒకింత అసహనం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కుమారుడు దేవాన్ష్ పుట్టినరోజు వేడుకలు తిరుమలలోని అతిధి గృహంలో జరుపుకున్న లోకేష్ అనంతరం జనసేన పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును పిలిపించుకుని మాట్లాడారు. తిరుపతి స్థానం ఎంతో ప్రతిష్టాత్మకమని, అందరినీ కలుపుకుని పనిచేయాలని, సీటు గెలవాలని స్పష్టం చేశారు. టిడిపి శ్రేణులు కూడా కలసి పనిచేసి, జనసేన అభ్యర్థిని గెలిపించుకోవాలని సూచించారు. అనంతరం ప్రత్యేకంగా ఆరణితో మాట్లాడి బెస్టాఫ్ లక్ అంటూ కరచాలనం చేశారు. అయితే తిరుపతి విమానాశ్రయంలో లోకేష్‌ను తిరపతి ఇన్‌చార్జి సుగుణమ్మ కలసి తనకు టిక్కెట్ అంశంపై ,జనసేనలో చేరికపై చర్చించారు. రాజకీయాల్లో ఇలాంటివి సహజమేనని, అందరూ కలసి గెలిపించాలని, అధికారంలోకి రాగానే కష్టపడిపనిచేసిన అందరికీ సముచితన్యాయంచేస్తామని హామీ ఇచ్చారు.

## ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.20లక్షలు విరాళం



**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానాలు నిర్వహిస్తున్న పలు ట్రస్టులు, పథకాలకు దాతలు విరాళాలిస్తున్నారు. గురువారం ఎస్వీప్రాణదానట్రస్ట్‌కు బెంగుళూరుకు చెందిన అగర్వాల్ ఇండెక్స్ ఫర్నస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ 20లక్షలు రూపాయలు డిడిని విరాళంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డికి అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధి రాఘవేంద్ర ఈ డిడిని అందించారు.

## ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచి అగ్నిబాణ్ ప్రయోగం మళ్లీ వాయిదా



శ్రీహరికోటలో ప్రయోగానికి కొంతకాలంగా సిద్ధంగా ఉంచిన అగ్నిబాణ్ రాకెట్

**శ్రీహరికోట (తడ), మార్చి 21 ప్రభాతవార్త** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ప్రైవేటు వారితో భాగస్వామ్యం చేసుకొని ఇటీవల రాకెట్ల, ఉపగ్రహాల నిర్మాణం చేపడుతోంది. అయితే ఏకంగా ఒక లాంచ్‌ప్యాడ్‌నే వారు నిర్మించుకునేందుకు అవకాశం కల్పించింది. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో సముద్ర తీరం ఒడ్డున తమిళనాడుకు చెందిన అగ్నికుల్ కాస్మోస్ స్టార్టప్ సంస్థ 2022 నవంబర్‌లోనే ఈ మినీ లాంచ్ ప్యాడ్‌ను నిర్మించింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ స్వయంగా దీన్ని ప్రారంభించారు. అంతకుముందే హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ వారు శ్రీహరికోట నుంచి వారి ప్రైవేటు రాకెట్‌ను ప్రయోగించారు. అది విజయవంతమైంది. అయితే స్కైరూట్ వారి రాకెట్ ప్రైవేటుదే అయినప్పటికీ షార్‌లో ఇస్రో వారి లాంచ్‌ప్యాడ్ నుంచి దాన్ని ప్రయోగించారు. అగ్నికుల్ వారు రూపొందించిన అగ్నిబాణ్ ప్రయోగం మాత్రం ప్రైవేటు లాంచ్ ప్యాడ్ నుంచే ప్రయోగించ తలపెట్టారు. దాదాపు ఒకటిన్నర ఏడాదిగా ఈ అగ్నిబాణ్ ప్రయోగం జరగలేదు. మధ్యలో జరిగిన ప్రతి రాకెట్ ప్రయోగ సమయంలోను ఇస్రో ఛైర్మన్‌ను మీడియా వారు ఈ ప్రయోగం గురించి ప్రశ్నిస్తుండేవారు. అయితే ఇంత కాలానికి శుక్రవారం ఉదయం దీన్ని ప్రయోగించాలని తలపెట్టారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆధ్వర్యంలో ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఇందుకు తమవంతు సాయాన్ని అందించడానికి ముందుకొచ్చారు. ఛైర్మన్ బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయం నుంచి గురువారమే షార్‌కు వస్తున్నట్లు ముందుగా సమాచారం అందింది. అయితే ఏమయిందో కాని అగ్నిబాణ్ ప్రయోగం మరోసారి వాయిదా పడింది. మరో నాలుగు రోజుల్లో దీనికి సంబంధించిన ఖచ్చితమైన సమయాన్ని ప్రకటిస్తామని ఇస్రో వర్గాలు అంటున్నాయి. అగ్నికుల్ సంస్థ వారు మాత్రం అప్పట్లో విడుదల చేసిన రెండు మూడు ఫొటోలు తప్ప మళ్లీ ఈ ప్రయోగానికి సంబంధించిన వివరాలు అందించలేదు. తమిళనాడు మీడియా వారు ఇటీవల కులశేఖరపట్టణం కొత్త రాకెట్ ప్రయోగ వేదిక గురించి ఆ రాష్ట్రానికే చెందిన అగ్నికుల్ వంటి ప్రైవేటు స్టార్టప్‌ల గురించి కథనాలు వేస్తున్నారు కాని వారు కూడా అగ్నిబాణ్ గురించిన పూర్తి సమాచారం ఇవ్వలేకపోతున్నారు. మొత్తంమీద ఈ ప్రయోగం షార్ నుంచి జరిగిన తర్వాత ప్రైవేటు వారి వల్ల మరింత వాణిజ్య లాభాలు ఆర్జించే అవకాశం లేకపోలేదు. మొత్తంమీద ఈ సింగిల్ స్టేజ్ రాకెట్ సెమీ క్రయో దశతో నింగికి ఎగురుతుందని, త్రీడీ ప్రింటెడ్ సింగిల్ పీస్ 6కెఎన్ సెమీ క్రయోదశ సాయంతో అగ్నిబాణ్ రాకెట్ భూమి నుంచి నిట్టనిలువుగా నింగి వైపు దూసుకెళుతుందని అప్పట్లో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. గతంలో సింగిల్ స్టేజ్ రాకెట్లు భూమి నుంచి ఏటవాలుగా ప్రయోగించే వారు. ఈ సారి అలాకాకుండా నిట్టనిలువుగా రాకెట్ వెళ్లడం కూడా ఒక కొత్త అనుభూతిగా పేర్కొంటున్నారు. ఈ అగ్నిబాణ్ రాకెట్ 18 మీటర్ల పొడవు, 1.3 మీటర్ల వెడల్పుతో రూపొందించారు. 700 కిలోమీటర్ల ఎత్తుదాకా వెళ్లి అక్కడ శాస్త్రవేత్తలు నిర్ధారించిన పరిశోధనలు ముగించే సామర్థ్యం కలిగి ఉంది. ప్రైవేటు సంస్థ వారికి ఇస్రో శాస్త్రవేత్తలు కూడా ఈ పరిశోధనల్లో తమ వంతు సాయం అందించనున్నారు.

## 99శాతం హామీల అమలంటున్న జగన్ మాటలు బూటకం

### గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి: చంద్రబాబు ట్వీట్

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** అయిదేళ్ల పదవీ కాలాన్ని విధ్వంసాలకు, కక్షా రాజకీయాలకు, దోపిడీకి వెచ్చించిన ఏకైక సిఎం జగన్‌రెడ్డి అని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు.. ప్రతిపక్షనేతగా జగన్ నాడు ఇచ్చిన 99 హామీలను ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రశినచారు. మళ్లీ ఓట్లుఅడగటానికి వసునతన్న జగన్‌రెడ్డి తన గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కాలి అంటూ

చంద్రబాబు విమర్శలు గుప్పించారు. 99 శాతం హామీల అమలు అనే జగన్ మాట బూటకం అని అన్నారు.

విశ్వసనీయతపై అతని కబుర్లు అతిపెద్ద నాటకం అని పేర్కొన్నారు. మళ్లీ ప్రజలను మోసం చేయటానికి వస్తున్న నువ్వు.. ముందు నీ గత హామీలపై బదులిచ్చాకే బస్సెక్కు.. అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు. బాబు చేసిన ట్వీట్ ఇపుడు వైరల్ అవుతోంది.


## విజయవాడలో పాస్‌పోర్టుసేవలకు అంతరాయం

### - సుమారు రెండు గంటల పాటు కార్యాలయంలో సేవలు నిలిపివేత

**విజయవాడ,మార్చి21,ప్రభాతవార్త:** విజయవాడలో పాస్‌పోర్టుసేవలకు తీవ్ర అంతరాయం కలిగింది.విజయవాడ అంబేద్కర్ స్మృతి వనం దగ్గరలో పాస్‌పోర్టు సేవా కేంద్రం ఉంది.ఈ కేంద్రంలో గురువారం రెండుగంటల వరకు సేవలు నిలిచిపోయాయి,టెక్నికల్ ఇబ్బందులతో సర్వర్లు పనిచేయలేదు.దేశవ్యాప్తంగా ఇదే రకమైన సాంకేతిక సమస్యలు తలెత్తినట్లు అధికారు తెలిపారు.దీంతో స్లాట్ బుక్‌చేసుకున్న పలువురు దరఖాస్తుదారులు ఆందోళనకు గురయ్యారు.విజయవాడ పాస్‌పోర్టు కేంద్రంలో రోజుకు 550 నుంచి 600 అభ్యర్థులకు స్లాట్లు ఇస్తున్నారు.ఆ రోజు నిర్దేశిత స్లాట్లును అనుసరించి అభ్యర్థుల దరఖాస్తులను పరిష్కరిస్తున్నారు.టెక్నికల్ సమస్యలతో ఈ రోజు నమోదు కావాల్సిన పాస్‌పోర్టు మంజూరు వివరాల పరిశీలన,నమోదుకు అవకాశం చిక్కలేదు.వందల సంఖ్యలో స్లాటు బుక్‌చేసుకుని పాస్‌పోర్టుకు వివరాల నమోదుకు వచ్చిన అభ్యర్థుల ఆందోళనకు గురయ్యారు.ఈ క్రమంలో ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయ అధికారి వారు ఆందోళనకు గురి కావొద్దని తెలిపారు.

## ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థిపై దాడిచేసిన వారిపై చర్యలు తీసుకోండి

### - సిట్టింగ్ ఎమ్మెల్యేకాకపోయినా వైఎస్సార్సీ అభ్యర్థిచే లబ్దిదారులకు చెక్కుల పంపిణీ - రాష్ట్ర ఎన్నికల సంఘానికి అచ్చెన్నాయుడు లేఖ



**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** గుంటూరు జిల్లా పత్తిపాడు అసెంబ్లీ టిడిపి అభ్యర్థి, మాజీ ఐఎఎస్ అధికారి పి.రామాంజనేయులుపై దాడి దుర్మార్గమని పేర్కొంటూ ఈ ఘటనపై రాష్ట్ర ఎన్నికల సంఘానికి రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు కె.అచ్చెన్నాయుడు లేఖ రాశారు.. ప్రత్తిపాడు వైకాపా అభ్యర్థి బాలసాని కిరణ్‌కుమార్ వలంటీర్లతో సమావేశాలు పెడుతూ ఎన్నికల నియమావళిని యదేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారని పేర్కొన్నారు. ఆయన సిట్టింగ్‌ఎమ్మెల్యేకాకపోయినా, పోలీసులు ఆయనకు ఎక్కడా లేని వినయవిధేయతలు ప్రదర్శిస్తున్నారని లేఖలోపేర్కొన్నారు.. ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసిపి ప్రకటించిన రోజుకొంతమంది పోలీసులు వెళ్లి ఆయనకు పూలబొకేలతో శుభాకాంక్షలుతెలిపారన్నారు. ఎమ్పీడిఓ కార్యాలయంలో సైతం లబ్దిదారులకు ఆయనచేత చెక్కులు ఇప్పించారని తెలిపారు. అటు తర్వాత స్వయం సహాయక బృందాల మహిళలకు చీరలు , బహుమతులు పంపిణీచేశారన్నారు. ఈనెల21న కిరణ్‌కుమార్ తన ఇంట్లో ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు మండలాలకు చెందిన వలంటీర్లత ోసమావేశం జరిపారని, సమాచారంతెలుసుకున్న టిడిపి అభ్యర్థి రామాంజనేయులు అక్కడకు వెళ్లారని, వలంటీర్లను ప్రలోభపెట్టి ఎన్నికల కోడ్ ఉల్లంఘించవద్దని హితబోధ చేసిన రామాంజనేయులుపై కిరణ్‌కుమార్ తన మనుషులతో దాడిచేయించారన్నారు.

## తప్పిపోయిన భక్తుడి ఆచూకీ తెలపండి

**తిరుమల,మార్చి 21ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం వచ్చి తిరుమలలో తప్పిపోయిన పశ్చిమబెంగాల్ మేదినపూర్ జిల్లా భక్తుడు మాలేరాయ్(35)ఆచూకీ తెలియజేయాలని తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు అందింది. గత ఏడాది నవంబర్5న స్కానింగ్ పాయింట్ వద్ద తప్పి పోయాడు. దీనిపై గురువారం మాలేరాయ్ కుటుంబసభ్యులు తిరుమల 1టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిరుమల సిఐ విజయకుమార్ కేసు నమోదు చేశారు. అతని ఆచూకీ తెలిస్తే 0877-2289027, 9440796769, 9440796771 నంబర్లకు సమాచారం అందించాలని కోరారు.



## గురువుకు విశేషాభిషేకాలు: శనగపూలదండతో ఆకట్టుకున్న అలంకరణ

**శ్రీకాళహస్తి,మార్చి 21 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు.ఈ సేవల్లో పాల్గొన్న భక్తులు భక్తి పారవశ్యంతో పునీతులయ్యామని భావించారు. గురువారం దక్షిణామూర్తి అభిషేకానికి ఆదరణ పెరుగుతుంది. స్థానిక భక్తులే కాకుండా తమిళనాడు నుంచి వచ్చే భక్తులు కూడా విశేషంగా వస్తున్నారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచి పోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో కంచుగడప నుంచి ప్రవేశిస్తూనే మొట్టమొదట దర్శన మిచ్చేది. గురుదక్షిణామూర్తి. ఇక్కడ దక్షిణా మూర్తి క్షేత్రపాలకుడుగా విరాలజిల్లుతున్నారు.

## టిడిపి అభ్యర్థులపై వైఎస్సార్సీ దాడులను నియంత్రించండి


### - ఎన్నికలు సక్రమంగా జరిగేలా చూడాలి - గుంటూరుజిల్లా ఎస్పీకి టిడిపి, జనసేన, బిజెపి నేతల వినతి



గురువారం గుంటూరుజిల్లా ఎస్పీ తుషార్ దూడికి వినతిపత్రం అందజేసిన టిడిపి నాయకులు డాక్టర్ పెమ్మసాని, ఆలపాటిరాజా, రామాంజనేయులు, జనసేన, బిజెపి నేతలు

**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి నాయకులపై అధికార పార్టీనాయకుల దాడులను నియంత్రించాలి, ఎన్నికలు సజావుగా సాగేలా నియమ,నిబంధనలను అమలుచేయాలని కోరుతూ గురువారం గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడికి టిడిపి,జనసేన, బిజెపి నాయకులు వినతిపత్రం అందజేశారు. అనంతరం గుంటూరు పార్లమెంట్ టిడిపి నేత డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ, మా అభ్యర్థిపై దాడిచేసి మాపైనే కేసులు పెడుతున్నారని అన్నారు. దాడులు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. అరాచకాలకు అడ్డుకట్ట వేయకపోతే టిడిపి సొంత బలంతోనే ఎన్నికలకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులుపై బుధవారం జరిగిన వైసిపి నేతల దాడిని ఖండిస్తున్నామని అన్నారు.. ఎన్నికల నిబంధనలపై స్పష్టమైన వైఖరిని అవలంభించాలని కోరారు. అధికార పార్టీ నాయకులు ఇదే తీరున దాడులకు తెగబడితే చూస్తూఊరుకోమని, తమదైన పద్ధతిలో సమాధానం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. వైసిపి నాయకులు టిడిపినేత వాహనంపై దాడిచేసిన ఆధారాలు చూపిస్తున్నా..అధికారులు స్పందించకపోవటం ఏంటని ప్రశ్నించారు. ప్రత్తిపాడు టిడిపి అభ్యర్థి బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ, తనపై దాడులకు తెగబడి, వాహనాలను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోకపోవటం విడ్డూరమని ధ్వజమెత్తారు. చివరకు పోలీసు స్టేషన్‌కు వెళ్లినా తమకు రక్షణ లేనివిధంగా, పోలీసుల ముందే వైసిపి నాయకులు దాడులకు తెగబడ్డారని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్‌నేత మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, తాడికొండ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్, గుంటూరు పశ్చిమ టిడిపి అభ్యర్థిని డఆక్టర్ పిడుగురాళ్ల మాధవి, గుంటూరు తూర్పు టిడిపిఅభ్యర్థి మొహమ్మద్ నజీర్, జిల్లా జనసేన అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు, జిల్లా బిజెపి అధ్యక్షుడు వనమా నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నేడు నెల్లూరు జిల్లాకు చంద్రబాబు రాక -పెంచలకోన లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోనున్నబాబు



**అమరావతి, మార్చి 21, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి జాతీయ అధ్యక్షుడు శుక్రవారం నెల్లూరు జిల్లా పర్యటనకు రానున్నారు. శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో నెల్లూరు జిల్లా గోనుపల్లి హెలిపాడ్‌కు చేరుకుంటారు. అక్కడ నుంచిరోడ్డు మార్గంద్వారా వెంకగిరి నియోజకవర్గం పెంచలకోనలోని శ్రీలక్ష్మి నరసింహస్వామి వారిని చంద్రబాబు దర్శించుకోనున్నారు. స్వామివారి దర్శనాంతరం సాయంత్రం 4.30 గంటలకు గోనుపల్లి హెలిపాడ్ నుంచి బయలుదేరి ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

వార్త

ప్రపంచంలో అన్నింటి కన్నా కష్టమైన విషయం ఎదుటి వ్యక్తిని అర్థంచేసుకోవడమే.

-అలివర్ గోల్డ్‌స్మిత్

# ఏదీ పౌష్టికాహారం?

గత ఏడున్నర దశాబ్దాలుగా ఎన్ని పథకాలు ప్రవేశపెట్టినా, మరెన్ని లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ప్రజలను పౌష్టికాహార లోపం నుండి గట్టెక్కించలేకపోతున్నారు. ఇప్పటికే దేశంలో కోట్లాది మంది పౌష్టికాహార లోపంతో రకరకాల అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రపంచ జనాభాలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న బాలల్లో ఇరవై శాతంపైగా భారతావనిలోనే ఉన్నారని ఐక్యరాజ్యసమితి నివేదికలు ఏనాటి నుంచో ఘోషిస్తున్నాయి. ఐదు సంవత్సరాలలోపు పిల్లల్లో దాదాపు నలభైశాతం మంది తక్కువ బరువుతో పుడుతున్నారని, వారిలో ఆరేడు శాతం మంది పుట్టిన ఐదేళ్లలోపలే మరణిస్తున్నారని నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఈ భూమ్మీద పుట్టిన ఎవరికైనా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటిది కన్నులైనా సరిగ్గా తెరవని పసిగుడ్డులకు సరైన ఆహారం అందక చనిపోతే దానికి బాధ్యతవహించాల్సింది పాలక పెద్దలే. తల్లీబిడ్డకు పోషకాహారం అందివ్వలేకపోవడం పాలకుల బాధ్యతారాహిత్యం కిందికే వస్తుంది. అందుకోసం దేశవ్యాప్తంగా కొత్త పథకాలు ప్రవేశపెట్టకపోతే పోయారు. ఉన్న పథకాలు ఏమేరకు అమలు చేస్తున్నారో, అర్హులైన వారిలో ఎంతమందికి అందిస్తున్నారో, దళారుల పాలు ఏ మేరకు అవుతున్నదో అధ్యయనం చేయడమే కాదు పర్యవేక్షణ కూడా అవసరం. పర్యవేక్షణాలోపం కారణంగా తల్లీబిడ్డలకు అందాల్సిన పౌష్టికాహారం పక్కదారి పట్టిన విషయం ఎన్నోసార్లు వెలుగు చూసింది. స్పష్టమైన ఆధారాలతో ఇలా అడ్డదారిలో తరలిపోతున్న పౌష్టికాహారం పట్టుబడినా, నిర్దిష్టమైన చర్యలు తీసుకోలేకపోవడంతో మళ్లీ మళ్లీ జరుగుతున్నాయి. ఇటీవల ప్రపంచ ఆహార నివేదిక వెల్లడించిన సమాచారం ప్రకారం 2020-21లో పౌష్టికాహార లోపంతో బాధపడేవారి సంఖ్య ఎనభై కోట్లకు పైగా ఉంది. 2014లో పోలిస్తే ఇది ముప్పై శాతం అధికం. పాకిస్థాన్‌లో పదిహేడు శాతం ప్రజలు పోషకాహార సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా పోషకాహార లోపంతో బాధపడుతున్నవారిలో దాదాపు మూడోవంతు భారత్‌లోనే ఉన్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ సర్వే వెల్లడిస్తున్నది. దేశంలో పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. లక్షలాది మంది ఉద్యోగులు నిరంతరం కృషి చేస్తున్నారు. 1975లో ఆరేళ్లలోపు పిల్లలు, తల్లులకు, పౌష్టికాహారం అందించేందుకు ఆనాటి కేంద్ర ప్రభుత్వం సమీకృత శిశు అభివృద్ధి పథకాన్ని (ఐసిడిఎ) ప్రవేశపెట్టింది. ప్రధానమంత్రి మాతృవందన యోజన, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పథకం, తదితర కార్యక్రమాలు ఎన్నో కొనసాగుతున్నాయి. అయినా భారత్‌లో పోషకాహార లోపం ఎందరినో పట్టిపీడిస్తున్నది. 2022 ప్రపంచ ఆకలి సూచిలో భారత్ 121 దేశాల్లో 107స్థానంలో ఉంది. ఆరోగ్యపరంగా ముఖ్యంగా మహిళల్లో, చిన్నారుల్లో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. ఐదేళ్లలోపు పిల్లలు దాదాపు ముప్పైశాతంపైగా వయసుకు తగిన ఎత్తుకుపెరగడం లేదు. మరో 19శాతం ఎత్తుకు తగిన బరువు ఉండడంలేదు. ముప్పైరెండుశాతం పిల్లలు ఎదుగుదల లోపాలను ఎదుర్కొంటున్నారు. జార్ఖండ్, మహారాష్ట్ర, అసొం, గుజరాత్, తదితర రాష్ట్రాల్లో ఈ పౌష్టికాహార సమస్యలు అధికంగా ఉన్నాయి. ఇంకోవైపు పదిహేనేళ్ల బాలికల నుండి యాభైయేళ్లలోపు మహిళలు దాదాపు రక్తహీనతతో బాధపడుతున్నారు. ఎనభైశాతానికి పైగా సూక్ష్మ పోషకాల కొరతను ఎదుర్కొంటున్నట్లు అంతర్జాతీయ అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పోషకాలు కలిగిన బియ్యాన్ని అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రధాని ప్రకటించారు. 2030 నాటికి పిల్లల్లో తీవ్రమైన పౌష్టికాహార లోపాన్ని అధిగమించేందుకు మూడువేల మూడువందల యాభైనాలుగు కోట్ల రూపాయలు వ్యయంతో ప్రత్యేకపథకాన్ని తేవాలని ఒడిశా ప్రభుత్వం నిర్ణయించింది. మరికొన్ని రాష్ట్రాలు కూడా ఆ కోణంలో ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నాయి. పథకాలు, ఉద్దేశ్యాలు అన్ని సక్రమంగా ఉన్నా, సంతృప్తి కలిగించే విధంగా కన్పిస్తున్నా ఆచరణకు వచ్చేసరికి కాగితాలకే పరిమితమవుతున్నాయి. మధ్యదళారుల ప్రమేయం పెరిగిపోతున్నది. వాస్తవంగా చూసినా భారత్‌లో గత దశాబ్దకాలంగా ఆహార ధాన్యాల ఉత్పత్తులకు కొరతలేదు. రికార్డు స్థాయిలో దిగుబడులు ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో పరిశీలించినా లక్షలకోట్ల టన్నుల దిగుబడులు వచ్చాయి. ఇలా ఆహారోత్పత్తులు భారీగా పెరుగుతున్నా, అందరికీ రెండుపూటల ఆకలి తీర్చేందుకు తిండిగింజలు అందించలేకపోతున్నాం. మరోకపక్క పాఠశాలల్లో కనీసపారిశుధ్య సౌకర్యాలు లేకపోవడంవల్ల అంటువ్యాధులకు కేంద్రాలుగా మారుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడం, పరిశుభ్రత పాటించకపోవడం సమస్యలను పెంచుతున్నాయి. సమగ్ర శిశుఅభివృద్ధిపథకం కింద మాతాశిశు సంరక్షణ కోసం పౌష్టికాహారం అందించే అంగన్‌వాడీలు లక్ష్యానికి దూరంగా ఉన్నాయని 'కాగ్' ఏనాటి నుంచో హెచ్చరిస్తూనే ఉంది. ఆ నివేదికలను పట్టించుకునేవారే లేరు. ఇవన్నీ పాలకులకు తెలియందికూడా కాదు. అలాంటి పరిస్థితుల్లో పథకాల గురించి ఆలోచించకపోయినా ప్రస్తుతం ఉన్న పథకాల్లోనే లోపాలను సవరించి పర్యవేక్షణ పెంచితే కొంతమేరకైనా లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం.

# నీటి వనరుల అదృశ్యం ప్రాణికోటికి శాపం

**లోతైన భూ గర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పం టలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. వంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. పంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామ లం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువ తెలియని జనం మనుగడ దుస్సాధ్యం.**




సుంకవల్లి సత్తిరాజు

ఐక్యరాజ్యసమితి ప్రపంచ మానవాళికి ఉపయోగపడే అనేకకార్యక్రమాలను చేపడుతున్నది. అనేక విషయాలపై మేథోమథనంచేస్తూ, ముంచుకొస్తున్న సమస్యలపై ప్రపంచదేశాలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నది. ఐ.రా.స వంటి అంతర్జాతీయ వేదికలు ప్రజలను వివిధ అంశాలపై భాగస్వామ్యం వహించేవిధంగా కార్యాచరణ ప్రణాళికలను రూపొందించడం ముదావహం. ప్రస్తుత ప్రపంచాన్ని వేధిస్తూ, రాబోయే తరాలకు శాపంగా పరిణమించబోతున్న జలసమస్యపై దృష్టి సారించి, మానవాళిని రాబోయే నీటి సంక్షోభం నుంచి కాపాడవలసిన బాధ్యత ప్రపంచ దేశాల ప్రభుత్వాలపైన, అంతర్జాతీయ సంస్థలపైనా ఎంతైనా ఉంది. అధఃపాతాళానికి అడుగంటుతున్న జలవనరులు మానవ మనుగడకు ప్రమాద సంకేతాలు. ఆకాశ హర్మ్యాలు పెరిగిపోతున్నాయి. జనావాసాలు కాలుష్యంలో కూరుకుపోతున్నాయి. జనావసరాలకు తగిన జలవనరులు లేవు. ప్రపంచంలోని పలుదేశాలతోపాటు మనదేశంలో కూడా జలవనరులు అధఃపాతాళానికి చేరుకుంటున్న పరిస్థితుల నేపథ్యంలో మానవాళి మనుగడ ప్రశ్నార్థకమైపోయింది. ప్రపంచంలో ధనం కంటే విలువైనది జలం. జలాన్ని ధనంతో పోల్చడం హాస్యాస్పదం. ఎంత ధనమున్నా తరిగిపోతున్న జలనిధులను తిరిగి పొందే అవకాశం లేదు. మన విశ్వం ఒక పెద్ద విస్ఫోటనం వలన ఏర్పడిందని, దాని ఫలితంగానే నేల, నీరు ఏర్పడ్డాయని చెబుతుంటారు. బిగ్ బ్యాంగ్ థియరీని దీనికొక ఉదాహరణగా పేర్కొంటారు. ప్రాణికోటి మనుగడకు జలం అత్యంత అవశ్యకం. మానవ శరీరం సుమారు 70 శాతం నీటితో నిండి ఉంటుంది. అలాంటి ప్రాధాన్యత గల ప్రాణాధారమైన నీరే కరవైతే మానవాళి మనుగడ లేనేలేదు. ఇప్పటికే ఈ సుందరమైన భూగ్రహం మానవ తప్పిదాలతో విధ్వంసమైపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి. వాతావరణ మార్పులతో, కాలుష్య కారకాలతో మానవ జీవనం అల్లకల్లోల సాగరంలా మారిపోయింది. యుద్ధాలతో, అశాంతితో, ఆకలితో, అధికజనాభాతో రోగాలతో ప్రకృతి బీభత్సాలతో మానవ మనుగడ అత్యంత సంక్లిష్టంగా మారిన నేపథ్యంలో ప్రాణాధారమైన నీరుకూడా సకల దుర్గంధాలతో నిండిపోవడం, భవిష్యత్తులో నీరే కనుమరుగయ్యే పరిస్థితులు దాపురించడం మానవ కల్పితమే. ముమ్మాటికీ మానవ తప్పిదమే అని చెప్పకతప్పదు. ప్రస్తుత 800 కోట్ల ప్రపంచ జనాభా మరింత పెరిగేసూచనలు కనిపిస్తున్నాయి. పెరిగిన జనాభాతోపాటు వారి అవసరాలకు సరిపడా వనరులను పెంచలేం. జనాభా పెరుగుదల ఫలితంగా ప్రకృతిని విధ్వంసం చేయవలసి వస్తున్నది. సహజవనరులు తరిగాయి. నీటి అవసరాలు పెరిగాయి. నీటి శాతం తరిగింది. 2040 నాటికి నీటికోసం దారుణమైన పోరాటాలు జరిగే అవకాశం ఉంది. నీటి లభ్యత మృగ్యమైన మరికొద్ది దశాబ్దాల్లో మానవ మనుగడ కడుదుర్లభంగా మారే అవకాశాలున్నాయి. 2050 నాటికి నీటి లభ్యత లేక స్నానాలు మాని, రసాయన లేపనాలతో జీవించవలసి వస్తుందని ' కెమికల్ బాత్' ప్రత్యామ్నాయంగా రాబోతుందని మన క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం ఏనాడో హెచ్చరించారు. మొత్తం జలసంపదలో ఒకవంతు మాత్రమే నేలపైన, మూడొంతులు సముద్రాల్లో నిండి ఉండడంవలన సముద్రజలాలు ఉప్పుతోకూడుకుని నిరుపయోగంగా మారిన దశలో మనకు లభ్యమయ్యే 2.5 శాతం నీటి వనరులతోనే మన అవసరాలు తీర్చుకోవలసిన పరిస్థితి ఏర్పడింది. మానవాళి ఉపయోగించడానికి ఒక శాతం కంటే తక్కువ నీరు లభ్యమవుతున్నదని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ప్రస్తుత నీటికొరత, నీటి కాలుష్యం, పారిశుధ్య లోపాల వలన అనేక అంటువ్యాధులు



ప్రబలుతున్నాయి. ఇప్పటికీ మనదేశంలో 163 మిలియన్ల మందికిపైగా ప్రజలు సరైన నీరు లేక బాధపడుతున్నారని 200 మిలియన్లకుపైగా ప్రజానీకం పారిశుధ్య సమస్యలతో బాధపడుతున్నారని, సురక్షితం కాని నీటిని వినియోగించడం వలన 20 శాతంపైగా వ్యాధులు ప్రబలుతున్నాయని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. ఇప్పటికీ భారతదేశంలో 50 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయం మీదనే ఆధారపడి బతుకుతున్నారు. వ్యవసాయానికి సరిపడా నీరు అందించలేక పంటల విస్తీర్ణం తగ్గి, భవిష్యత్తులో దేశ ఆర్థిక పరిస్థితి మందగించే అవకాశాలను తోసిపుచ్చలేం. ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ వంటి నగరాలు రాబోయే రోజుల్లో తీవ్రమైన నీటికొరతను ఎదుర్కోవలసి ఉంటుంది. నాణ్యతాపరమైన తాగునీటి వినియోగంలో కూడా భారత్ వెనుకబడే ఉంది. అంతర్జాతీయ సంస్థలు జరిపిన సర్వే గణాంకాలను బట్టి నీటినాణ్యతా ప్రమాణాల్లో భారత్ అట్టడుగుస్థాయిలో, ఆందోళనకరమైన స్థితిలోఉందని తెలుస్తున్నది. కలుషితమైన నీటి వినియోగం మానవ ఆరోగ్యంపై తీవ్రప్రభావం చూపుతున్నది. ఆహారం విషతుల్యంగా మారుతున్నది. భారతదేశంలో ప్రజలకు సరఫరా కాబడే నీటిలో 70శాతం ప్రమాదకరమైన కలుషితాలతో నిండి ఉన్నట్లు ఒక అంచనా. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రపంచంలో ప్రతీ యేటా 3.5 మిలియన్ల మంది ప్రజలు నీటి నాణ్యతా ప్రమాణాల లోపం వలన తలెత్తుతున్న వ్యాధులకు మృత్యువాత పడుతుండడం గమనార్హం. పురుగుమందుల అవశేషాలతో, లోహాలతో తాగునీరు ప్రమాదకరమైన స్థాయికిచేరింది. పరిమితమైన జలవనరుల వలన ప్రపంచంలోని పేద దేశాలు భవిష్యత్తులో నీటి సమస్యతో సతమతమయ్యే సూచనలు కానవస్తున్నాయి. మారిన ప్రమాణాల దృష్ట్యా స్వచ్ఛజలం అనే పదానికి బదులు సురక్షితజలం అనడంసబబు. ఆరోగ్యకరమైన నీరే తాగునీరు. వైరస్, బ్యాక్టీరియాలు ఇతర హానికారకాలు లేని తాగడానికి వీలైననీటిని ఆరోగ్యకరమైన జలం అనవచ్చు. శుద్ధిచేసి ప్రజలకు ఆరోగ్యకరమైన నీటిని అందించడమే ప్రపంచం ముందున్న సమస్య. తాగునీటితోపాటు, సాగునీరు, పరిశ్రమలు, ఫార్మారంగాలే కాకుండా ఇతర రంగాలన్నీ నీటిపై ఆధారపడి ఉన్నాయి. భవిష్యత్తులో నీటి అవసరాలు మరింత పెరగనున్న దృష్ట్యా, నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలని ఐక్యరాజ్యసమితి సూచించింది. 1992వ సంవత్సరంలో ఐ.రా.స బ్రెజిల్‌లోని 'రియో డి జెనీరో'లో నిర్వహించిన ఒక సదస్సులో నీటి అవశ్యకత గుర్తించి ఒక తీర్మానం ఆమోదించింది. 1993మార్చి 22వ తేదీన ప్రప్రథమంగా ప్రపంచ జలదినోత్సవం (వరల్డ్ వాటర్ డే)జరిగింది. అప్పటినుండి ప్రతిసంవత్సరం మార్చి 22వ తేదీని ప్రపంచ దేశాలన్నీ జలదినోత్సవంగా పాటిస్తున్నాయి. 2030సంవత్సరం నాటికి అందరికీ పరిశుభ్రమైన నీరు అందించడమే ధ్యేయంగా ప్రారంభమైన ప్రపంచ జలదినోత్సవాలు నీటి విలువను గుర్తిస్తూ ప్రజలకు స్వచ్ఛమైన జలాన్ని అందించడం, నీటి వినియోగాన్ని తగ్గించుకోవడం, వృధాగా కడలిలో కలుస్తున్న నీటిని ప్రాజెక్టులను నిర్మించడం ద్వారా వినియోగంలోకి తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఆధునిక వ్యవసాయ పద్ధతులతో నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలి. ప్రజలు తలచుకుంటే సాధించలేనిదంటూ ఏమీ లేదు. ఎడారి రాష్ట్రమైన రాజస్థాన్‌లో ప్రజలంతా సంఘటితమై వ్యవసాయక్షేత్రాల్లో కుంటలను తవ్వి భూగర్భ సంపదను పెంచినవిషయం అందరికీ ఆదర్శప్రాయంకావాలి. కనుమరుగవుతున్న నాగానది సంరక్షణలో భాగంగా తమిళ ప్రజలు బావులుతవ్వి భూగర్భవర్షపు నీటిని వృధాగాపోకుండాచేసి, భూగర్భజలాలను పెంచి నాగానదిని పునర్జీవింపచేయడం ప్రశంసనీయం. ప్రతి ఒక్కరూ రాబోయే తరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవశ్యకత గురించి వివరించాలి. ఇంకుడు గుంతలు, వాటర్ హార్వెస్టింగ్ వంటి పద్ధతులపై అవగాహన పెంచుకోవాలి. ప్రభుత్వాలు నీటికొరతకు పరిష్కారమార్గాలుచూపాలి. పట్టణీకరణ వలన ఏర్పడుతున్న నీటి కొరతను అధిగమించాలి. పట్టణాలకు వలసలను అరికట్టాలి. వ్యర్థజలాలను శుద్ధిచేసి వినియోగంలోకితేవాలి. లోతైన భూగర్భజలాలు తరిగిపోవడానికి మానవతప్పిదాలే కారణం. మనకు కావలసిన నీటికంటే అధికశాతం నీటిని భూగర్భం నుండి వెలుపలికి తీసేస్తున్నాం. తక్కువ నీటితో ఎక్కువ పంటలు పండేవిధానం ఆచరణ రూపం ధరించాలి. అడవులను నరకడం అరికట్టాలి. పంటపొలాల సరిహద్దుల్లో చెట్లనుపెంచే పాతకాలపు పద్ధతి పురుడుపోసుకోవాలి. పంట భూముల్లో చిన్నచిన్న చెరువులు తవ్వి, నీటి నిల్వలను పెంచుకోవాలి. నీటిపారుదల ప్రాజెక్టులను సత్వరమే పూర్తిచేయాలి. నదుల అనుసంధానం ద్వారా కరవుప్రాంతాలను సైతం సస్యశ్యామలం చేయవచ్చు. పర్యవేక్షణలేని ఏ రంగమైనా పతనమవుతుంది. జలం విలువతెలియని జనంమనుగడ దుస్సాధ్యం.

మనిషి విజయం ఆర్జించిన డబ్బును బట్టికాక సాధించిన మనశ్శాంతిని బట్టి ఉంటుంది.



అరిస్టాటిల్

సాధన లేకుండా విజయాన్ని ఆశించడం ఎడారిలో మంచినీళ్ల కోసం వెతకడం వంటిది.



విశ్వేశ్వరయ్య

# ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజల మాటేమిటి?

తిప్పినేని రామదాసప్ప నాయుడు

ఇటీవల భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆధ్వర్యంలోని ధర్మపీఠం లంచం, అవినీతి కేసుల్లో ప్రజాప్రతినిధులైన ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విచారణ ఎదుర్కోవాలి. ఆరోపణలు నిరూపితమైన తరువాత శిక్షార్హులే అంటూ చారిత్రాత్మక తీర్పు చెప్పడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతుంది. ఈ మధ్యనే గుజరాత్‌లో బాల్కినో కేసు విషయంలో జీవితఖైదు పడిన అత్యాచార నిందితులకు ఆ రాష్ట్ర ప్రభుత్వం క్షమాభిక్ష పెట్టిన విషయాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా గర్హించి ఆ నిర్ణయాన్ని రద్దు చేసింది. ఇలాగే రాజకీయ పార్టీలు సేకరిస్తున్న ఎలక్టోరల్ బాండ్ల పద్ధతిని కూడా సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఇటువంటి అసాధారణమైన తీర్పుల ద్వారా మన ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడటానికి భారత ఉన్నత న్యాయస్థానం అండగా ఉన్నదని మరోసారి నిరూపితమైంది. అయితే ప్రజాప్రతినిధులు అవినీతిపరులుగా మారడానికి ఓటుకు నోటు తీసుకుంటున్న ప్రజలది అసలైన తప్పు అని సర్వత్రా చర్చజరుగుతున్నది. లంచం ఇవ్వడంనేరం తీసుకోవడం నేరం అనే విధంగా 'ప్రజల ఓట్లకు నోట్లు ఇవ్వడం రాజకీయ నాయకులది తప్పు' ప్రజలు కూడా ఓటుకు నోటు ఆశించడం తప్పు అనే విధంగా కొత్త చట్టాన్ని తీసుకురావాలని అనేకమంది భారత న్యాయవ్యవస్థను, పాలకులను అభ్యర్థిస్తున్నారు. తాజాగా హిమాచల్‌ప్రదేశ్‌లో కర్ణాటకలో రాజ్యసభ సభ్యుల ఎంపికలో తమ పార్టీల అభ్యర్థులను ఓడించడానికి అవతలపార్టీల వ్యక్తుల నుండి డబ్బుతీసుకుని క్రాస్ ఓటింగ్‌కు పాల్పడ్డారు. ఎమ్మెల్యేగా గెలవడానికి 20 కోట్ల నుంచి 30 కోట్ల వరకు, ఎంపిగా గెలవడానికి 50 కోట్ల నుంచి 100 కోట్లు, ప్రధాన నగరాలలో కార్పొరేటర్‌గా పోటీ చేయడానికి కోటి రూపాయలు, చివరకు గ్రామాలలో అతిచిన్న పంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేయడానికి 10లక్షల నుంచి 20లక్షల వరకు ఖర్చు వెచ్చిస్తున్న సంస్కృతి నేటిరాజకీయ వ్యవస్థలో వ్రేళ్లానుకుపోయింది. గెలిచిన తరువాత ప్రజాప్రతినిధులు తాము వెచ్చించిన సొమ్ము రాబట్టుకోవడానికి అనేక కోణాలలో అవినీతికి పాల్పడుతున్నారు. ఈ విధంగా బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధులు ప్రభుత్వాల ఏర్పాటుకు, సి.ఎం, పిఎంలను ఆ కుర్చీల నుంచి దించడానికి ఇలా ఓటుకు నోటు అనే సంస్కృతికి అలవాటుపడ్డారు. నాలుగు నెలలక్రిందట తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఒక రాజకీయ పార్టీ అభ్యర్థి ఒక గ్రామంలో డబ్బు పంచి వెళ్లిన తరువాత మరోపార్టీఅభ్యర్థి అదే గ్రామానికి ప్రచారం కోసం వెళ్లినప్పుడు మీరు కూడా వారిలాగా డబ్బులు ఇవ్వాలని మూకుమ్మడిగా డిమాండ్ చేయడమే కాక కొన్నిచోట్ల ధర్నాలకు సైతం దిగారు. ఈ కోణంలో ఆలోచించినప్పుడు ఓటర్ల మనస్థత్వాన్ని ఏవిధంగాపరిగణించాలో అర్థంకాని దుస్థితి ఏర్పడింది. త్వరలో జరగబోయే సార్వత్రిక పార్లమెంటు ఎన్నికలలో ఎంపిలుగా పోటీ చేసేవారికోసం ఆగర్భశ్రీమంతులను అన్ని పార్టీల అధినేతలు వెతుకుతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అయితే జరగబోయే ఈ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఒక ఓటుకు 10వేల నుంచి 20 వేలవరకు ఇవ్వడానికి ప్రణాళిక రూపొందించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఓటుకు నోటు సంస్కృతి పోవాలి అంటే ప్రజలలో మానసిక చైతన్యం రావాలి. ఇలాగే పాలకులు, ఉన్నత న్యాయస్థానాలు కూడా పటిష్టమైన చట్టాలను తీసుకురావాలి. వాటిని అమలు చేసేవిధంగా కార్యాచరణ ఉండాలి. ఇలాగే ఎన్నికల కమిషనర్లు కూడా ఆనాటి శేషన్‌లాగా కఠినంగా వ్యవహరించాలి.

# ప్రజావాక్కు



## బడుల్లో బాలికలకు నోఎంట్రీ!

**తాలిబన్ల** పాలనలో ఉన్న అఫ్ఘానిస్థాన్ దేశంలో పాఠశాలలు తిరిగి తెరుచుకున్నాయి. బడిగంట మోగింది. విద్యార్థులు కూడా పాఠశాలలకు హాజరు కావడం మొదలైంది. అఫ్ఘాన్ క్యాలెండర్ ప్రకారం కొత్త సంవత్సరానికి ఒక రోజు ముందు విద్యాసంవత్సరం ప్రారంభమవడం ఆనవాయితీగా వస్తుంది. ఇదే క్రమంలో మార్చి 20న అన్ని విద్యాలయాలు తెరుచుకున్నాయి. తాలిబన్ పాలకులు 2022 నుంచి సెకండరీ పాఠశాలల్లో బాలికలు చదువుకునేందుకు ఆంక్షలు విధించారు. వరుసగా మూడవ విద్యాసంవత్సరంకూడా ఈనిషేధం కొనసాగుతుందని విద్యామంత్రితెలిపారు. విద్యలో లింగవివక్ష తగదు. ప్రతి చిన్నారి విద్యకు అర్హులే. నాగరికత ఇంత అభివృద్ధి చెందిన ఈ కాలంలో ఇటువంటి వింత నిబంధనలు ఏమిటో అర్థం కావట్లేదు. ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ యునెస్కో ఈ విషయంలో ప్రత్యేక చొరవ చూపాలి. బాలికలు పాఠశాలలకు వెళ్లేందుకు మార్గం సుగమం చేయాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## కులవృత్తులను ఆదుకోవాలి

**ప్రాచీన** కులవృత్తి అయిన బొంతలు కట్టేవారిని ప్రభుత్వం సముచిత రీతిలో ఆదుకోవాలి. బొంతలు కుడుతూ జీవనం సాగించే వారి జీవనం చాలా దయనీయంగా ఉంది. ఎంతో వ్యయ, ప్రయాసలతో బొంతలు కుడితే వీరికి వంద రూపాయల వరకు ఆదాయం వస్తుంది. బొంతలు కుట్టుటకు శారీరక శ్రమ చాలా అధికంగా ఉంటుంది. ప్రాచీన చేతి వృత్తుల వారిని ప్రభుత్వం ఆదుకోవాలి.

-బి.అరుణ, గద్వాలజిల్లా

## పెద్దలను గౌరవించాలి

**ఇటీవల** కాలంలో మనదేశంలో కొంత మంది వ్యక్తులు మహాత్మాగాంధీ విగ్రహాలను అవమానపరచడం బాధాకరం. మహాత్మాగాంధీ తన జీవితం అంతా దేశానికి ధారపోశాడు. ఆయన ఆర్యవైశ్య సామాజిక వర్గం అయినా దేశంలో ఉన్న అందరూ కులస్థులు, మతస్థుల గురించి ఆలోచించాడు. దేశ ప్రజలందరి కొరకు స్వాతంత్ర్య పోరాటం చేశాడు. ఆయనను గౌరవించడం ప్రతి భారతీయుని కర్తవ్యం. ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

-ఎస్.రాజు, సూర్యాపేటజిల్లా

## యాంటి బయాటిక్స్‌తో ప్రమాదం

**వ్యాధుల** పరిరక్షణలో కీలక పాత్ర పోషించే యాంటీ బయోటిక్స్ విచ్చలవిడి వాడకంపై భారతీయ ఆరోగ్య సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. అధిక జనాభా, నిరక్షరాస్యత, పేదరికం, అవగాహనలోపం కారణంగా యేడాదికి యేడాది వీటి విచ్చలవిడి వినియోగం దేశంలో పెరుగుతూనేఉంది. గత దశాబ్దకాలంలో 30 శాతం వినియోగం పెరిగినట్లు 2021లో విడుదలైన ప్రపంచ యాంటిబయాటిక్స్ నివేదిక నిర్ధారించింది. నిపుణుల అంచనా ప్రకారం యాంటిమైక్రో బియల్ రెసిస్టెన్స్ కారణంగా 2050 నాటికి యేటా కోటి మంది మరణిస్తారని అంచనాలు వెలువడ్డాయి. 2019లో ది లానెసట్ పత్రిక ప్రచురించిన అధ్యయన నివేదిక ప్రకారం ప్రపంచంలోనే అత్యధికంగా యాంటి బయాటిక్స్ వాడేదేశాల్లో మనదేశానిదే మొదటిస్థానం. ప్రాణాలు కాపాడే ఈమందులను ఇష్టానుసారంగా వినియోగించడంలో కూడా మనమేఅగ్రస్థానంలో ఉన్నాం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాజకీయం తీరు మారాలి

**నేటి** రాజకీయాలలోఆశయాలు కాస్తఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలను పరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి. పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించిన రోజున ఈ కుహనా రాజకీయాలకు తెరపడుతుంది. మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-తాతినేని తులసీమోహన్, గుంటూరుజిల్లా

## ఉద్యోగుల రెగ్యులరైజేషన్


**ఉపాధి హామీ** పథకంలో పనిచేస్తున్న వివిధ స్థాయి ఉద్యోగుల రెగ్యులరైజేషన్ గురించి ప్రభుత్వం గత ఫిబ్రవరిలోనే హామీ ఇచ్చినప్పటికీ ఇంకా రెగులర్ స్కెల్ రాకపోవడం బాధాకరం. ప్రతి ఊరిలో కూరగాయల పందిళ్లు, గొర్ల షెడ్స్, కోళ్ల షెడ్స్ అలాగే భూములను చదును చేసి వ్యవసాయానికి యోగ్యంగా మార్చుకోవడంలో ఆ శాఖ సిబ్బంది పెంచే అవగాహన చాలా కీలకం. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఉండే ఎర్రనేలలు లో వివిధ రకాల పండ్ల తోటలు పెట్టిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధి లో వీరి పాత్ర వేల కట్టలేనిది.

-భారత అవినాష్, జనగామ

# నిధుల కొరతతో ప్రగతిలేని విద్యారంగం

జి.వెంకటేశ్వర రావు

రెండువేల పద్నాలుగులో కేంద్రం ఎన్నికల సందర్భంగా కేంద్ర పాలకులు విద్యపై పెట్టుబడి అనేది ఉత్తమ ఫలితాలను ఇస్తుందని విద్యారంగానికి జిడిపిలో కొఠారి కమిషన్ సూచించిన విధంగా 6% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ దశాబ్దకాలంలో 2014 నుండి 2024 మధ్య సరాసరి జిడిపిలో 0.44 శాతం నిధులు మాత్రమే ప్రతి సంవత్సరం కేటాయించడం జరిగింది. కానీ ఇదేకాలంలో కార్పొరేట్ పన్నును 30 శాతం నుండి 22 శాతంకు తగ్గించారు. 14.5 లక్షల కోట్ల రూపాయలు రుణాలను రద్దుచేశారు. కార్పొరేట్ పన్నుల మినహాయింపులు, విద్యపై ఖర్చుతో పోల్చినట్లయితే ఈ నూతన సంస్కరణలయుగంలో పాలకుల ప్రాధాన్యత దేనికో అర్థమవుతుంది. ఈ పాలకులు కార్పొరేట్‌పట్ల చాలా పెద్ద మనసుతో వ్యవహరిస్తున్నారు. అది పేదల చదువుల విషయంలో సబ్సిడీలను అభివృద్ధి నిరోధకాలు అని ప్రచారం చేస్తున్నారు. ప్రజలు కడుతున్న పన్నులన్నీ ఎక్కడికి వెళ్తున్నాయి. అంటే అవి కార్పొరేట్ల జేబుల్లోకి వెళ్తున్నాయి. ఎవరికి సబ్సిడీ ఇవ్వాలి అంటే ప్రస్తుత పాలకులు కొర్పొరేట్లను సబ్సిడీలు ఇవ్వడానికి ఎన్నుకున్నారు. ఈ కార్పొరేట్లకు ఇస్తున్న సబ్సిడీల వలన దేశానికి ఈ కాలంలో ఉద్యోగాల సంఖ్య ఏమైనా పెరిగిందాఅంటే పెరగలేదని సమాధానం వస్తుంది. కార్పొరేట్లకు ఇచ్చే సబ్సిడీలు ఉద్యోగాలను పెంచుతాయని ప్రభుత్వం సమర్థించుకుంటుంది. కానీ వాస్తవంలో పెట్టుబడి నిర్ణయాలు అనేవి భవిష్యత్తు డిమాండ్‌పై ఆధారపడి ఉంటుంది. డిమాండ్‌ను పెంచకుండా కార్పొరేట్ సబ్సిడీలను ఇవ్వడం ద్వారా పెట్టుబడులు ఎలా పెరుగుతాయి. ఒక వేళ పెట్టుబడుల ద్వారా డిమాండ్ పెరిగితే ఉద్యోగుల సంఖ్య పెరగాలి. కానీ 2012లో 2.1%గా ఉన్న నిరుద్యోగితస్థాయి 2024 నాటికి 6.6 శాతానికి ఎందుకు పెరిగింది. నైపుణ్యాలు లేకపోవడం అనే ప్రభుత్వవాదన తీసుకున్నానైపుణ్యాలు పెంచడానికి కార్పొరేట్లకు సబ్సిడీలు ఇవ్వడం కన్నా విద్యపై అధికంగా ఖర్చుపెట్టడం ఒకటే మార్గం కదా. ఒక్కకార్పొరేట్ టాక్స్ మినహాయింపులను తొలగిస్తేనే ప్రస్తుతం విద్యపై పెడుతున్న ఖర్చు కన్నా పది రెట్లు ఖర్చును పెంచవచ్చు. కానీ పాలకుల కార్పొరేట్ల వైపే నిలబడ్డారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 అనేది పాఠశాల స్థాయి నుండే వృత్తి విద్యకోర్సులను ప్రోత్సహించడం ద్వారా విద్యార్థులను కుల వృత్తుల వైపు ప్రోత్సహించేలాగా పాతకాలపు కులవ్యవస్థను పునర్ నిర్మించడానికి భూమిక ఏర్పాటుచేస్తుంది. అంతేకాకుండా ఉన్నతవిద్యలో సైతం ఏఏ దశలోనైనా సర్టిఫికేషన్‌ను గ్యారెంటీ చేయడం ద్వారా వారిని చదువుల నుండి మానివేసేలా ప్రోత్సహిస్తుంది. అంటే దీనిప్రభావం పేదవర్గాలపై ప్రతికూలంగా ఉంటుంది. ఈ విధానంలో పదేపదే స్వచ్ఛంద సంస్థల సహకారంతో పూర్వ ప్రాథమిక విద్యనిర్వ



హించాలి అని వల్లించడం చూస్తుంటే ప్రస్తుతం ప్రభుత్వ సైద్ధాంతిక నేపథ్యంలో ఉన్న సంస్థల చేతుల్లోకి వీటిని అప్పగించే ఆలోచన ఏమైనా ఉందా అనే అనుమానాలు వస్తున్నాయి. ప్రస్తుతం ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను కేంద్ర పెత్తనం కిందకి తీసుకుపోయేలాగా నిబంధనలను రూపొందించారు. అందువలన మొత్తంగా ఈ విద్యావిధానం భారతదేశాన్ని తిరోగమనంలో నడిపిస్తుంది. దేశ వ్యాప్తంగా తక్కువ నమోదు పేరుతో లక్షల సంఖ్యలో పాఠశాలలను ఈ దశాబ్ద కాలంలో మూసివేశారు. డైస్ లెక్కల ప్రకారం 2014లో 15,18,160 పాఠశాలలలో ఉంటే 2022 లెక్కల ప్రకారం 14,08,115 పాఠశాలలు మాత్రమే ఉన్నాయి. అంటే 1,10,045పాఠశాలలను ఈ దశాబ్దకాలంలో మూసేశారు. ఈ పాఠశాలల్లో చదువుతున్న బడుగు బలహీన వర్గాల పిల్లలు, గిరిజన ప్రాంతాల్లో పిల్లల పరిస్థితి ఏమిటి? దేశంలో ప్రస్తుతం ప్రతి ఏడుపాఠశాల ఏకోపాధ్యాయ పాఠశాలలుగా ఉన్నాయి. అంటే ఆయా పాఠశాలల్లో అందుతున్న విద్యానాణ్యత ఏమిటో మనకు అర్థమవుతుంది. అవగాహనతో కూడిన కనీస అభ్యసన, సంఖ్యాత్మక జ్ఞానం 2025 నాటికి సాధించడం లక్ష్యంగా ప్రకటించింది. కానీ 2022 అసర్ నివేదిక ప్రకారం మూడో తరగతి విద్యార్థులలో 25శాతం మంది మాత్రమే సంబంధిత తరగతి పఠనా సామర్థ్యాలను కలిగి ఉన్నారని 20 శాతం మంది మాత్రమే ఆ తరగతికి చెందిన గణితసామర్థ్యం కలిగి ఉన్నారని తెలియజేస్తుంది. ఈ నివేదిక దేశంలోనే భవిష్యత్‌తరాలకు అందిస్తున్న విద్యానాణ్యతలో డొల్లతనాన్ని బట్టబయలు చేస్తుంది. డిసెంబర్ 31, 2022 నాటికి దేశవ్యాప్తంగా 10లక్షల ఉపాధ్యాయ పోస్టులు ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్నాయని స్వయంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి పార్లమెంటుసాక్షిగా ప్రకటించారు. ఖాళీలు అన్నింటిని భర్తీచేయడానికి కావలసిన నిధులను కేటాయించకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేదవర్గాల విద్యానాణ్యతను పెంచుతాము అనేమాటలతో ఉపయోగం ఏముంటుంది? ఏ దేశమైనా విశ్వవిద్యాలయాలలో పెట్టుబడులు పెట్టకుండా అభివృద్ధి సాధించడం సాధ్యం కాదు. పెట్టుబడి దారీ దేశాలైన అమెరికా ఇంగ్లాండ్ వంటి దేశాలు కూడా చాలా సంవత్సరాల పాటు ఉన్నత విద్యకు సబ్సిడీలు ఇవ్వడం జరిగింది. ఇప్పటికీ ఇస్తూనే ఉన్నాయి. అమెరికా 1960 నుండి జిడిపిలో 5 శాతంపైన విద్యకు కేటాయింపులు చేస్తుంది. ఉన్నత విద్యలోఒకశాతం తగ్గ కుండా ఖర్చు చేస్తుంది. కానీ మనదేశంలో ఉన్నత విద్యపైఖర్చు యునెస్కోనివేదిక ప్రకారం కన్నాతక్కు వుంది. 2024 మధ్యంతర బడ్జెట్లో యూజీసీ నిధులను 61శాతానికి పైగా తగ్గించారు. ఉన్నత విద్య నగదు ఏజెన్సీ (హెచ్ఇఎఫ్ఏ)2017లో ప్రారంభించి విశ్వవిద్యాలయాలకు నిధుల కేటాయింపు పద్ధతిని గ్రాంట్స్ నుండి లోన్స్‌కి మార్చారు. దీనితో యు.జీ.సిలో జీ (గ్రాంట్స్)కి ప్రాధాన్యత లేకుండా పోయింది. దీనితో ఉన్నత విద్యాసంస్థలు మౌలిక సదుపాయాలకొరకు హెచ్ఇఎఫ్ఎఫ్ఏ నుండి పది సంవత్సరాల్లో తిరిగి చెల్లించే లోన్లపై ఆధారపడవలసి వస్తుంది. ఈ లోన్లు తిరిగి చెల్లిం చడం విశ్వవిద్యాలయాలకు భారంగా మారింది. దీనితో ఈ భారాలను విద్యార్థులపై ఫీజుల పెంపు మరి ఇతర మార్గాల ద్వారా వేయవలసి వస్తుంది. ఇది పేద విద్యార్థులను ఉన్నత విద్యకు దూరం చేస్తుంది.

## ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ముగ్గురు ఎంపిలు, 44 మంది బిజెపి కేడర్‌పై ఎఫ్ఐఆర్!



## కేంద్ర మంత్రి శోభ కరాండ్లజె పైనా కేసునమోదు

**బెంగళూరు, మార్చి 21:** విద్వేషప్రసంగాలు చేసారని రాజకీయ పార్టీలనాయకులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల అధికారులు బెంగళూరు ఎంపి తేజస్విసూర్య, కేంద్రమంత్రి శోభా కరాండ్లజేలపై కేసులునమోదుచేయాలని కోరడంతో పోలీసులు వీరిపై ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. బెంగళూరులోని కాటన్‌పేట్ పోలీసులు వీరిద్దరిపైనే కేసునమోదుచేసినట్లు తెలిపారు. బెంగళూరు సౌత్ ఎంపి తేజస్విసూర్యకూడా విద్వేష ప్రసంగంచేసారన్న అభియోగాలపై హలసూరు గేట్‌పోలీసులు కేసు నమోదుచేసారు. కేంద్ర ఎన్నికలసంఘం కర్ణాటక సిఇఒను వెంటనే సరైన చర్యలు తీసుకోవాలని డిఎంకె చేసిన ఫిర్యాదును పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. బిజెపి బెంగళూరు నార్త్ నియోజకవర్గ ఎంపి శోభా కరాండ్లజే, సౌత్ ఎంపి తేజస్విసూర్యలపై తీసుకున్న చర్యల నివేదికను వెంటనే ఇవ్వాలని కూడా ఆదేశించింది. కరాండ్లజే తాను చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు కూడా చెప్పారు. అయితే ఎన్నికల సంఘంప్రతినిధుల ఫిర్యాదుల మేరకు కాటన్‌పేట్‌పోలీసులు కేంద్ర మంత్రిపై 123(3ఎ), 123(3), 125 ఆర్‌పి చట్టంపరిధిలో కేసునమోదుచేసారు. డిఎంకె తన ఫిర్యాదులో తమిళనాడు ప్రజలందరినీ ఉగ్రవాదులన్నట్లుగా మాట్లాడారని ఆరోపించింది. బెంగళూరులో జరిగిన నిరసనలో కరాండ్లజే మాట్లాడుతూ కర్ణాటకలో శాంతిభద్రతలు క్షీణించాయని, తమిళనాడు నుంచి వచ్చినవారు బాంబులు తెచ్చారని, ఢిల్లీనుంచి వచ్చినవారు పాకిస్థాన్ జిందాబాద్ అంటూ నినాదాలుచేస్తున్నారని, కేరళనుంచి వచ్చినవారు యాసిడ్ దాడులకు దిగుతున్నారని ఆరోపించారు. అలాగే మదురై పోలీసులు కూడా కేంద్ర మంత్రి రెండు గ్రూపులను రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేసారని పేర్కొంటూ కేసునమోదు చేసారు. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ మరికొందరు డిఎంకెనేతలు కేంద్రమంత్రి వ్యాఖ్యలను తప్పుపట్టారు. ఇక సౌత్ ఎంపి తేజస్వి సూర్య కూడా వివాదాస్పద వ్యాఖ్యలుచేసారు. రంజాన్‌మాసం ఆజాన్ వేళల్లో హనుమాన్ చాలీసా పఠించాలని ప్రజలను రెచ్చగొట్టారని పోలీసులకు ఫిర్యాదు అందింది. హసలూరు గేట్‌పోలీసులు మరో 44 మంది బిజెపి కార్యకర్తలపైనా కేసులునమోదుచేసారు. బెంగళూరు సెంట్రల్ ఎంపి పిసిమోహన్‌పైనా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు.



## ఈసారి అమర్‌నాథ్ యాత్ర 45 రోజులే

**న్యూఢిల్లీ, మార్చి 21:** అమర్‌నాథ్ యాత్రకు ప్రభుత్వం తాజాగా టైంటేబుల్ విడుదల చేసింది. మీడియాకు అందిన సమాచారం ప్రకారం ఈసారి భక్తులు సహజసిద్ధంగా ఏర్పడిన మంచు లింగాన్ని 45 రోజులు మాత్రమే దర్శనం చేసుకోగలుగుతారు. అమర్‌నాథ్ యాత్రకు రిజిస్ట్రేషన్ ఏప్రిల్ 15 నుంచి ప్రారంభం కానుంది. ఈ యాత్రలో పాల్గొనేందుకు ప్రభుత్వం పలు షరతులు విధించింది. యాత్ర చేయబోయే ప్రతి ఒక్కరూ శారీరకంగా దృఢంగా ఉండటం తప్పనిసరి, వారు మెడికల్ సర్టిఫికెట్ తీసుకోవడంతో పాటు పలు మార్గదర్శకాలను అనుసరించాల్సి ఉంటుంది. పలు భద్రతా ఏర్పాట్లు చేసిన తరువాతనే ప్రభుత్వం అమర్‌నాథ్ యాత్ర టైంటేబుల్‌ను విడుదల చేసింది.

2024 అమర్‌నాథ్ యాత్ర ఆషాఢ మాసంలోని కృష్ణపక్ష అష్టమి తిథినాడు ప్రారంభం కానుంది. అంటే జూన్ 29వ తేదీ అష్టమి తిథి మధ్యాహ్నం 2.19 గంటలకు ఈ యాత్ర ప్రారంభం కానుంది. ఈ యేడాది అమర్ నాథ్ యాత్ర ఆగస్టు 19తో ముగియనుంది. ప్రతి యేటా లక్షలాది మంది భక్తులు అమర్‌నాథ్ యాత్రకు వెళుతుంటారు.



## ఎన్నికల బరినుంచి తప్పకుంటున్న కాంగ్రెస్ నేతలు

### గుజరాత్‌లో ఖాళీ అవుతున్న కాంగ్రెస్

**అహ్మదాబాద్, మార్చి 21:** ఎన్నికలు సమీపిస్తున్న వేళ గుజరాత్ కాంగ్రెస్‌లో అభ్యర్థులకు గుబులు పెరిగింది. వరుసగా ఐదారు నియోజకవర్గాల్లో పోటీచేస్తున్న అభ్యర్థులు తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామనికూడా చెపుతున్నారు. గుజరాత్ కాంగ్రెస్‌లో కొనసాగుతున్న అంతర్గత సంక్షోభాన్ని చూస్తుంటే రానున్న ఎన్నికల్లో బిజెపి మొత్తం 26 లోక్‌సభ స్థానాల్లో గెలిచినా ఆశ్చర్యం లేదు. మొత్తం స్థానాల్లో 17 స్థానాలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. పోటీచేసే సత్తా ఉన్న అభ్యర్థులు కూడా ఇపుడు విత్‌డ్రా సమయానికి తమ నామినేషన్లు ఉపసంహరించుకుంటామని బాహాటంగానే చెపుతున్నారు. కాంగ్రెస్ నాయకుడు రోహన్ గుప్తా తాను పోటీచేయదలిచిన అహ్మదాబాద్ ఈస్ట్ స్థానంలో విత్‌డ్రా చేసుకుంటున్నట్లు ప్రకటించారు. తన తండ్రి ఒత్తిడిమేరకు తాను విత్‌డ్రా చేసుకోవాల్సి వచ్చిందని వివరణ ఇచ్చాడు. రోహన్ తండ్రి రాజ్‌కుమార్ గుప్తా గతంలో 2004 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ టికెట్‌పైనే పోటీచేసారు. ఆ తర్వాత అహ్మదాబాద్‌ను ఈస్ట్ వెస్ట్‌గా విభజించారు. తన అభ్యర్థిత్వానికి తండ్రి ఒప్పుకోవడం లేదని, అంతేకాకుండా విత్‌డ్రా చేసుకుంటేనే తాను ఆసుపత్రిలో చికిత్సలు చేయించుకుంటానని షరతు విధించినందున తనకు విత్‌డ్రాచేసుకోక తప్పదని ఆయన ప్రకటించారు. రెండుదశాబ్దాలక్రితం తనకు ఎదురయిన అనుభవాలను ఆయన ఈసందర్భంగా గుర్తుచేసారని చెపుతున్నారు. రాష్ట్ర పార్టీ యూనిట్‌ను సంప్రదించకుండా రోహన్ ఈనిర్ణయం ప్రకటించారని కాంగ్రెస్‌ప్రతినిధి మనిష్ దోషి చెప్పారు. కేవలం రోహన్ ఒక్కడే కాకఉండా మరో ఐదారుగురు నేతలు తమ నామినేషన్లను విత్‌డ్రా చేసుకుంటామని చెపుతున్నారు. ఇలాంటి చర్యలు పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసేవిధంగా ఉన్నాయని కాంగ్రెస్‌ప్రతినిధి విమర్శించారు. ఈ విత్‌డ్రాల పర్వంచూస్తుంటే గుజరాత్‌లోబిజెపి మొత్తం అన్నిస్థానాల్లో కూడా గెలుస్తుందన్న ధీమా వ్యక్తం అవుతోంది.

## రూ.2.8 కోట్ల విరాళాలు నిలిపివేసిన బైడెన్ పార్టీ



**వాషింగ్టన్, మార్చి 21:** అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌కు చెందిన డెమోక్రటిక్ పార్టీ ఇండో అమెరికన్ వ్యాపారవేత్త ఇచ్చినమొత్తం సుమారు 3.4 లక్షల డాలర్ల విరాళాలను నిలిపివేసినట్లు మీడియా కథనాల ద్వారా తెలిసింది. పొలిటికో కథనం ప్రకారం బిడెన్ విక్టరీ ఫండ్ కోసం తాజాగా ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గౌరవ్ శ్రీవాస్తవ 50,000 డాలర్ల విరాళాన్ని అందించాలని నిర్ణయించుకున్నారు. అయితే అమెరికా చట్టాల ప్రకారం అది సాధ్యంకాదని, ఆ విరాళాన్ని నిలిపివేస్తున్నట్లు జో బైడెన్ ప్రచార అధికారి తెలిపారు. గతంలోనూ డెమొక్రాటిక్ కాంగ్రెస్ ప్రచార కమిటీకి తాను ఇచ్చిన 2.9 లక్షల డాలర్లను హోల్డ్‌లో పెడుతున్నట్లు చెప్పారు. లాస్‌ఏంజిల్స్‌కు చెందిన శ్రీవాస్తవ తన భార్య గౌరవ్ షారన్ పేరుతో, శ్రీవాస్తవ ఫ్యామిలీ ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సంస్థను నడుపుతున్నారు. తనకు ఇతర కంపెనీలు ఉన్నాయి. అయితే ఆ సంస్థలు నిత్యం చట్టపరమైన వివాదాల్లో చిక్కుకుంటాయి. అవి ఎలాంటి వివాదాలో మాత్రం తెలియరాలేదు. 2022లో బాలిలో జరిగిన ప్రపంచ ఆహార భద్రతా ఫోరంకు తన ఫ్యామిలీ 1 మిలియన్ డాలర్ల విరాళం ప్రకటించిందిన అనంతరం అతడి సంస్థల్లో వివాదాలు నెలకొన్నాయి. ఆ అంశాలు కోర్టు వరకు వెళ్లడంతో థింక్ ట్యాంక్ అట్లాంటిక్ కౌన్సిల్ అతనితో సంబంధాలు తెంచుకుంది. అమెరికా ఎన్నికల చట్టాల ప్రకారం ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థికి ఒక వ్యక్తి 3,300 డాలర్లకు మించి విరాళం ఇవ్వకూడదనే నిబంధన ఉంది. అయితే నిర్దిష్ట అవసరాలను తీర్చే ప్రచార కమిటీలకుమాత్రం విరాళాలు ఇవ్వడానికి అనుమతులున్నాయి. దాంతో డిసిసిసికి శ్రీవాస్తవ భారీగా విరాళంఇచ్చారు. ఆ విరాళాలను బివిఎఫ్ బైడెన్ ప్రచారానికి, డెమొక్రటిక్ నేషనల్ కమిటీకి, స్టేట్ పార్టీ యూనిట్లకు విభజించింది. ప్రస్తుతం తెరపైకి వస్తున్న వివాదాలతో ఆ విరాళాలను స్వచ్ఛంద సంస్థలకు బదిలీచేస్తున్నట్లు డెమోక్రట్‌ల ప్రతినిధి చెప్పారు. డిసిసిసికి విరాళం ఇచ్చిన సమయంలో గౌరవ్ తాను యూనిటీ రిసోర్స్ గ్రూప్ చైర్మన్‌ను అంటూ చెప్పుకున్నారని కథనం ద్వారా తెలిసింది. ప్రతికూల వాతావరణంలో విజయాన్ని సాధించే వ్యాపారాలు, ప్రభుత్వాలు, సంస్థల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలను అందించే ప్రముఖ సంస్థ యూఆర్‌జి అంటూ తన వెబ్‌సైట్‌లో పేర్కొంది.

బైడెన్ సెనేటర్‌గా ఉన్న సమయంలో అతడికి సహాయకుడిగా పనిచేసిన అంకిత్ దేశాయ్ నిర్వహించిన లాబీయింగ్ సంస్థఏర్పాటులో యూనిటీ రిసోర్స్ గ్రూప్ భాగమైందని పొలిటికో నివేదించింది. నాటో మిత్రపక్ష కమాండర్‌గా పనిచేసి, డెమొక్రటిక్ పార్టీ అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని చేజార్చుకున్న రిటైర్డ్ జనరల్ వెస్లీ క్లార్క్‌ను గౌరవ్ శ్రీవాస్తవ కన్సల్టెంట్‌గా నియమించుకున్నారు. కొన్ని కారణాల వల్ల విడిపోయారని పొలిటికో తెలిపింది. గౌరవ్ శ్రీవాస్తవకు వ్యక్తిగతంగా ఒక వెబ్‌సైట్ ఉంది. అందులోకి 'హాయ్, నేనో ఫిలాంత్రోఫిస్ట్' అంటూ రావడం విశేషం.

## భర్తతో కలిసి రైతు బజారుకు కేట్‌మిడిల్టన్

### రూమర్లకు చెక్



**లండన్, మార్చి 21:** మూడు నెలలుగా బ్రిటన్ యువరాణి కేట్‌మిడిల్టన్ బయట ప్రపంచానికి కనిపించకపోవడంతో అనేక ఊహగానాలు, వదంతులు వ్యాపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రూమర్లకు చెక్‌పెడుతూ తన భర్త, వేల్ యువ రాజు విలియమ్‌తో కలిసి కేట్ రైతు బజారుకు వచ్చారు. ఇందుకు సంబంధించిన విడియో ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతోంది. అయితే, ఆమె కేట్ కాదని, అచ్చం ఆమెను పోలిన హైడీ అగన్‌అనే మహిళఅని చాలా మంది అంటున్నారు. కానీ, ఈ వాదనను ఆమె అభిమానులు కొట్టిపారేస్తున్నారు. పక్కాగా ఆవిడ యువరాణేనని, ఈ విషయంలో సందేహం లేదని చెబుతున్నారు. దీంతో ఎవరీ హైడీ అగన్ అనే కొత్త చర్చ మొదలైంది. అగన్ ప్రొఫెషనల్ వెబ్‌సైట్ ప్రకారం.. అచ్చం కేట్ మిడిల్టన్ పోలికలతోఉండే ఆమె యుకెలో ఉంది. కేట్ రూపంలో ఉండటంవల్ల మీడియా ఈవెంట్‌లతో సహా వివిధ మాధ్య మాల్లో కనిపించింది. ఇక, యువ రాజు విలియమ్‌తో ఉన్న మహిళ అగన్ అంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆమె స్పందిం చారు. ఈ విడియోలో ఉన్నది తాను కాదని, తాను అప్పటికి తరగతి గదిలో పిల్లలకు పాఠాలు బోధిస్తూ ఉన్నానని అన్నారు. ఆ విడియోలో విలియమ్ పక్కన కేట్ ఉన్నారా? అనే దానిపై కొన్ని ఊహాగానాలు. సోషల్ మీడియాలో నా ఫాలోవర్లు అందులో ఉన్నది నేను అనుకుంటున్నారు.. కానీ అదివాస్తవం కాదని నాకుతెలుసు. ఆ సమయంలో నేను క్లాసులో ఉన్నారు.. కాబట్టి అది నేను కాదు.. ఆ విడియో ఉన్నది కేట్ మిడిల్టన్, విలియం అని నేను 100 శాతం నమ్ముతున్నాను' అని అగన్ స్పష్టం చేశారు.

## అరుణాచల్‌ప్రదేశ్ భారత్‌దే

### చైనాకు స్పష్టం చేసిన అమెరికా

**వాషింగ్టన్, మార్చి 21:** భారత్ భూభాగమైన అరుణాచల్‌ప్రదేశ్‌పై చైనా అసంబద్ధ వైఖరిని అగ్రరాజ్యం అమెరికా తీవ్రంగా తప్పుబట్టింది. ఆ భూభాగం ఎప్పటికీ.. భారత్‌దేనని తేల్చి చెప్పింది. దాన్ని మార్చడానికి చేసే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అమెరికా విదేశాంగ శాఖ ప్రిన్సిపల్ డిప్యూటీ అధికార ప్రతినిధి వేదాంత్ పటేల్ బుధవారం వెల్లడించారు. వాస్తవాధీన రేఖ వెంట చేసే ఆక్రమణ యత్నాలను తిప్పికొడుతున్నట్లు స్పష్టం చేశారు. అరుణాచల్‌ప్రదేశ్‌పై గతకొన్నేళ్లుగా చైనా మొండి వాదనలు వినిపిస్తున్న విషయం తెలిసిందే. ఆ ప్రాంతం తమ భూభాగంలోనిదేనని ఇటీవల ఆ దేశ రక్షణ శాఖ అధికార ప్రతినిధి సీనియర్ కర్నల్ ఝూంగ్ షియాంగాంగ్ అసంబద్ధ వాదనలకు దిగారు. దీని భారత్ దీటుగా తిప్పికొట్టింది. అరుణాచల్‌ప్రదేశ్ తమ దేశంలో విడదీయరాని భాగమని, నిరాధార వాదనలను వల్లెవేయడం ద్వారా వాస్తవాలు మారిపోవని డ్రాగన్‌కు మరోసారి స్పష్టం చేసింది. అభివృద్ధి కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులతో అక్కడి పౌరులు ప్రయోజనం పొందుతూనే ఉంటారని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఇటీవల ప్రధాని మోడీ పర్యటన చేపట్టిన విషయం తెలిసిందే. చైనా-భారత్ సరిహద్దులోని తవాంగ్‌కు సైనిక బలగాలను, సాయుధ సంపత్తిని తరలించేందుకు ఉపయోగపడే 'సేలా' సొరంగ మార్గాన్ని ఆయన ప్రారంభించారు. అయితే, ఈ రాష్ట్రాన్ని చైనా 'జాంగ్‌నన్ (దక్షిణ టిబెట్)'గా పేర్కొంటోంది. ఈ క్రమంలోనే మోడీ పర్యటనపై అక్కసు వెళ్లగక్కింది. అది తమ భూభాగమంటూ మళ్లీ పాత పాటే పాడడం మొదలుపెట్టింది.

## 'ఎన్నికల తర్వాత మా దేశాలకు రండి'

### మోడీని ఆహ్వానించిన పుతిన్, జెలెన్‌స్కీ



**మాస్కో, మార్చి 21:** రష్యా-ఉక్రెయిన్ వివాదం వీలైనంత త్వరగా, శాంతియుతంగా పరిష్కారం అయ్యేలా జరిగే ప్రయత్నాలకు భారత్ పూర్తి మద్దతునిస్తుందని ప్రధాని నరేంద్రమోడీ పునరుద్ఘాటించారు. ఆ దేశాల అధినేతలు వ్లాదిమిర్ పుతిన్, జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా మోడీని వారిద్దరూ తమ దేశాలకు ఆహ్వానించినట్లు తెలుస్తోంది. భారత్‌లో లోక్‌సభ ఎన్నికలు పూర్తయిన తర్వాత ప్రధాని మోడీ రష్యా, ఉక్రెయిన్ పర్యటనలు చేపట్టాలని పుతిన్, జెలెన్‌స్కీ కోరినట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం నెలకొన్న యుద్ధ పరిస్థితుల్లో భారత్‌తోనే శాంతిస్థాపన జరుగుతుందని అధినేతలిద్దరూ భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. అయితే వారి ఆహ్వానాన్ని మోడీ అంగీకరించారా? లేదా అన్నదానిపై స్పష్టత లేదు. ప్రధాని చివరి సారిగా 2018లో రష్యాలో పర్యటించారు. పుతిన్‌తో మాట్లాడిన మోడీ, వివాద పరిష్కారానికి చర్చలు. దౌత్యపరమైన చర్యలే శరణ్యమని సూచించారు. ఆ తర్వాత జెలెన్‌స్కీతో చర్చించిన ప్రధాని, ఆ దేశానికి మానవతా సహాయాన్ని కొనసాగిస్తుందని భరోసా ఇచ్చారు. మోడీ ఫోన్‌కాల్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు స్పందిస్తూ భారత్‌కు ధన్యవాదాలు తెలిపారు. 'మా సార్వభౌమత్వం, ప్రాదేశిక సమగ్రతకు మద్దతిస్తూ శాంతికోసం ప్రయత్నిస్తున్న భారత్‌కు ఎల్లప్పుడూ కృతజ్ఞతతో ఉంటాం. త్వరలో స్విట్జర్లాండ్‌లో జరగబోయే శాంతి సదస్సులో న్యూఢిల్లీ, పాల్గొనడం చాలా ముఖ్యం' అని అన్నారు. గత రెండేళ్లుగా రష్యా, ఉక్రెయిన్ మధ్య యుద్ధం కొనసాగుతున్న విషయం విదితమే. ఈ దాడులు మొదలైన నాటి నుంచి ప్రధాని మోడీ పలుమార్లు ఆ దేశాధినేతలిద్దరితో ఫోన్‌లో మాట్లాడారు. శాంతియుతంగా, దౌత్యపరంగా సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆ తర్వాత పుతిన్‌తో భేటీ అయిన మోడీ, ఇది యుద్ధాల శకం కాదని సూచించారు.

## మోడీకీ పరివార్, మోడీకీ గ్యారంటీలను తొలగించాలి

### ప్రచురణ కర్తలు, రూపకర్తలపై చర్యలకు కాంగ్రెస్ డిమాండ్




**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రభుత్వ వనరులను దుర్వినియోగంచేస్తూ కేంద్రం ఎన్నికల ప్రచారంచేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మోడీకి గ్యారంటీ, మోడీపరివార్ పేరిట ప్రచార ప్రకటనలు జోరుగా ఇస్తోందని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని, తక్షణమే వీటిని నిరోధించాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదుచేసింది. కాంగ్రెస్ నాయకులు ముకుల్ వాస్నిక్, సల్మాన్ కుర్షీద్, సుప్రియా శ్రీనాతేలు ఎన్నికలసంఘాన్ని కలిసారు. అలాగే ప్రధానిమోడీ ప్రభుత్వం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిందని ఫిర్యాదులను అందచేసారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే బిజెపి చేస్తున్న అబద్ధపు ప్రకటనలపైనా చర్యలు తీసుకోవాలని, 2జి కేటాయింపుల అంశాన్ని పార్టీ కావాలనే ప్రచారంచేస్తోందని, దశాబ్దకాలంనాటి ఈకేసు ఎప్పుడో ముగిసిపోయిందని కేసులు కూడా నడిచిన అంశాన్ని గుర్తుచేసారు. ఈ ప్రచార ప్రకటనలను తొలగించడంతోపాటు అందుకు కారకులపై తక్షణ చర్యలుతీసుకోవాలని, ప్రచురణ కర్తలపైనా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. మోడీ పరివార్‌ప్రకటనలతో ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఎన్నికల్లో ప్రచారానికి ప్రభుత్వ నిధులు వినియోగించకూడదని వారు గుర్తుచేసారు. అలాగేప్రధాని పేరిట విడుదలయిన లేఖపైనా దర్యాప్తుచేయాలని డిమాండ్‌చేసారు. ఢిల్లీ మెట్రోపైనా మోడీకీ గ్యారంటీ పేరిట చేసిన ప్రకటనలపై చర్యలు తీసుకోవాలని తక్షణమే ఈ ప్రకటనలు తొలగించాలని డిమాండ్‌చేసారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులనుద్దేశించి అసభ్యకర పోస్టులుచేయడాన్ని కూడా మరో ఫిర్యాదుచేసింది. బిజెపి సోషల్ మీడియా హ్యాండిల్‌పై జరుగుతున్న ఈ అసభ్యకర ప్రచారాన్ని తక్షణమే నిలిపివేయడంతోపాటు కారకులపై తక్షణ చర్యలు తీసుకోవాలని, ఐపిసి 1860, ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రతినిధి బృందం డిమాండ్‌చేసింది.

## సమగ్రసమాచారంతో ఎన్నికల బాండ్ల వివరాలు

### సిఇసికి ఇచ్చామన్న ఎస్బీఐ

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలను మొత్తంఎన్నికల సంఘానికి నివేదించినట్లు దిగ్గజబ్యాంకు ఎస్బీఐ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలుచేసింది. బాండ్ కొనుగోలు దారుపేరు, బాండ్‌పై ఉన్న ప్రత్యేక నెంబరు, ఏపార్టీ ఈ బాండ్‌ను సొమ్ముచేసుకున్నదీ, రాజకీయ పార్టీల ఖాతాల చివరి నాలుగు అంకెలు కూడా అందచేసినట్లు తెలిపింది. అలాగే ఎంతమొత్తంమేర బాండ్‌కొనుగోలు చేసారు. బాండ్‌పై ఉన్న నిర్దిష్టమైన విశిష్ట గుర్తింపు సంఖ్యతో సహా వివరాలిచ్చామనిఎస్బీఐ వివరించింది. ఈ వివరాలను ఎన్నికలసంఘం వెంటనే తన వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌చేయాలని కూడా సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. బాండ్ల వివరాలపై చీఫ్‌జస్టిస్ చంద్రచూడ్ మాట్లాడుతూ మీకేంకావాలో అడిగితే అది మేం ఇస్తాం అన్నట్లుగా ఉందని, అందువల్ల మీకు ఏమేమికావాలో వివరాలిస్తే బ్యాంకు ఆ వివరాలు అందచేస్తుందని, ఎలాంటి సమాచారాన్ని తొక్కిపెట్టకూడదన్న లక్ష్యంతోనే ఈ పిటిషన్ విచారిస్తున్నట్లు సుప్రీం చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. అంతకుముందు సోమవారమే సుప్రీంకోర్టు ఎస్బీఐను అన్ని వివరాలను అందచేయాలని గురువారం సాయంత్రం ఐదు గంటల్లోపు ఇవ్వాలని ఆదేశాలు జారీచేసింది. మొదటిసారి ఎస్బీఐ రెండు జాబితాలను ఎన్నికల సంఘానికి నివేదించింది. ఇప్పటికే వాటిని ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో ఉంచింది. మొదటి జాబితాలో దాతల వివరాలు, బాండ్ల డినామినేషన్లు, తేదీలు వంటివి ఇచ్చారు. మరో జాబితాలో రాజకీయపార్టీలు వివరాలు, బాండ్ల డినామినేషన్లు కూడా ఉన్నాయి.

## 'ఇప్పుడు చట్టాన్ని ఆపితే గందరగోళమే'

### ఇసిల నియామకంపై స్టేకు 'సుప్రీం' నిరాకరణ

**న్యూఢిల్లీ, మార్చి 21:** లోక్‌సభ ఎన్నికల ముందు ఇసిల నియామకం అంశం చర్చనీయాంశమైన విషయం విదితమే. ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని నిలిపివేయాలని కోరుతూ సుప్రీంకోర్టు పిటిషన్‌లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం గురువారం కీలక తీర్పు వెలువరించింది. చట్టంపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ దశలో నిలిపివేస్తే అది తీవ్ర గందరగోళానికి దారితీస్తుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ఈ సందర్భంగా ఇటీవల ఇసిలుగా బాధ్యతు చేపట్టిన మాజీ ఐఎఎస్ అధికారులు జ్ఞానేశ్ కుమార్, సుఖ్బీర్ సింగ్ నియామకాలను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. కొత్తగా నియమితులైన వారిపై ఎలాంటి ఆరోపణలు లేవని పేర్కొంది. 'ఎన్నికల సంఘం స్వతంత్ర సంస్థ. అది పాలనాయంత్రాంగం కింద పనిచేస్తుందని చెప్పకూడదు. ఇసిల నియామకాల కోసం కేంద్రం తీసుకొచ్చిన కొత్త చట్టం తప్పు అని భావించలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయి. ఈ సమయంలో సమతుల్యత పాటించాల్సిన అవసరం చాలా ముఖ్యం' అని ధర్మాసనం అభిప్రాయపడింది. 2023 చట్టం రూపొందించక ముందు ఎన్నికల కమిషనర్ల నియామక తాత్కాలిక కమిటీలో ప్రధాని, సిజెఐ, లోక్‌సభలో విపక్షనేత సభ్యులుగా ఉన్నారు. కొత్త చట్టం ప్రకారం ఏర్పడిన కమిటీలో సిజెఐ స్థానంలో కేంద్రమంత్రికి చోటు కల్పించారు. దీన్ని సవాల్ చేస్తూ పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై కేంద్రం అఫిడవిట్ దాఖలు చేసింది. కొత్త చట్టంలో సిజెఐకు చోటు కల్పించకపోవడాన్ని సమర్థించుకుంది. కమిటీలో న్యాయ సభ్యుడు ఉంటేనే ఎన్నికల సంఘం స్వతంత్రంగా వ్యవహరిస్తుందన్న వాదన సరికాదని తెలిపింది.

## తమిళనాడు గవర్నర్‌పై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం



**న్యూఢిల్లీ, మార్చి 21:** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవిపై సుప్రీం కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. నిర్దోషిగా తేలిన డిఎంకే నాయకుడిని తిరిగి మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆర్ఎన్ రవి నిరాకరించడంపై సర్వోన్నత న్యాయస్థానం అసహనం వ్యక్తం చేసింది. గవర్నర్ రాజ్యాంగాన్ని అనుసరించకపోతే ప్రభుత్వం ఏం చేస్తుందని కేంద్రాన్ని ప్రశ్నించింది. ఈ మేరకు అటు కేంద్రం, ఇటు ఆర్ఎన్ రవిపై సుప్రీం మండిపడింది. కాగా, జైలు శిక్ష నిలుపుదలతో ఎమ్మెల్యే పదవిని మళ్లీ దక్కించుకున్న డిఎంకే సీనియర్ నేతకే పొన్ముడిని రాష్ట్ర మంత్రి వర్గంలోకి తిరిగి చేర్చుకోవడానికి గవర్నర్ రవి నిరాకరించడంపై సిఎం స్టాలిన్ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. గవర్నర్ చర్య రాజ్యాంగ నైతికతకు విరుద్ధమని పేర్కొంది. ఈ పిటిషన్‌పై సీజేఐ చంద్రచూడ్, జస్టిస్‌లు బీవీ పార్థివా, మనోజ్ కుమార్‌లతో కూడిన త్రిసభ్య ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. డీఎంకే నేత కే పొన్ముడిని మంత్రిగా నియమించేందుకు గవర్నర్‌కు ఒక రోజు సమయం ఇచ్చింది అత్యున్నత న్యాయస్థానం. కాగా అక్రమాస్తుల కేసులో మద్రాసు హైకోర్టు గత ఏడాది డిసెంబర్‌లో మూడేళ్ల జైలు శిక్ష విధించడంతో ఎమ్మెల్యే, మంత్రి పదవికి పొన్ముడి అనర్హుడైన విషయం తెలిసిందే.

ఆయన ప్రాతినిధ్యం వహించిన తిరుక్కోవూరు అసెంబ్లీ నియోజకవర్గం ఖాళీగా ఉన్నట్లు గెజిట్‌లో కూడా ప్రకటించారు. ఈ పరిస్థితులలో జైలు శిక్షను నిలుపుదల చేస్తూ సుప్రీం కోర్టు గతవారం తీర్పు వెలువరించింది. ఈ పరిణామాల్లో పొన్ముడి మళ్లీ ఎమ్మెల్యే పదవి దక్కింది. అదే సమయంలో ఆయనకు మరోసారి మంత్రి పదవి అప్పగిస్తూ సిఎం స్టాలిన్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు సంబంధించిన సిఫారసును రాజ్‌భవన్‌కు పంపించారు. అయితే గవర్నర్ ఆర్ఎన్‌రవి ఆమోదం తెలియజేయలేదు. ప్రమాణ స్వీకారం చేయించేందుకు నిరాకరించారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి బెంచ్‌లో పిటిషన్ దాఖలైంది. గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ తీరును అందులో వివరించారు. కోర్టు ఉత్తర్వులను గవర్నర్ గౌరవించడం లేదని పేర్కొంటూ, పొన్ముడి మంత్రిగా ప్రమాణం స్వీకారం చేయించాలని గవర్నర్‌ను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్ గురువారం వాయిదా వేయిగా.. గవర్నర్ తీరుపై కోర్టు తీవ్రంగా స్పందించింది.

## మా నేతలను ప్రచారానికి పంపించలేకపోతున్నాం

### రైలు టిక్కెట్‌కు కూడా డబ్బుల్లేవ్: రాహుల్

**న్యూఢిల్లీ, మార్చి 21:** ఎన్నికల ప్రచార సమయంలో మా నేతలను ఎక్కడకూ పంపించలేకపోతున్నాం. విమాన ప్రయాణాలను పక్కన పెట్టాం. కనీసం రైలు టిక్కెట్లు కొనడానికి కూడా తమ వద్ద డబ్బులు లేవని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కాంగ్రెస్ బ్యాంకు ఖాతాల ఫ్రీజ్, ఎన్నికల బాండ్ల అంశాలపై ఆయన మాట్లాడుతూ, తమ పార్టీని దెబ్బతీసేందుకు ప్రధాని మోడీ తీవ్ర చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో డబ్బులు లేకపోవడంతో ప్రచారం కూడా చేయలేకపోతున్నట్లు తెలిపారు. తమ పార్టీపై ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నేరపూరిత చర్యకు పాల్పడుతున్నారన్నారు. మా బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేశారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఈ రోజుల్లో బ్యాంకు ఖాతాలు పనిచేయకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అందరికీ తెలిసిందే అన్నారు. తాము ఎలాంటి ట్రాన్సాక్షన్స్ చేయలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. తమపార్టీ ఖాతాలను ఫ్రీజ్ చేయడమంటే భారత ప్రజాస్వామ్యాన్ని అడ్డుకోవడమే అన్నారు. దేశంలో 20శాతం మంది ఓటర్లు తమకు మద్దతుగా ఉన్నారని పేర్కొన్నారు. కానీ తాము రెండు రూపాయలు కూడా చెల్లించలేని పరిస్థితుల్లో ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# రహదారి భద్రతా నియమాలు పాటించాలి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 21 (ప్రభాతవార్త):**



రహదారి ప్రమాదాలు జరగకుండా నిరోధించడంలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గోదావరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (గైట్) స్వయం ప్రతిపత్తి కళాశాలలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు కోరారు. గైట్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దివాన్ చెరువులో గురువారం రహదారి భద్రతా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మాట్లాడుతూ ఎక్కువగా రహదారి ప్రమాదాలు జరిగేందుకు స్వయంకృతాపరాధమే కారణం అన్నారు. రహదారిపై ప్రయాణించేటప్పుడు ప్రతి ఒక్కరూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్లు వాడవద్దని విజ్ఞప్తి చేశారు ద్విచక్ర వాహనాలు నడిపేవారు తప్పక హెల్మెట్ ధరించాలని ,కారు నడుపుతున్నప్పుడు సీటు బెల్ట్ ధరించాలని సూచించారు రహదారి భద్రతా నియమాలను తప్పక పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు.

# కమణీయం..రమణీయం

**యానాం వెంకన్న కల్యాణం...**

**స్వామివారికి ముత్యాల తలంబ్రాలు, మంగళ సూత్రములు సమర్పించిన ఎమ్మెల్యే గొల్లపల్లి దంపతులు...**

**యానాం మార్చి 21, ప్రభాత వార్త:**



యానాం నియోజకవర్గం యానాం వెంకటేశ్వరస్వామి వారి కల్యాణ మహోత్సవం గురువారం స్థానిక బాలాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. స్వామివారి కల్యాణోత్సవాలలో భాగంగా కల్యాణంను యానాంకు చెందిన చింతా సుబ్బారావు కుమారుడు చింతా నాగేశ్వరరావు, కుటుంబ సభ్యులు ఈ కల్యాణంను ఘనంగా జరిపించారు. యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, సతీమణి లక్ష్మీ స్నేహ దంపతులు పాల్గొని స్వామివారికి యానాం ప్రజల తరపున ముత్యాల తలంబ్రాలు, మంగళ సూత్రములు సమర్పించారు. ఎమ్మెల్యే దంపతులతో పాటు ఉత్సవదారులు కల్యాణ వేదికపై ఆశీనులయ్యారు. ఆలయ అర్చకులు, వేద పండితులు కల్యాణంను వేదమంత్రాలతో కన్నులపండువగా నిర్వహించారు. ఎమ్మెల్యే తల్లి భారతి, మావయ్య ధర్మారెడ్డి, నీరజ దంపతులు పాల్గొని స్వామివారి కల్యాణంను తిలకించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఎమ్మెల్యే గొల్లపల్లి దంపతులు, తదితరులు భక్తులకు భోజనాలు వడ్డించారు. స్థానిక ప్రముఖులు, నాయకులు, స్వామివారి కల్యాణోత్సవ కమిటీ ప్రతినిధులు,ఉత్సవదారులు, భక్తులు మహిళలు, పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులు స్థానిక బాలాలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

# తిరుమలాయపాలెం గ్రామంలో సూర్యదేవుని స్వామి శాంతి కళ్యాణం

**గోకవరం మర్చి 21ప్రభాత వార్త**



గోకవరం :సనాతన ధర్మ ప్రబోధనా సమితి ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం గ్రామంలో ఉషా పద్మినీ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి శాంతి కళ్యాణం వేద పండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమము నిర్వహించారు.ఈ కళ్యాణములో పీటల పైన కూర్చున్న దంపతులు మల్లిసాల వాస్తవ్యులు పాలెపురెడ్డి సుబ్రహ్మణ్యం పార్వతీ దంపతులు. ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తోట సాయిబాబా మాట్లాడుతూ ప్రజలకు సూర్యతత్వాన్ని తెలియజేస్తూ తద్వారా ప్రజలను సూర్యోపాసనకు దగ్గర చేయాలనే సంకల్పంతో గ్రామ గ్రామాన సూర్యదేవుని శాంతి కళ్యాణం నిర్వహించుట జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చందం వెంకటేశ్వరరావు,కొప్పాక కమల, చెన్నంశెట్టి మహేష్,చాగంటి సత్యనారాయణ,పిల్లంగోరు పాపారావు,కొత్తపల్లి సత్యనారాయణ,కొప్పాక భాగ్యరాజు,సూరపరెడ్డి రమణ, గొల్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సిద్ధాంతాలు నచ్చే పార్టీలో చేరా

**పిఠాపురంలో పోటీ చేస్తే కుల రంగు పూయడం సమంజసం కాదు**

**అన్ని సామాజిక వర్గాల ప్రజలు పవన్ గెలిపించే లక్ష్యంగా పనిచేస్తారు**

**రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు బి. ఎన్. రాజు వెల్లడి**

**పిఠాపురం, మార్చి 21, ప్రభాతవార్త :**



జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు పార్టీ సిద్ధాంతాలు నచ్చే మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో చేరానని రాష్ట్ర మాలమహానాడు అధ్యక్షులు బి ఎన్ రాజు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఆయన కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బి.ఎన్. రాజు మాట్లాడుతూ పిఠాపురం నియోజవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యేగా పవన్ కళ్యాణ్ తానే స్వయంగా పోటీ చేయడంతో తనతో పాటుగా అనేకమంది జనసేన పార్టీలోకి చేరికలు ఎక్కువయ్యాయన్నారు. మంగళగిరిలో పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరి తిరిగి వచ్చిన అనంతరం పాత్రికేయ సమావేశం నిర్వహించడం తనకెంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. పిఠాపురంలో జనసేన లక్ష ఓట్లతో అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి మాల మహానాడు కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు జనసేన పార్టీకి దళితులు దూరంగా ఉన్నారన్న విషయంపై దుష్ప్రచారం జరుగుతుందని నూటికి నూరు శాతం తప్పన్నారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల విషయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా ద్రోహం చేసిందని ఎస్సీ ఎస్టీలకు న్యాయం జరగాలంటే జనసేన తోనే సాధ్యమని బి.యన్ రాజు అన్నారు. పిఠాపురంలో పోటీ చేస్తే జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అయినా పోటీ చేస్తుండడంతో కళ్యాణ్ కు కుల రంగు పూయడం సమంజసం కాదని మండిపడ్డారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు పవన్ గెలిపించే లక్ష్యంగా పనిచేస్తున్నారని జనసేన విజయదంక మోగించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాలమహాల నాయకులు పాల్గొన్నారు

# చోరీకి గురైన 30 లక్షల విలువచేసే 20 మోటార్ సైకిళ్ళు రికవరీ

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 21 (ప్రభాతవార్త):**

తూర్పు గోదావరి జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు సెంట్రల్ జోన్ డి.ఎస్.పి కె.విజయ్ పాల్ పర్యవేక్షణలో రాజమహేంద్రవర%శీ% 3వ పట్టణ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్. ప్రసన్న వీరయ్య గౌడ్ పలు మోటార్ సైకిళ్ల చోరీ కేసులలో నేరస్తులను పట్టుకొనుటకు ప్రత్యేక టీం ను ఎర్పాటు చేసి, నేరములు జరిగిన అతి తక్కువ రోజుల్లోనే ఈ టీం తూర్పుగోదావరి జిల్లాకు సంబంధించి 20 కేసులలో మోటార్ సైకిళ్లను రికవరీ చేయడం జరిగింది.

ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో -4,
ప్రకాష్ నగర్ పోలీసు స్టేషన్ పరిధి లో -3
మూడవ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో-13

మొత్తం 20 మోటార్ సైకిళ్లు. దొంగతనానికి పాల్పడిన నేరస్తులను గురువారం మధ్యవర్థుల సమక్షంలో రాజమహేంద్రవరం క్వారీ సెంటర్ వద్ద మోటార్ సైకిళ్లను, చోరి చేసిన నిందుతులను, చాకచక్యం గా పట్టుకొని వారివద్ద నుండి చోరికి గురి కాబడిన 20 మోటార్ సైకిళ్లను రికవరి చేసి ముద్దాయిలను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జగదీష్ మాట్లాడుతూ చట్టం తో సంఘర్షణ పడిన బాలురులను పాత కేసులలో, గతంలో అదుపులోకి తీసుకొని కోర్టు వద్ద ప్రవేశ పెట్టబడిన వారుగా గుర్తించడమైనదని, మోటార్ సైకిల్ దొంగతం నేరాలు చేసిన బాలురను కోర్ట్ నందు హాజరు పరుస్తామని తెలియజేసినారు. మోటార్ సైకిళ్ళ దొంగతనం కేసులలో నేరస్తులను చాకచక్యంగా పట్టుకొన్న ప్రత్యేక టీం యువిఎస్ నాగబాబు,పి.వెంకటేశ్వర్లు,బి.విజయ కుమార్,టివి సత్యన్నారాయణ ను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి, క్యాష్ రివార్డులు అందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ లా అండ్ ఆర్డర్ అనిల్ కుమార్, డి.ఎస్.పి సెంట్రల్ జోన్ కె. విజయ పాల్ , ఇన్స్పెక్టర్ త్రీ టౌన్ ఎస్. వీరయ్య గౌడ్, సబ్ ఇన్స్పెక్టర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.





# ఐఎస్ టిఎస్ లో సినీ సందడి

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 21 (ప్రభాతవార్త):**

ఐఎస్.టిఎస్ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ లో రామ క్రియేషన్స్ రమాకాంత్ రెడ్డి దర్శకత్వం లో కలియుగ పట్టణం లో అనే మూవీ ప్రమోషన్ కోసం హీరో విశ్వ కార్తికేయ ,హీరోయిన్ ఆయుష్ పటేల్ కాలేజ్ కి వచ్చి విద్యార్థులతో మూవీ కోసం మాట్లాడారు.హీరో విశ్వ కార్తికేయ మాట్లాడుతూ సినిమా కలియుగ పట్టణం లో ఏమి జరిగింది అనేది యాక్షన్ బ్యాక్ డ్రాప్ తో సినిమా సెంటిమెంట్ తో మిమ్మల్ని అందరినీ అలరిస్తుందని మంచి కామెడీ తో పాటు థ్రిల్లింగ్ తో మూవీ ఉంటుందని చెప్పి స్టూడెంట్స్ తో డాన్స్ చేసిఅలరించారు.హీరోయిన్ ఆయుష్ పటేల్ మాట్లాడుతూ మీరంతా థియేటర్ కి వెళ్లి సినిమా చూడాలని కోరారు.సినిమా మార్చి 29 న రిలీజ్ అవుతుందని సినిమా లో సాంగ్స్ స్టూడెంట్స్ తో డాన్స్ లు వేశారు.సెల్ఫీలు దిగారు.టీమ్ కి చైర్మన్ కే ఉపేందర్ రెడ్డి పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు.కార్యక్రమం లో ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ రావు,ఏఓ ఇక్బాల్ సిబ్బంది పాల్గొన్నారు.





# బలహీన వర్గాల అభ్యున్నతి టిడిపితోనే సాధ్యం

**తుని టిడిపి అభ్యర్థి దివ్య**

**రావికంపాడులో మీ ఇంటికి మీ దివ్య**

**తొండంగి/ శంకవరం మార్చి 21 ప్రభాతవార్త**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని తుని ఉమ్మడి అభ్యర్థి యనమల దివ్య పేర్కొన్నారు. తొండంగి మండలం రావికంపాడులో మండల టిడిపి అధ్యక్షుడు చొక్కా అప్పారావు అధ్యక్షతన జరిగిన మీ ఇంటికి మీ దివ్య కార్యక్రమాన్నికి విచ్చేసిన యనమల దివ్యకు టీడీపీ జనసేన శ్రేణులు ఘన స్వాగతం పలికారు.రవీంద్రనాథ్ చౌదరి ఆధ్వర్యంలో పలువురు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి ఉమ్మడి అభ్యర్థి యనమల దివ్య పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం బాబు ష్యూరిటి... భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్ని వర్గాల అభ్యున్నతికి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. టిడిపి జనసేన కార్యకర్తలతో ఇంటింటికి వెళ్లిన యనమల దివ్య కు మహిళలు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో యనమల నాగేశ్వరరావు యనమల కృష్ణ, యనమల రాజేష్, మోతుకూరి వెంకటేష్, చింతంనీడి అబ్బాయి, వేలగా వేంకట కృష్ణారావు,కుచ్చర్లపాటి అరవింద వర్మ,శిద్దా శ్రీరామచంద్రమూర్తి, వెల్నాటి పాపయ్య రాజు, తదితరులు పాల్గొన్నారు.



# రక్షిత తాగునీటి పథకం పనుల్ని పరిశీలించిన అధికారులు..

**అంబాజీపేట, మార్చి 21, ప్రభాతవార్త..**

మండలంలోని మాచవరం శివారు కామయ్యకోడులో నిర్మించిన రక్షిత మంచినీటి పథకం పనుల్ని క్వాలిటీ కంట్రోలు డీఈలు వెంకటేశ్వరరావు, ప్రభాత్ లు గురువారం పరిశీలించారు. పథకం నిర్మాణం, నాణ్యత,కొలతలు తదితర అంశాలపై ఆరా తీశారు. ప్రభుత్వ నింబధనల మేరకు నిర్మాణాలపై తనిఖీచేశారు. తనికీ నివేదికను ఈఎన్సీ కార్యాలయానికి అందజేస్తామని అధికారులు తెలిపారు.రూ.2.50 కోట్లుతో నిర్మించిన వాటర్ ట్యాంకులు, బెడ్లు, పైపు లైన్లు, వాటి పనితీరు తదితరఅంశాలను పరిశీలించారు. వీరి వెంట డీఈఈలు ఎ.పద్మనాభం, ఏఈలు సందీప్, రాజేష్, జేఈ చలమయ్య తదితరులు ఉన్నారు.



# ఘనంగా ముగిసిన భద్రతా వారోత్సవాలు

## కార్మికుల భద్రతకు మొదటి ప్రాధాన్యత

## ఎన్.ఏ.సి.ఎల్ ఈతకోట హెడ్ పార్వతీ కుమార్

**రావులపాలెం, మార్చి 21, (ప్రభాతవార్త) :**

కార్మికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ నాగార్జున అగ్రీ కెమ్ లిమిటెడ్ (ఎన్.ఏ.సి.ఎల్) ప్రమాద రహిత పరిశ్రమల్లో ఒకటిగా నిలిచిందని రావులపాలెం మండలం ఈతకోట ఎన్.ఏ.సి.ఎల్ ఫ్యాక్టరీ హెడ్ బి. పార్వతి కుమార్ అన్నారు. ఫ్యాక్టరీ వద్ద 53వ జాతీయ భద్రతా వారోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ఈ సందర్భంగా ప్లాంట్ హెడ్ (ఆపరేషన్స్) బి. పార్వతి కుమార్ ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. ఈ సభలో ఆయన మాట్లాడుతూ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికులు వ్యక్తిగత క్రమశిక్షణ భద్రతా చర్యలతో ఎన్.ఎ.సి.ఎల్ 10 మిలియన్ సేఫ్టీ మాన్ హౌర్స్ సాధించారని చెప్పారు. అలాగే భద్రత అనేది ఇంటి నుంచి మొదలు కావాలని ప్రమాదరహిత ఫ్యాక్టరీల్లో ఎన్.ఎ.సి.ఎల్ ఫ్యాక్టరీ ఒకటిగా నిలవడం సమిష్టి కృషికి నిదర్శనం అని సిబ్బందిని అభినందించారు. అనంతరం భద్రతపై ఈతకోట, గంటి, పలివెల పాఠశాలల విద్యార్థులకు, ఫ్యాక్టరీ సిబ్బందికి నిర్వహించిన క్విజ్, వ్యాసరచన, స్లోగన్స్ , సేఫ్టీ పోస్టర్స్, ఫైర్ డ్రిల్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్.పి.డి హెడ్ పి.శుభాకర్, మెటీరియల్ హెడ్ ఎస్.శ్రీనివాసరాజు, సేఫ్టీ ఆఫీసర్ పి.కోటీశ్వరరావు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




# బోటు ప్రమాద బాధితులను పరామర్శించిన నానాజీ

**కాకినాడ రూరల్,మార్చి 21(ప్రభాతవార్త):**

సముద్రం లో ఆకస్మికంగా సంభవించిన పెను తూఫాను వలన జరిగిన ప్రమాదం నుండి తప్పించుకున్న ఉప్పలంక మత్స్యకారుల కుటుంబాలను బిజెపి, టీడీపీ , జనసేనా పార్టీ ఉమ్మడి అభ్యర్థి పంతం నానాజీ పరామర్శించారు. బుధవారం సముద్రంలో ఏర్పడిన భారీ తుఫాన్ అలజడుల వల్ల కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం ఉప్పలంక గ్రామం, వేటకు వెళ్ళిన మత్స్యకారులు వారి వేట సామాగ్రి వలలు, బోట్ ఇంజన్లు సముద్రంలో కొట్టుకొని పోవడంతో బోటు మునిగిపోయి పెను ప్రమాదం లో చిక్కుకొన్నారు. కెరటాలు అలలను ఈదుకుంటూ ఒడ్డుకు క్షేమంగా చేరుకున్న మత్స్యకార కుటుంబాలను నానాజీ పరామర్శించి, తుఫాను సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# 23 మంది వాలంటీర్లు సస్పెన్షన్

**ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా బ్యూరో మార్చి 21 (ప్రభాతవార్త):**

రాజమండ్రి నగరపాలక సంస్థ పరిధిలో మార్గదర్శకాలు ఉల్లంఘించిన 23 మంది వాలంటీర్లపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు రాజమండ్రి అర్బన్ రిటర్నింగ్ అధికారి,మున్సిపల్ కమిషనర్ కె. దినేష్ కుమార్ ఆదేశాలు జారీ చేశారు. అధికారులు, ఉద్యోగులు కచ్చితంగా ఎన్నికల నియమావళిని అనుసరించాలని తెలిపారు.స్థానిక 44వ వార్డు పరిధిలోని సచివాలయం 76, 77లకు చెందిన వాలంటీర్లు సస్పెన్షన్ కు గురయ్యారని తెలిపారు.

# ఎడముఖం పెడముఖం

## ఎంపీ కుటుంబం లో రచ్చరచ్చ

**అమలాపురం,మార్చి21,ప్రభాతవార్త**

రాజకీయాలు ఓ ప్రజా ప్రతినిధి కుటుంబంలో రచ్చచేస్తున్నాయి.ఆ భార్యాభర్తలు ఇప్పుడు చెరొక దారిన నడుస్తున్నారు. నియోజకవర్గం లో అందరికీ తానే పెద్దదిక్కుగాఉండే ఎంపీ అనురాధ, భర్త టిఎస్ఎన్ మూర్తి లు ఎడమొఖం గా ఉన్నారు. గత కొంతకాలంగా అంతర్గతంగా ఉన్న భార్య భర్తల మధ్య విభేదాలు సోషల్ మీడియా లో రచ్చకెక్కడం తో అధికార వైసిపిని కుదిపేస్తుంది. గత ఎన్నికల్లో అంతా తానే నడిపిన రిటైర్డ్ ఐఆర్ఎస్ అదికారి టి ఎస్ ఎన్ మూర్తి తో భార్య ఎంపీ అనూరాధ కు పొసగడం లేదు. ఏకపక్షంగా అనూరాధ వ్యవహ రిస్తున్నారంటూ తలెత్తిన అభిప్రాయ భేధాలతో గత కొంత కాలంగా ఎడమొఖం పెడముఖం గా వుంటున్నారు. స్వగ్రామం వచ్చినా భార్య అనూరాధ వుంటున్న ఇంటివైపు మూర్తి కనీసం కన్నెత్తి చూడని పరిస్థితి. పదవి పేరుతో వచ్చిన కొందరు దూతలు ఇరువురి మధ్య పోగ పెట్టడంతో చెరొ రైలు పట్టా లెక్కారు. ఇదే విషయం అధిష్టానం దృష్టికి నివేదికలు గతంలోనే వెళ్లడంతో ఎన్నికలు సమీపిస్తున్నందున అప్పట్లోనే భార్యాభర్తలను కలిసి రావలసిందిగా జగనన్న స్వయంగా చెప్పినప్పటికీ అమలు జరగక పోవడంతో చివరకు సీటుపైనే ప్రభావం పడింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ముగ్గురు ఎంపీలు ఉండగా కాకినాడ ఎంపీ వంగా గీతను పిఠాపురం కు, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ ను రాజమండ్రి సిటీకి అసెంబ్లీ అభ్యర్థులుగా వైసిపి బర్లోదింపింది. అయితే ఇకమిగిలిన అమలాపురం ఎంపీకి అధిష్టానం జలక్ ఇచ్చింది.అసెంబ్లీ సీటు కోసం ఎంపీ చింతా చేసిన ప్రయత్నాలు ఫలించకపోగా గత ఎన్నికల్లో టీం వర్క్ చేసిన మూర్తి బృందం ఎంపీకి దూరంగా ఉండడం,కనీసం సొంత టీం లేకపోగా ఏమాత్రం వర్గాన్ని కూడగట్టుకోలేని పరిస్థితులను అధిష్టానం ఆరాతీసినట్లు సమాచారం. పార్లమెంటరీ నియోజవర్గ స్థాయిలో ఏ అసెంబ్లీ సెగ్మెంట్లో సొంత వర్గాన్ని కూడగట్టలేని పరిస్థితి లో స్వగ్రామం మొగళ్ళమూరు స్థాయికి పరిమితం అయ్యారన్న ఆరోపణలు అధిష్టానం వద్ద నివేదికలో అందడంతో అనురాధకు ఎన్నికల్లో టిక్కెట్ పై మొండి చేయి చూపినట్లు తెలుస్తోంది. ఒక దశలో భర్త టీఎస్ మూర్తి అభ్యర్థిత్వంపై అధిష్టానం పరిశీలించినట్లు సమాచారం. అయితే ఆయనకు టిక్కెట్ పై ఎంపీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో ఎంపీ భర్త మూర్తి బిజెపి అధిష్టానం దృష్టిలో పడినట్లు సమాచారం .పలు ప్రాంతాల్లో బలమైన అనుచరులు గలిగిన ఆయన నేత గా వున్నారు.గత రెండు ఎన్నికల్లో కీలక బాధ్యతలు నిర్వహించి ఉన్నత ఉద్యోగిగా మన్నలను పొందిన ఆయన సేవలను బిజెపి వినియోగించు కునేందుకు యోచిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఎంపీ అనూరాధ వైసీపీ లో నుండగా మూర్తి బిజెపి గూటికి చేరారు.






# సచివాలయంలో పడకగదిగా మార్చిన సర్పంచ్ గది

**రౌతులపూడి, మార్చి 21 ( ప్రభాతవార్త ):**

మండలంలోని శృంగవరం గ్రామ సచివాలయంలో మొదటి అంతస్తులో ఉన్న సర్పంచ్ గదిని పడకగదిగా సచివాలయ ఉద్యోగులు ఏర్పరచుకున్నారు. పరుపు, దుప్పటి పరిసి ఉన్న దృశ్యం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సర్పంచ్ గదిలో ఉండాల్సిన ఫర్నిచర్ ఏమీ లేవు. సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు ఇద్దరూ, ముగ్గురు మాత్రమే విధుల్లో ఉంటూ మిగిలినవారు విధులు ఎక్కడ నిర్వహిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంటుంది. సచివాలయ ఉద్యోగులు కొంతమంది విధి నిర్వహణ సమయంలోను పడకగదిగా మార్చిన సర్పంచ్ గదిలో సేదతీరుతున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎన్నికల సమయంలోనైనా సచివాలయ ఉద్యోగుల విధినిర్వహణపై ఉన్నతాధికారుల స్పందించాలని పలువురు బహిరంగంగా వెల్లడిస్తున్నారు. ఉద్యోగులకు ఇచ్చిన నేమ్ బోర్డ్, ఉద్యోగులు ఐడెంటిటీ, ఏకరూప దుస్తులు ధరించని ఉద్యోగులు ఉంటున్నారు. వారిని సచివాలయ ఉద్యోగులా, వాలంటీర్లుగా గుర్తించాలో తెలియని పరిస్థితి ఉంటుంది.



# మత్స్యకారులకు అండగా వైసిపి ప్రభుత్వం

## : జడ్పిటిసి కిట్టు ఆధ్వర్యంలో

## భారీగా వైసిపిలో చేరికలు

**కాకినాడ రూరల్, మార్చి 21(ప్రభాతవార్త)**

సముద్ర తీర ప్రాంతంలో మత్స్యకారులకు కుటుంబాలకు వైసీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కురసాల కన్నబాబు అన్నారు. వలసపాకల గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే కురసాల కన్నబాబు సమక్షంలో జడ్పిటిసి సభ్యులు నురుకుర్తి రామకృష్ణ ఆధ్వర్యంలో సుమారు 100 మంది వైసీపీ పార్టీలో చేరారు. అందరికీ ఎమ్మెల్యే కన్నబాబు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను చూసి ఆకర్షితులై పార్టీలోకి రావడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం పెద్దలు, సభ్యులు బొడ్డు దుర్గా, పంతాడి సూరిబాబు, వీరమని, నవాబు, సత్తిబాబు, కర్రి కామేశ్వరి, బొడ్డు శ్రీను, రేపు జోషి, మల్లాడి దుర్గా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఓటుతో భవిష్యత్తు నిర్దేశితం...

## డిఆర్వో వెంకటేశ్వర్లు

**అమలాపురం,మార్చి 21, ప్రభాతవార్త.**

ఓటుతో దేశ భవిష్యత్తు నిర్దేశిత%శీ% అవుతుం దని దేశ భవిష్యత్ను మార్చేది ఓటేనని జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం స్థానిక జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యం లో క్రమబద్ధమైన ఓటరు విద్య ప్రజాస్వామ్య%శీ% లో ఓటర్ల భాగ స్వామ్యం (స్వీప్) అంశంపై అవగాహన కల్పనకై ఓటుకు ప్రాధాన్యతను చాటి చెప్పే రీతిలో రూపొందించిన రంగోలి కార్యక్రమాన్ని నిర్వహించి ఓటర్లను చైతన్యపరిచారు. ఈ సందర్భంగా ఓటే ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆయుధమని ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించు కోవా లంటూ డ్వాక్రా సంఘాల మహిళలు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడు తూ ప్రజాస్వామ్యానికి ఓటు పునాది అని తెలిపారు. దేశంలో నివసించే 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ఓటు హక్కును కల్పించిందని చెప్పారు. అర్హులైన వారు తమ ఓటును నమోదు చేయించుకుని వినియోగించు కోవాలన్నారు. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణంలో అందరూ ఓటు వేయాలన్నారు. మద్య%శీ%, డబ్బు, బహుమతులు వంటి ప్రలోభాలకు గురి కావద్దని సూచించారు. భారత పౌరులుగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు పై అవగాహన కలిగి ఉండాలని తద్వారా ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవాలని జిల్లా వ్యాప్తంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతో%శీ%దన్నారు. మహిళలు యువత ఓటు హక్కు పట్ల అవగాహన కలిగి బాధ్యతా యుతంగా వ్యవహరించి తమ ఓటు యొక్క విలువను తెలుసుకొని సద్వినియోగ పర్చు కోవాలన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు ప్రధాన ఆయుధమని అటువంటి ఓటు హక్కును బాధ్యతా యుతంగా నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ వి ఎం మిషను ద్వారా ఓటు వేసే విధానంపై పోలింగ్ కేంద్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగు తో%శీ%దన్నారు. యువత ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించాలని, ప్రతి ఒక్కరికి ఓటు చాలా ముఖ్యమైనదని ఓటు ద్వారానే సమాజానికి మంచి చేసే ప్రజాప్రతినిధులను అందించే అవకాశం ఉందన్నారు.యువత లో అనంతమైనశక్తి దాగి ఉంటుందని, దాన్ని ఆలోచించుకోగలిగే శక్తి యువతలో ఉందని, ఒక్క ఓటుతో ఫలితాలు మారిపోతుందని అందుకే ఓటు హక్కును ప్రతిఒక్కరూ ఉపయోగించు కోవాలన్నారు.ఏ అభ్యర్థి నచ్చని తరుణంలో నోటా అనే ఆప్షన్ మన నిరసన తెలియజేయాలని అంతే తప్ప వదిలెయ్య కూడదన్నారు. నేటి జనాభాలో యువత ఎక్కువగా ఉన్నారని యువత ఓటును ఉప యోగించి నిస్వార్థంతో పనిచేసే లక్షణాలు గల అభివృద్ధికి పట్టంకట్టే నాయకులను ఎన్నుకోవాలన్నారు.ఓటు హక్కు అవగాహన సదస్సులో పలు అంశాలపై వివరణ తెలియజేస్తూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కు విలువను తెలుసుకోవాలని ఓటు ద్వారానే అభివృద్ధిని కాంక్షించే నాయకులను ఎన్నుకోవడం తద్వారా మన దేశం రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు వి శివశంకర్ ప్రసాద్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పథక సంచాలకులు ఎస్ మధుసూదన్, జిల్లా మహిళా శిశు సంక్షేమ అభివృద్ధి అధికారిని ఎం ఝాన్సీ రాణి,సర్వ శిక్ష అభియాన్ ఏపీసీ మధు సూదన రావు, డ్వాక్రా మెప్మా మహిళలు పాల్గొన్నారు.




# బివిసి కళాశాలలో ముగిసిన బిపిఎల్ క్రికెట్ పోటీలు.

**అమలాపురంరూరల్ ప్రభాతవార్త మర్చి 21**

అమలాపురం మండలం భట్లపాలెం బివిసి ఇంజనీరింగ్ కళాశాలలో బివిసి ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి.ఈ టోర్నమెంట్ లో కళాశాలలో 8 జట్లు పాల్గొన్నాయి.మెకానికల్,ఈసిఈ జట్లు ఫైనల్ కి చేరుకున్నాయి.బుదవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో ఈసిఈ జట్టుపైన మెకానికల్ జట్టు విజయం సాధించి%శీ%దని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ తెలిపారు.15 రోజుల పాటు ఈ పోటీలు నిర్వహించామని అన్నారు.ఈ ఫైనల్ మ్యాచ్ కి ముఖ్య అతిథిగా కళాశాల చైర్మన్ బోనం కృష్ణ సతీష్ పాల్గొన్నారు.ఆయన టాస్ వేసి మ్యాచ్ ని ప్రారంభించారు.ఇరుజట్లు క్రీడా స్ఫూర్తితో ఆడాలని ఆయన కోరారు. ఈ టోర్నమెంట్ అంపైర్ లుగా యు.విక్రమ్,జే సురేష్ లు వ్యవహరించారు.కార్యక్రమంలో కళాశాల స్పోర్ట్ అండ్ గేమ్స్ కమిటీ సభ్యులు,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వి జి రామారావు,కళాశాల ఏఓ జక్కం వెంకట కృష్ణారావు,కళాశాల వివిధ విభాగాల అధిపతులు అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్స్ కె. రవిసుదీర్,మురళీకృష్ణ,రవణం మాధవి పాల్గొన్నారు.



# ముమ్మిడివరంలో టీడీపీ లోకి భారీగా చేరికలు

## ఆహ్వానించిన పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ , ఎమ్మెల్యే అభ్యర్థి బుచ్చిబాబు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 21 ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలకు ముందే ముమ్మిడివరం నియోజకవర్గంలో వైసీపీ ఖాతా ఖాళీ అవుతోందని తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంటు ఇన్చార్జ్ హరీష్ బాలయోగి అన్నారు. టీడీపీ–జనసేన–బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు అధ్యక్షతన పట్టణంలోని తాడి నర్సింహారావు నివాసంలో గురువారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లవారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ కుటుంబాలు మూకుమ్మడిగా టీడీపీలో చేరాయి. వారందరికీ కండువాలు వేసిన హరీష్ బాలయోగి.. సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ... వైసీపీ ప్రజా వ్యతిరేక పాలనకు చేరికలే నిదర్శనమని తెలిపారు. టీడీపీలో చేరిన వారంతా సీనియర్ నాయకుల సమన్వయంతో పని చేయాలని సూచించారు. పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయనున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై గడగడపకు వెళ్లి, ప్రచారం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సృజనాత్మక సాహిత్యంలో కీర్తి పురస్కారం అందుకున్న దాట్ల..

**యానాం మార్చి 21, ప్రభాత వార్త:**

యానాం నియోజకవర్గం యానాంకు చెందిన ప్రముఖకవి, కథకుడు దాట్ల దేవదానంరాజుకు హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాన్ని అందుకున్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ లోని తెలుగు విశ్వవిద్యాలయంలో జరిగిన సభలో సృజనాత్మక సాహిత్యంలో" దాట్ల "కు ఈ కీర్తి పురస్కారాన్ని ప్రదానం చేశారు. సభలో విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ఆచార్య టి.కిషన్ రావు, మెట్రో రైల్ ఎం.డి. ఎన్.వి.ఎస్.రెడ్డి, రిజిస్ట్రార్ భట్టు లు పురస్కారాన్ని అందించి,దుశ్శాలవాతో సత్కరించారు. అనంతరం సభలో దాట్ల ప్రసంగించారు. ఈ సందర్భంగా దాట్లకు ప్రముఖకవి శిఖామణి, కవులు ముమ్మిడి చిన్నారి, పొనుగుమట్ల అశోక్ కుమార్ తదితరులు అభినందనలు తెలిపారు




# రోడ్డు నిర్మించండి మహాప్రభో

## ఈతకోట నెక్కంటి కాలనీ వాసులు ఆందోళన

**రావులపాలెం, మార్చి 21 (ప్రభాతవార్త) :**

నెక్కంటి కాలనీ ఏర్పడిన నాటినుండి నేటివరకు సరైన రోడ్డుమార్గం లేక అవస్థలు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సుమారు రెండు వందల నివాసగృహాలకు పైగా ఉన్న కాలనికి ఎన్నికల వేళ రాజకీయ నాయకులు వచ్చి హామీలిచ్చి వెళ్లడం తప్ప ఆదుకునే నాధుడే కరువయ్యాడని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం పడితే ఇక అంతే సంగతులు, డ్రైనేజి సౌకర్యం లేదు, రోడ్డు మార్గం లేదు పాఠశాలకు వెళ్లే విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరం గా ఉంటుందని అన్నారు. విద్యార్థులు, స్థానికులు తరచు రోడ్డుపై ప్రమాదాలకు గురికావడంతో నిస్సహాయ స్థితిలో రోడ్డుపై బైఠాయించి తమ కాలనికి రోడ్లు, డ్రైనేజి వంటి మౌళిక సదుపాయాలు కల్పించి తమను అదుకోవాలంటూ నిరసన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న రావులపాలెం టౌన్ సీఐ.సిహెచ్ ఆంజనేయులు, ఇంఛార్జి కార్యదర్శి బి.వి.వి.యస్. ఎన్. మూర్తి నెక్కంటి కాలనీకి చేరుకుని స్థానికులతో మాట్లాడారు ఈ సంధర్భంగా అధ్వాన్నంగా ఉన్న కాలనీ రోడ్డును తాత్కాలిక మరమ్మత్తులైనా చేపట్టాలని స్థానికులు వేడుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించేందుకు కృషిచేస్తామని నిరసన విరమించి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అధికారులకు సహకరించాలని కోరారు.





# సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే వైసీపీకి ఓటు వేయాలి- తోట రాంజీ

**గోకవరం మార్చి 21 ప్రభాత వార్త**

గోకవరం.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే వైఎస్సార్సీపీకి ఓటు వేసి జగన్ ను ముఖ్యమంత్రి చేయాలని వైసిపి యువజన నాయకుడు తోట రాంజీ అన్నారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమాల భాగంగా గురువారం సాయంత్రం రంప ఎర్రంపాలెం గ్రామంలో తోటరాంజీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎవరు అంద చేయనటువంటి వివిధ రకాల సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నానన్నారు .ఈ సంక్షేమ పథకాలు కొనసాగాలి అంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని గెలిపించి తోట నరసింహాన్ని ఎమ్మెల్యేగా చేయడంతో పాటు జగన్ ను ముఖ్యమంత్రి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వైసిపి నాయకులు సుంకర వీరబాబు పలువురి వైసిపి మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ రాష్ట్ర ఎస్సీ సెల్ కో- ఆర్డినేటర్ గా నీతిపూడి.

**మామిడికుదురు.మార్చి 21 ప్రభాతవార్త.**

మామిడికుదురు మండలం నగరం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు నీతిపూడి బాల సత్యనారాయణ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ గా అధిష్టానం నియమించింది. బాల సత్యనారాయణ గతంలో మామిడికుదురు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గా పనిచేసారు.ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే , పీసీసీ అధ్యక్షురాలు షర్మిళ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్,డీసీసీ అధ్యక్షులు కామనప్రభాకర్ లకు నీతిపూడి కృతజ్ఞతలు తెలిపారు. కొత్తూరు శ్రీను, మహమ్మద్ ఆరిఫ్, మాచవరపు శివన్నారాయణ,వడ్డే నాగేశ్వరరావు,ఒంటెద్దు బాబి, వాకపల్లి రాంబాబు, అప్పన శ్రీరామకృష్ణ,గెద్దం వెంకటేశ్వరరావు, నల్లి వెంకటరమణ,చిట్టాల జోగేశ్వరరావు,ములపర్తి మోహనరావు,శర్మ,సరోజిని దేవి, వానరాసి దుర్గారావు తదితరులు బాల సత్యనారాయణ ను అభినందించారు.



# ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభం

**మామిడికుదురు.మార్చి 21 ప్రభాతవార్త.**

డా.బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు

అంజు ఇంటర్నేషనల్ ఐ కేర్ ఫౌండేషన్,కాకినాడ. విజన్ ఫర్ అల్ – స్విట్జర్లాండ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో, విజన్ ఫర్ అల్ –స్విట్జర్లాండ్ వారి సహకారంతో స్థానిక అంజు కంటి ఆసుపత్రిలో నిరుపేదలైన వారికి ఉచితంగా కంటి లోపల అద్దం వేసే పద్దతిలో కంటి శుక్లమ్ కేటరాక్ట్ (పువ్వు) ఆపరేషన్లు గురువారం నుండి ప్రారంభించారు.వృద్ధాప్యం లో వచ్చే లెన్స్ మార్పు వల్ల శుక్లమ్ వస్తుందని ఆపరేషన్ చేసి లెన్స్ అమర్చడం ద్వారా సరిచెయ్య వచ్చని డా.తేజ తెలిపారు.డా. ఆంద్రే మెరమండ్ మాట్లాడుతూ సంవత్సరానికి 1000 నుండి1500 ఆపరేషన్లు విజన్ ఫర్ అల్ – స్విట్జర్లాండ్ తరపున ఉచితంగా చేస్తామన్నారు.కేటరాక్ట్ ఆపరేషన్ చేయించుకొనువారు స్థానిక అంజు కంటి ఆసుపత్రి నందు సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో వైద్యులు డా.సత్యనారాయణ స్వామి, డా.విజయలక్ష్మి,డా.లత,డా.రూహి ,మేనేజర్ స్వామి వందనం, భరత్,సూర్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# 23 నుంచి దొడ్డి గంగమ్మ తల్లి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవాలు

**యానం మార్చి 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాం బైపాస్ రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన దొడ్డి గంగమ్మ తల్లి ఆలయం వద్ద ఈనెల 23 నుంచి 25 వరకు శిలా విగ్రహ, ఆలయ శిఖర ప్రతిష్టా మహోత్సవాలు ఘనంగా జరగనున్నాయి. ఈ సందర్భంగా 23, 24 తేదీలలో ఆలయం వద్ద పలు పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. 25 న అమ్మవారి శిలా విగ్రహ ప్రతిష్ట, అలాగే ఆలయ శిఖర ప్రతిష్టా మహోత్సవం, భారీ అన్న సమారాధన జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్తలు కోన వివి రామచంద్రరావు, కోన సూరిబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు వేగంగా చేస్తున్నారు.బ్రహ్మశ్రీ అల్లవరుపు సుబ్రహ్మణ్య దీక్షతావధాని పూజా కార్యక్రమాలు జరగనున్నాయి. కోన సూర్యనారాయణ, కోన వీరవెంకట రామచంద్రరావు, కోన సూరిబాబు దంపతులచే అమ్మవారి విగ్రహ ప్రతిష్ట, ఆలయశిఖర ప్రతిష్ట జరగనుంది.భక్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని కమిటీ ప్రతినిధులు కోరారు.



# నేతల తో రాపాక భేటీలు

**అమలాపురం,మార్చి21,ప్రభాతవార్త**

రాజోలు ఎంఎల్ఏ రాపాక వర ప్రసాద రావు అమలాపురం ఎంపీ చింతా అనురాధతో బేటీ అయ్యారు.ఎంపీ కేంప్ కార్యాలయం లో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.అమలాపురం పార్లమెంట్ నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి గా రాపాక ని వైసీపీ అదిష్టానం ఎంపిక చేసిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఆయన పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ని నేతలను కలిసి వారి మద్దతు ను కోరుతున్నారు.వైసీపీ అభ్యర్థు లు రాజోలు నియోజకవర్గ అభ్యర్థి గొల్లపల్లి సూర్య రావుని,కొత్తపేట ఎంఎల్ఏ,అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డి ని, రామచంద్రపురం లో రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ ని అభ్యర్థి పిల్లి సూర్యప్రకాష్ ను,మమ్మిడివరం ఎంఎల్ఏ పొన్నాడ సతీష్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం కోసం తనకు మద్దతు ఇవ్వాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. వారితో పాటు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




# పలువురిని పరామర్శించిన మాజీ సొసైటీ అధ్యక్షులు పరిమిబాబు.

**గండేపల్లి మార్చి 21 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం ఎన్ టి రాజాపురం గ్రామంలో ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందిన వారి కుటుంబ సభ్యులను గురువారం మాజీ సొసైటీ అధ్యక్షులు,టిడిపి సీనియర్ నాయకులు పరిమి బాబు పరామర్శించారు. ఇటీవల గండేపల్లి జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో లక్ష్మి కుమారి మృతి చెందడంతో ఆమె భర్త కృష్ణ ను,రాజానగరం మండలం గానుగూడెం వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందిన పిల్లి లోవకుమారి భర్త దుర్గారావును, అనారోగ్యంతో మృతి చెందిన పిల్లి అప్పారావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు.వీరి వెంట బిక్కిన బూసి బాబు తదితరులు ఉన్నారు.



# నటనా రంగంలో బాలనటి ప్రణవికి బంగారు నంది పురస్కారం

**కాకినాడ రూరల్,మార్చి 21(ప్రభాతవార్త):**




వ్యూహం– ప్రతి వ్యూహం సినిమాలో బాలనటి గా ప్రతిభ కనబరిచిన పలివెల ప్రణవి కి బంగారు నంది పురస్కారం దక్కింది. చిన్నప్పటి నుంచి టివిల్లో వచ్చే సీరియల్స్, సినిమాలలో చిన్న పిల్లలు నటించే విధానం చూసి తాను కూడా ఎప్పటికైనా నటించాలని అనుకుంది. తనకు తానే అభినయం చేస్తూ కుటుంబ సభ్యులను అలరించింది పలివెల శ్రీ ప్రణవి. పెద్దాపురం మండల దివిలి లిఖిత స్కూల్లో 8వ తరగతి చదువుతూ.. తాను చదివే పాఠశాలలో, గ్రామాల్లో పండుగల్లో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని తన నృత్యం, నటనా చాతుర్యంతో బహుమతులును గెలుచుకుని బాల నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఎప్పటికైనా సినిమాల్లో తనకంటూ ఓ స్తానం కల్పించుకోవాలన్న తపన తన మేనమామ సర్పవరం ల్కైన్‌మేన్‌గా పనిచేస్తున్న సత్యనారాయణ ద్వారా డైరెక్టర్ వైఎస్ఆర్ చౌదరికి పరిచయం కావడంతో వ్యూహం.. ప్రతి వ్యూహం సినిమాల్లో బాల నటిగా అవకాశం వచ్చింది. ఈ నెల హైదరాబాద్‌లో బిల్లా ఆడిటోరియంలో జరిగిన శ్రీ విఘ్నేశ్వరా ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణా ఆర్ట్స్ కల్చరల్ అవార్డ్స్ ప్రధానోత్సవంలో బంగారు నంది అవార్డును కైవసం చేసుకుని మన ఫిలిం చాంబర్ చైర్మన్ జె.ఎన్.రాజేంద్ర, వ్యూహం ప్రతి వ్యూహం సినిమా హీరో కార్తికేయ, హీరోయిన్ దీపికల చేతుల మీదుగా అందుకుంది శ్రీప్రణవి. రైతు కుంటుంబానికి చెందిన పలివెల సుబ్రమ్హణ్యం, వరలక్ష్మి దంపతుల కుమార్తె శ్రీప్రణవి నటనలో రాణిస్తున్నందుకు తాత ఒబిలిశెట్టి నాగేశ్వరరావు, మేనమామ సత్యనారాయణ, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు .

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# ఘనంగా నారా దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలు

## : రూరల్ టిడిపి కో కో ఆర్డినేటర్

## కటకంశెట్టి బాబీ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**కాకినాడ రూరల్, మార్చి 21(ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మనవడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బ్రహ్మాన్ని దంపతుల కుమారుడు నారా దేవాన్ష్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. రూరల్ నియోజకవర్గ కో కో ఆర్డినేటర్ కటకం శెట్టి వెంకట ప్రభాకర్ ఆధ్వర్యంలో కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పెద లకు అన్నదానం కార్యక్రమం చేపట్టారు. నారా దేవాన్ష్ భవిస్యత్ లో ఉన్నత చదువులు చదువుకొని తాతాకు మనవడిగా ప్రజా సేవ చేయాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కరప మండల అధ్యక్షులు దేవు వెంకన్న, మాజి జెడ్పీ కో ఆప్షన్ సభ్యులు మట్టా ప్రకాష్ గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు కొల్ల బత్తుల అప్పారావు, బచ్చల కామేష్, మహిళా అధ్యక్షురాలు కోన వెంకట్ లక్ష్మి, రొంగల రవి, మడ్డు శ్రీను, సత్తిబాబు, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# వాటర్ కూలర్ బహుకరించిన ప్రముఖ టీవీ యాంకర్ సుమ కనకాల

**యానం మార్చ్ 21, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం ప్రముఖ టీవీ యాంకర్ సుమ కనకాల పుట్టినరోజు సందర్భంగా కనకాలపేటలోని కోన వెంకటరాజు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు వాటర్ కూలర్ ని బహుకరించారు. సుమ కనకాల,రాజీవ్ కనకాల బిజీ షెడ్యూల్ కారణంగా వాళ్ల వ్యక్తిగత సిబ్బంది వచ్చి అందజేశారు. 80 లీటర్ల 40000 వేలరూపాయల కూలర్ ని పాఠశాలకు బహుకరించినందుకు ప్రధానోపాధ్యాయిని ఎస్. ఏ. పి. లక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపి సుమ కనకాలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.





# టిడిపి జనసేన బిజెపి నేతలతో ఆత్మీయ కలయిక

## -ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ

**గండేపల్లి మార్చి 21(ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి జ్యోతుల నెహ్రూ కు మద్దతు తెలియజేసి గ్రామగ్రామానా బ్రహ్మరథంపట్టారు. రాబోయే ఎన్నికల్లో కలిసి పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటాం అని గండేపల్లి మండల జనసైనికులు ముక్తకంఠంతో నినదించారు. మండలంలో టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులతో ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసి గ్రామాల్లో పర్యటించారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు, సింగలూరి రామ్ దీపు, అల్లం శ్రీను, కుంచే కోటి, ఆకుల శ్రీను, నాయకంపల్లి దీపు, నాలం వెంకన్న, మురారి సుబ్రహ్మణ్యం, రామకుర్తి నరసింహం, బలిరెడ్డి గణేష్, పితాని వీరబాబు, గొల్లవిల్లి శ్రీను, రామిరెడ్డి, సద్గురుమూర్తి, పల్లా ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఆత్మీయ కలయిక సమావేశం నిర్వహించారు. మండలంలోని సూరంపాలెం, నాయకంపల్లి, యల్లమిల్లి, గండేపల్లి, మల్లేపల్లి, మురారి, రామయ్య పాలెం, సింగరంపాలెం, సుబ్బయమ్మపేట, తాళ్లూరు, నీలాద్రి రావు పేట గ్రామాల్లో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు ఆత్మీయ కలయిక నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ కూటమిలో ఉమ్మడి అభ్యర్థిగా నన్ను ప్రకటించడం జరిగిందని మీ అందరి సహకారంతో ఈ ఎన్నికల్లో నన్ను గెలిపించి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీని, ముఖ్యమంత్రిగా చంద్రబాబుని,పవన్ కళ్యాణ్ ని గెలిపించుకోవాలన్నారుదేశ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్తు మన చేతుల్లోనే ఉందని టిడిపి నాయకులకు, కార్యకర్త కు ఎంత ప్రాధాన్యత ఇస్తానో జనసేన బిజెపి కార్యకర్తలకు నాయకులకు అదే ప్రాధాన్యత ఇస్తానని అందరూ కలిసి వైసిపి రాక్షస ప్రభుత్వాన్ని పారద్రోలుదామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు,పరిమి బాబు, కుంచే రాజా, కందుల చిట్టిబాబు, కోర్పు సాయితేజ,జాస్తి వసంత్, అడబాల భాస్కరరావు, అడబాల రామాంజనేయులు, పోసిన బాబురావు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ సమస్యలు పరిష్కారాన్ని కృషి

## సి జి ఆర్ ఎఫ్ అధ్యక్షులు బి. సత్యనారాయణ

**పిఠాపురం, మార్చి 21, ప్రభాతవార్త :**

విద్యుత్ వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నట్లు కన్స్యూమర్స్ గ్రీవెన్స్ రీడ్రసెల్ ఫారం అధ్యక్షుడు డాక్టర్ బి సత్యనారాయణ తెలిపారు. పిఠాపురం లోని విద్యుత్ కార్యాలయంలో సమస్యల పరిష్కార న్యాయవేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ విద్యుత్ పంపిణీ సంస్థ అందిస్తున్న సేవలలో ప్రతి ఒక్క దానికి నిర్ణీత కాల పరిమితిని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి అమలు చేస్తుందన్నారు. అందుకు విరుద్ధంగా విద్యుత్ శాఖ సిబ్బంది వ్యవహరిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. విద్యుత్ వినియోగదారులు తమ సమస్యలను న్యాయస్థానం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చు అన్నారు. అదేవిధంగా ఇబ్బందులను తెలిపేందుకు టోల్ ఫ్రీ నెంబర్ 1912కి కాల్ చేసి సమర్పించవచ్చని, ఆన్లైన్లో కూడా వినతులు స్వీకరిస్తామన్నారు. ఇప్పటి వరకు 7868 కేసులుగాను 7757 పరిష్కరించగా 111 పెండింగ్లో ఉన్నట్లు చెప్పారు. ప్రతి నెల ఒక ప్రాంతంలో న్యాయస్థానం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఎం శ్రీనివాసు సురేంద్ర కుమారు విద్యుత్ శాఖ ఏడి ఆర్. శ్రీనివాసు, ఏఈలు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పార్టీ మార్పు వార్తలు అవాస్తవం...

## జనసేన ఇన్ ఛార్జ్ రాజబాబు

**అమలాపురం,మార్చి21,ప్రభాతవార్త**

నన్ను ఎదుర్కోలేక ప్రత్యర్థులు నామీద కుట్ర చేస్తున్నారని అమలాపురం జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జి శెట్టిబత్తుల రాజబాబు పేర్కొన్నారు.మీడియా సమావేశంలో సోషల్ మీడియాలో వచ్చిన వార్తలు ను తీవ్రంగా ఆయన ఖండించారు.ఎట్టిపరిస్థితుల్లోనూ అమలాపురం లో జనసేన జండా వేగరవేస్తామనిపార్టీఅధినేత పవన్ కళ్యాణ్ మాట ఇచ్చారన్నారు.ఈ నియోజకవర్గం లో జనసేన జండా వేగరవేస్తామని జన సైనికులు ఎవరు అధైర్య పడొద్దొన్నారు.తాను వైసిపి ముఖ్యనేత మిథున్ రెడ్డి ని కలిసినట్లుగా వచ్చిన వార్తలో నిజం లేదన్నారు.తాను ఫైనాన్స్ కోసం వేరే వ్యక్తిని కలిశాను,నేను వెళ్ళిన వ్యక్తి ఇల్లు ఎవరిదో కూడా నాకు తెలియదు అక్కడ వైస్సార్సీపీ నాయకులు కొంత మంది ఉండటంతో నేను వెంటనే వచ్చేశానని ఆయన వివరించారు.రాజబాబుకి సీటు ఇస్తే గెలుస్తాడు అని నామీద లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని,రాజకీయం హుందా గా చేయాలి గాని లేని పోని ఆరోపణలు మంచిది కాదన్నారు.జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, ఎవరు ఆధర్య పడొద్దు, పవన్ కళ్యాణ్ కచ్చితంగా మనకు న్యాయం చేస్తారని అమలాపురం లో జనసేన జెండాను ఎగరవేస్తాం అంటూ మీడియాకి వెల్లడించారు. ఇందులో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## శంఖవరంలో విస్తృత పర్యటన చేసిన టిడిపి నేత పర్వత సురేష్

**శంఖవరం మార్చి 21 ప్రభాతవార్త**



మండల కేంద్రం శంఖవరంలో ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ బుధవారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక అంబేద్కర్ నగర్, వైష్ణవమాన్యం కాలనీల్లో పర్యటించిన సురేష్ ప్రత్తిపాడునియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజాకు మద్దతు పలికి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ సంధర్భంగా సురేష్ మాట్లాడుతూ రాష్ట్రమైనా, పట్టణమైనా, గ్రామీణ ప్రాంతమైన అభివృద్ధికి కట్టుబడి పనిచేసేది ఉమ్మడి ప్రభుత్వమేనన్నారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి కూటమి విజయకేతనం ఎగురవేసి, అధికారం చేపట్టనున్నదన్నారు. వైసిపి అరాచక పాలనకు స్వస్తి పలికేందుకు ప్రజలంతా టిడిపికు మద్ధతుగా నిలవాలన్నారు. టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి ప్రభుత్వంతోనే ప్రజాభీష్ట పాలన సాధ్యమవుతుందన్నారు. అనంతరం గ్రామంలోని పలు బాధిత కుటుంబాలను సురేష్ పరామర్శించి, వారి కుటుంబాలకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పర్వత సురేష్ వెంట రౌతు శ్రీను, బొర్రా శ్రీనివాసు,పడాల శ్రీను, దాసరి రాంపండు, బందిలి నారాయణ, కానేటి కొండబాబు, నూకరాజు తదితరులుపాల్గొన్నారు.

# రైతులకు భూములు తిరిగిచ్చిన ఘనత సీయందే

## ఎంపీ వంగా గీత

**యు.కొత్తపల్లి, మార్చి 21ప్రభాతవార్త :**

కాకినాడ స్పెషల్ ఎకనమిక్ జోన్ లో భూములు కోల్పోయిన రైతులకు తిరిగి సుమారు 2200 ఎకరాలను ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిదేనని కాకినాడ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. మండలంలోని పొన్నాడ శివారు రావివారిపోడు లో గురువారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ముందుగా మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక ఎంపీటీసీ జ్యోతుల వాణి, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గీత మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అన్నివర్గాలలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందుతున్నాయన్నారు. రాష్ట్రంలో రానున్న ఎన్నికల్లో తిరిగి వైఎస్సార్ సీపీ విజయంలో ప్రతీ కుటుంబం ప్రాధాన్యత ఉంటుందన్నారు. ప్రతిపక్ష పార్టీలు కలిసి ఎన్ని జిమ్మిక్కు లు చేసినా ఎన్నికల్లో విజయం వైఎస్సార్ సీపీ యే సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కారే సుధ, వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టుబత్తిన సురేష్ కుమార్, వైఎస్సార్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుబ్బల తులసి కుమార్, రాష్ట్ర కార్యదర్శి రావు చిన్నారావు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, మండల కో ఆప్షన్ సబ్యుల కారే శ్రీనివాసరావు, ఎస్సీ, ఎస్టీ డివిజన్ మానిటరింగ్ కమిటీ సబ్యుడు బండి దావీదు, వైఎస్సార్ సీపీ నాయకుడు జ్యోతుల చక్రబ్బాయి, సర్పంచ్ లు రావి రమేష్, నక్కా మణికంఠబాబు,పులి జయబాబు, పలువురు ఎంపీటీసీ లు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీ విద్వరేణ్య ఆశ్రమ వార్షికోత్సవం

## -అంగరంగ వైభవంగా శోభాయాత్ర

**గండేపల్లి మార్చి 21 (ప్రభాతవార్త):**

గండేపల్లిలో వేంచేసి ఉన్న శ్రీ విద్వరేణ్య ఆశ్రమం 19వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఫాల్గుణ మాస శుద్ధ ద్వాదశి గురువారం 21వ తేదీ నుండి 25 తేదీ పూర్ణిమ వరకు వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు సాదు ప్రసాద్ విద్వరేణ్య తెలిపారు.ముందుగా త్యాగపాతాక వందనం గాయత్రీ నిత్య హెూమం. రేలంగి వారిచే తిరువీధి మహెూత్సవం నాదస్వరం తప్పెడిగుళ్ళు, తోటపెద్దు సంబరాలతో పుష్ప పల్లకిలో గాయత్రి అమ్మవారి ఊరేగింపు అనంతరం ఆధ్యాత్మిక ప్రవచనం ,రెండో రోజు నగర సంకీర్తన, భగవద్గీత పారాయణం, గోపూజ ,సామూహిక హెూమం ,విష్ణు అర్చన, నీరాజనం మంత్రపుష్పాలు సాయంత్రం శ్రీలక్ష్మి అమ్మవారికి విశేష కుంకుమార్చన దీపోత్సవం. మూడవరోజు భగవద్గీత పై ప్రశ్నోత్తరి, నాలుగవ రోజు రుద్రాభిషేకం ఆధ్యాత్మిక ప్రవచనం ఐదవ రోజు వేద పఠనం పూర్ణాహుతి పుష్పార్చన శ్రీ ఉమా నృత్య నికేతన్ రెడ్డి ఉమారాణి బృందం వారిచే నృత్య రూపకం, అనంతరం పౌర్ణమి రోజున మహా అన్నదానం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ఇతర గ్రామాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించు కుని వివిధ కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈ ఐదు రోజులు పాటు పలు గ్రామాల నుండి భజన భక్త బృందాలు పాల్గొంటారన్నారు.





# పవన్ కళ్యాణ్ గెలిపిస్తాం..

## పార్టీలో చేరిన జనసైనికులు వెల్లడి

**పిఠాపురం, మార్చి 21 ప్రభాతవార్త :**

తెలుగుదేశం జనసేన పార్టీ పొత్తులో భాగంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుండి పోటీ చేస్తున్న నేపథ్యంలో లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తామని ఇటీవల జనసేన పార్టీలో చేరిన నాయకులు వెల్లడించారు. బుధవారం పిఠాపురం సురవరపు కృష్ణార్జునరావు నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణార్జునురావు మాట్లాడుతూ మెగా ఫ్యామిలీకి చాలా సన్నిహిత పరిచయం ఉందన్నారు. చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీతో, జనసేన పార్టీతో, మెగా ఫ్యామిలీతో సత్సంబంధాలు ఉన్నాయన్నారు. ఇటీవల పిఠాపురం నియోజవర్గం నుండి పవన్ కళ్యాణ్ పోటీ చేస్తారని ప్రకటించిన రోజు నుండి పిఠాపురం నియోజవర్గం అభివృద్ధి ఆదర్శంగా నిలుస్తుందని మేమంతా జనసేన పార్టీలో చేరమన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలు స్వచ్ఛంద సంస్థల ద్వారా అనేక నిధులు తేవడమే కాకుండా పవన్ కళ్యాణ్ నియోజవర్గ అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ కి ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ వృద్ధులు మహిళలు అందరూ ప్రతి ఇంటా ఉన్నారని ఆయన లక్ష ఓట్ల మెజార్టీతో పిఠాపురం నియోజవర్గం నుండి గెలుపొందుతారన్నారు. పవన్ కళ్యాణ్ గెలవడం ద్వారా కేంద్ర ప్రభుత్వం అనుమతులుతో అన్ని ఎక్స్ప్రెస్ రైలు, పిఠాపురం నియోజవర్గం రైల్వే స్టేషన్ లో హాల్ట్ కు కృషి చేస్తారని, అలాగే ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఎక్స్ప్రెస్ బస్సులు నిలుపుదల చేసే విధంగా, టూరిజం సిటీగా చేస్తానని, పత్తి కేంద్రం పిఠాపురం నియోజకవర్గం లో ఏర్పాటు చేస్తారని ఉప్పాడ తాటిపర్తి గ్రామాల్లో తయారవుతున్న పట్టు చీరలు విక్రయానికి అభివృద్ధి చేస్తామని, ఉప్పాడ సముద్ర తీరా మత్స్యకారుల సమస్యలు తీర్చే విధంగా చర్యలు చేపడతామని ఆయన హామీ ఇచ్చారు అన్నారు. మరొక జనసేన నాయకులు మార్నిడి రంగబాబు మాట్లాడుతూ వైసీపీ జిల్లా కార్యదర్శిగా రాజీనామా చేసి జనసేన పార్టీలో జాయిన్ అయ్యానన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీలో పని చేస్తూ రాజశేఖర్ రెడ్డి పనితీరుకు మెచ్చి ఆయన తనయుడు పనితీరు కూడా బాగుంటుందని వైసిపిలో చేరానని కానీ అభివృద్ధి శూన్యంగా జరిగిందని విమర్శించారు. నియోజకవర్గంలో అన్ని సామాజిక వర్గాల కమ్యూనిటీ హాల్స్ కి గత ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ నిధులు తేవగా నేడు కాపు కళ్యాణ



మండపం పేరు తొలగించి ఓసి కమ్యూనిటీ హాల్ గా మార్చారని దుయ్యబట్టారు. పిఠాపురం నియోజకవర్గం మోడరన్ నియోజవర్గంగా అభివృద్ధి చేస్తానని పవన్ అన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ద్వారా అనేకమందిని అభివృద్ధి చేస్తామని, పులివెందుల, కుప్పం మాదిరిగా పిఠాపురం నియోజకవర్గం తయారు చేస్తానని పవన్ తెలిపినట్లు తెలిపారు. అందరితోని కలిసి పనిచేసి జనసేన, టిడిపి, బిజెపి పార్టీ వారితో సంయుక్తంగా ప్రచారం చేసి లక్ష ఓట్ల మెజార్టీతో పవన్ కళ్యాణ్ గెలిపిస్తామని హామీ ఇచ్చారు. 23వ తారీకు స్థానిక నూతనంగా నిర్మించిన సూర్యనారాయణమూర్తి గుడి నుండి పెద్దాపురం మండలం చిన్న తిరుపతి వరకు పాదయాత్రగా వెళ్లి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజార్టీతో గెలుపొందాలని పూజలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పిండి శ్రీను, మాగాపు గొల్ల బాబు, పిడుగు శ్రీను, వనుము వీరబాబు, బాలిపల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారైల సేవలు రోగులకు ఎంతో ఉపయోగం




ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహ

## ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహ

**హైదరాబాద్ (మెహిదీపట్నం), మార్చి 21, ప్రభాతవార్త:** ఎంఎన్‌జె క్యాన్సర్ ఆస్పత్రిలోని రోగులకు ఎన్నారైలు, ఫార్మా కంపెనీలు స్వచ్ఛందంగా చేస్తున్న సేవలు ఎంతో అభినందనీయమని హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ అన్నారు. ఆసుపత్రిలో శ్రీనివాస్ మునుస్వామి రాధా అద్దంకి ట్రస్ట్ ఆధ్వర్యంలో గత ఒకటిన్నర సంవత్సరాల నుండి డా. శరత్ అద్దంకి తన సొంత వ్యయంతో ఆస్పత్రిలో చేపడుతున్న శానిటేషన్, సెక్యూరిటీ అండ్ అవెర్నెస్ కార్యక్రమాలను గురువారం రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజనర్సింహాతో పరిశీలించారు.

ఈ సందర్భంగా క్యాన్సర్ నివారణకు అవసరమైన అవగాహన సెంటర్‌ను పరిశీలించడంతో పాటు రోగులకు పండ్లను పంపిణీ చేసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అవసరమైన సదుపాయల కల్పనలో ఎన్నారైలు, ఫార్మాకంపెనీలు స్వచ్ఛందంగా తమ సేవా కార్యక్రమాలను సి.ఎస్.ఆర్. ఫండ్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులలో సదుపాయాల కల్పనకు ఉపయోగించాలని కోరారు. ఎం.ఎన్.జె ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్‌లు ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలను గవర్నర్ దత్తాత్రేయ, మంత్రి రాజనర్సింహకు వివరించారు. వీరి వెంట ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అద్దంకి శరత్, ట్రస్టీ మిక్ గల్లెర్, ప్రోగ్రాం డైరెక్టర్ వెంకటేశ్వర్లు ఎం.ఎన్.జె ఆస్పత్రిలోని వివిధ విభాగాల ప్రొఫెసర్లు, డాక్టర్లతో పాటు నాంపల్లి నియోజకవర్గ బిజెపి నాయకులు వి.భుజేందర్‌కుమార్, రవి, పవన్ కుమార్, క్రాంతి కిరణ్, అంబేద్కర్, ఆసుపత్రి సిబ్బంది ఉన్నారు.



## సిఎం రేవంత్‌రెడ్డితో బిసి ఆర్థిక సహకార సంస్థ చైర్మన్ నూతి శ్రీకాంత్ భేటీ

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** తనకు బిసి కార్పోరేషన్ చైర్మన్ పదవి ఇచిచన సహకారం అంద జేసి నందుకు ముఖ్య మంత్రి రేవం త్‌రెడ్డికి బిసి ఆర్థిక సహ కారం సంస్థ చైర్మన్, ఓబిసి సెల్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ కృతజ్ఞతలు తెలి పారు. గురువారం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలి సారు. ఈ సంద ర్భంగా బిసి సహకార సంస్థకు పూర్తిస్థాయిలో మద్దతు ఇస్తామని సిఎం హామి ఇచ్చారని శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సలహాదారు వేం నరేందర్‌రెడ్డిలు ఉన్నారు.

## అడవుల రక్షణకు ఉద్యమించాలి

### హరితయజ్ఞంలో ప్రజలు భాగస్వాములు కావాలి

### ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా సురేఖ పిలుపు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** మానవ మనుగడకు ఆధారంగా నిలుస్తున్న అడవులను జాగ్రత్తగా కాపాడుకునేందుకు ఉద్యమించాల్సిన అవసరం ఉందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రకృతిని సంరక్షిస్తూ మమేకమై జీవించడమే అర్థవంతమైన జీవితమని పేర్కొన్నారు. గురువారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా మంత్రి కొండా విడుదల చేసిన ప్రకటనలో అడవులను సంరక్షించుకునే దిశగా ప్రతీయేటా అటవీ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అడవుల ప్రాముఖ్యత, అడవులతో మనిషికున్న అనుబంధం, అడవుల సంరక్షణకు అనుసరించాల్సిన కార్యాచరణ, అడవులకు సంరక్షించుకోని పక్షంలో తలెత్తే విపత్కర పరిస్థితులను అటవీ దినోత్సవం సందర్భంగా అవలోకనం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఈ ఏడు అడవులు, ఆవిష్కరణలు మెరుగైన ప్రపంచం కోసం కొత్త పరిష్కారాలు థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా అటవీ దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నారని తెలిపారు. పట్టణీకరణ, పరిశ్రమల స్థాపన, ప్రాజెక్టుల నిర్మాణం, పోడు వ్యవసాయం, గృహాల నిర్మాణం వంటి కారణాలతో అడవులు నానాటికీ అంతరించి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భూ విస్తీర్ణానికి అనుగుణంగా అడవుల విస్తరణ లేకపోవడంతో గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో కఠిన సమస్యలు ఎదుర్కొంటున్నామనీ, పర్యావరణంలో సమతుల్యత లోపించి విపత్తుల బారిన పడుతున్నామని ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

# 11పైగా ఎంపి సీట్లు గెలుస్తాం

### మేం గేట్లు ఎత్తితే బిఆర్ఎస్ ఖాళీ ఖాయం

### కాంగ్రెస్‌లో జూనియర్‌ని.. నేనెలా సిఎం అవుతా

### మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** తెలంగాణలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో 11కు పైగా ఎంపీ సీట్లు గెలుస్తామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో తాను జూనియర్‌నని, తానెలా ముఖ్యమంత్రిని అవుతానని ప్రశ్నించారు. గురువారం మీడియా ప్రతినిధులతో మంత్రి పొంగులేటి చిట్‌చాట్‌గా మాట్లాడారు. తాను ముఖ్యమంత్రి అవుతానంటూ మీడియాలో ఇష్టం వచ్చినట్లు రాసుకుంటున్నారని అసహనం వ్యక్తం చేశారు. నేను ముఖ్యమంత్రి అవుతానని అనుకుంటే బుద్ధి తక్కువ అవుతుందని వ్యాఖ్యానించారు. రోజూ సీఎంతో ఉంటే ముఖ్యమంత్రి అవుతనా ? ఎన్నికల తరువాత సీఎం అవుతానంటూ బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు అవాస్తవమనీ, కొందరు బీఆర్ఎస్ నేతలు కావాలనే ట్రోల్ చేస్తున్నారని ఆరోపించారు.

వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ మధ్యనే పోటీ ఉంటుందనీ, కాంగ్రెస్ పార్టీ 11కు పైగా సీట్లలో సునాయాసంగా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 3 సీట్లలో పోటాపోటీ ఉంటుందనీ, బీజేపీ 2, బీఆర్ఎస్ 1 సీటు గెలిచే అవకాశం ఉందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం నెలకొన్న సాగునీటి కొరతకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 3 పిల్లర్లతో డ్యామేజ్ ఆగదనీ, మొత్తం ప్రాజెక్టుకు ప్రమాదం పొంచి ఉందన్నారు. కాళేశ్వరంలో నీటిని స్టోర్ చేయాలని బీఆర్ఎస్ తమను తప్పుదోవ పట్టిస్తున్నదనీ, అలా చేస్తే జరిగే పరిణామాలకు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో తాగునీటి కొరత లేకుండా చేస్తున్నామనీ, నీటి కొరతపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించారని పేర్కొన్నారు. ధరణిలో ఎవరెవరి భూములు మారాయో ఆధారాలతో సహా శ్వేతపత్రం విడుదల చేస్తామనీ, పదేళ్లుగా ధరణిని రహస్యంగా ఉంచారనీ, ధరణి కమిటీ నుంచి సలహాలు తీసుకుని ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. గత పదేళ్లుగా సమాచార శాఖకు మంత్రే లేదనీ, కాంగ్రెస్ వచ్చాక ఆ పోస్టు వచ్చిందన్నారు. మేము ఇంకా గేట్లు ఎత్తలేదు. గేట్లు ఎత్తితే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందనీ, మా ప్రభుత్వాన్ని పడగొడతామని బీఆరెస్ పదేపదే రెచ్చగొడుతోందనీ, ఆ పార్టీకి గత ఎన్నికల్లో ప్రజలు గుణపాఠం చెప్పినప్పటికీ ఇంకా బుద్ధి రాలేదని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు.

# ఓరుగల్లు హస్తం పార్టీలో ఉత్కంఠ

### ఎంపి సీటుపై వీడని పీటముడి.. ఆశావాహుల్లో టెన్షన్ టెన్షన్

### దొమ్మటి సాంబయ్య, పసునూరి దయాకర్, బొడ్డు సునీత, సింగారపు ఇందిర, పరంజ్యోతి తీవ్రప్రయత్నాలు

**ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటికి తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులను ప్రకటించడానికి ఆచితూచి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 17 ఎంపి సీట్లు ఉండగా అందులో నాలుగు ఎంపి అభ్యర్థులను ప్రకటించిన విషయం విధీతమే. అధికార కాంగ్రెస్ పార్టీలో ఆశావాహులు ఎక్కువ సంఖ్యలో ఉండటంతో ఒక్కో పార్లమెంట్ స్థానానికి మూడు నుండి ఐదుగురు అభ్యర్థులు పోటీ పడుతుండటంతో ఒక్కో గెలుపు గుర్రాల కోసం డిల్లీ పెద్దల సమక్షంలో గత రెండు రోజులుగా సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మరికొంత మంది మంత్రులు, సోనియా, రాహుల్, ప్రియాక, కేసి వేణుగోపాల్‌తో అభ్యర్థుల ఎంపికపై తీవ్ర కసరత్తు చేస్తుండటంతో ఆశావాహుల్లో తీవ్రఉత్కంఠత నెలకొంది. ముఖ్యంగా చారిత్రాత్మకమైన రాజకీయ నేపథ్యం కలిగిన వరంగల్ ఎంపి సీటుపై ఇంకా ఉత్కంఠతన కొనసాగుతుంది. గత వారం రోజులుగా నేడో రేపో ప్రకటిస్తామని అదిష్టానం వైపు ఆశతో ఎదురుచూస్తున్న ఆశావాహులందరు హైదరాబాద్ టూ డిల్లీ పెద్దల చుట్టు తమ గ్రాండ్ పాదర్‌ల వద్ద ప్రదిక్షణలు చేస్తున్నారు. గతంలో వరంగల్ పార్లమెంట్ మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికి కేటాయించడం అందులో మొదటగా బిఆర్ఎస్ పార్టీ నుండి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కూతురు కడియం కావ్యను అదిష్టానం ఖరారు చేసింది. నేడో రేపో బిఆర్ఎస్‌ను వీడి కమలం పార్టీ తీర్థం పుచ్చుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌కు దాదాపుగా బిజెపి నుండి టిక్కెట్ ఖరారైనట్లుగా వార్తలు వెలువడుతున్నాయి. కాగా అధికార కాంగ్రెస్ పార్టీ నుండి మొదటి నుండి చర్చ జరిగినట్లుగా అద్దంకి దయాకర్ లేదా దొమ్మటి సాంబయ్య మధ్య పోటి ఉండటం దొమ్మటి సాంబయ్యకు కొందరు ఎమ్మెల్యేలు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దాదాపు దొమ్మటి సాంబయ్యకే ఖరారు అవుతుందన్న చర్చ జరుగుతున్న నేపథ్యంలోనే వరంగల్ సిట్టింగ్ బిఆర్ఎస్ ఎంపి పసునూరి దయాకర్, మంత్రి కొండా సురేక ఆధ్వర్యంలో ఇటీవలనే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడం కొత్తగా పసునూరి పేరుకూడా తెరపైకి వచ్చింది. స్టేషన్ ఘన్‌పూర్ నుండి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన సింగారపు ఇందిరా కూడా తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. సెయింట్ పాల్ విద్యాసంస్థల చైర్మన్ సతీమణి బొడ్డు సునిత కూడా వరంగల్ టిక్కెట్ ఆశిస్తుంది. వరంగల్ ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ పరంజ్యోతి కూడా ఎంపి టిక్కెట్ కోసం తీవ్ర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఈ ఐదుగురు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న నేపథ్యంలో ఏ అభ్యర్థి అయితే సునాయిసంగా గెలుస్తారో అదిష్టానం ఆలోచిస్తుంది. ఇదిలా ఉండగా ఓరుగల్లు కాంగ్రెస్ శ్రేణుల్లో సైతం వరంగల్ ఎంపి అభ్యర్థిత్వంపై పీఠముడి వీడక పోవడంతో తీవ్ర ఉత్కంఠత నెలకొంది. ఈ ఐదుగురిలో మరి అదిష్టానం ఎవరి వైపు మొగ్గు చూపుతుందో నేడో రేపో తెలియనుంది.

## ఫిట్‌మెజర్‌మెంట్ రాయల్టీల సమస్యలకు తెరదించుతాం

### క్రషర్ యజమానుల సమ్మె విరమించి అభివృద్ధికి తోడ్పాటు అందించాలి

### ఆర్‌అండ్‌బి సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** క్రషర్ యజమానులకు నిత్యం ఎదురొకంటున్న ఫిట్‌మెజర్‌మెంట్ రాయల్టీ సమస్యలకు శాశ్వత పరిష్కారంతో వారి బాధలకు తెరదించుతామని రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి బంజారాహిల్స్‌లోని నివాసంలో తెలంగాణ క్రషర్ అసోసియేషన్ అధ్యక్షుడు కమలాకర్‌రెడ్డితో సమావేశమైనారు. ఈ సందర్భంగా కొమటిరెడ్డి మాట్లాడుతూ క్రషర్ యజమానులు ఐదు రోజులుగా చేస్తున్న సమ్మెను వెంటనే విరమించాలని యధావిధిగా స్టోన్ మెటిరియల్ సప్లయ్ చేయాలని కోరారు. కషర్ యజమానుల సంఘం అధ్యక్షుడు కమలాకర్ రెడ్డి ఈ సందర్భంగా తమ సమస్యలు వివరిస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న మా క్రషర్ రంగం గుంతల మెజర్‌మెంట్ వేసి ఇప్పుడు రాయల్టీ చెల్లించానలి చెప్పడం సరికాదని అన్నారు. ప్రభుత్వ పనులకు మాత్రమే అత్యధిక మెటిరియల్ సప్లయ్ చేశామని కాంట్రాక్టు బిల్లుల సందర్భంగా రాయల్టీ కట్‌చేసి నికరమొత్తం చెల్లింపులు చేస్తారని ఆయన తెలిపారు. ప్రైవేట్ వాటికి కూడా ఎప్పటి కప్పుడు రాయల్టీలు తీసుకోవాలని ఆయనసూచించారు. మంత్రివేణుగోపాల్‌రెడ్డి ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత ముఖ్యమంత్రితో మీ చర్చించి మీ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. గత పదేళ్ళుగా ఏవిధమైన రోడ్లు ఇతర అభివృద్ధి పనులు జరగలేదని ఈ ప్రభుత్వం రాగానే రోడ్లు వేస్తున్నామని ఆయన తెలిపారు. దాదాపు రెండువేల కోట్ల విలువగల రోడ్లు వేస్తున్నామని టెండర్ ప్రక్రియ కూడా పూర్తి అయిందిన అన్నారు. రీజినల్ రింగ్‌రోడ్ సూపర్ గేమ్ చేంజర్‌గా మారనున్నది ఈ సమయంలో కంకర ఇతర స్టోన్ మెటిరియిల్ సరఫరా నిలిపివేస్తే మీకు, ప్రభుత్వానికి నష్టమని ఆయన అన్నారు.

## కన్నతల్లి కర్కశత్వం.. చిన్నారిని చంపిన కుక్కలు

**మంచిర్యాల, మార్చి 21, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** కన్నపేగు బంధాన్ని తల్లి విడిచిపెట్టింది. అత్యంత కర్కశంగా అభం శుభం తెలియని చిన్నారిని రాత్రివేళ పొలాల్లో వదిలి తన దారిన తాను వెళ్లిపోయింది. అక్కడ తిరుగాడే కుక్కలు చిన్నారిపై దాడి చేసి పీక్కు తిన్నాయి. చిన్నారి శరీర భాగాలను సుమారు కిలోమీటరు వరకు లాక్కెళ్లాయి. ఈ దృశ్యాలు చూసిన స్థానికులు కన్నీళ్లు పెట్టుకున్నారు. ఈ దారుణ ఘటన మంచిర్యాల జిల్లా భీమిని మండలం కేస్లాపూర్‌లో జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గంగ అనే మహిళ ఎనిమిది నెలల ఆడ పసికందును బుధవారం రాత్రి సమ యంలో గ్రామ శివార్లలో ఉన్న పొలాల్లో వదిలి వెళ్లిపోయింది. వీధి కుక్కలు చిన్నారిపై దాడి చేసి చంపివేశాయి. పసికందు మృతదేహాన్ని పీక్కు తిన్నాయి. గురువారం ఉద యం పొలాల్లో పసికందు శరీరభాగాలు పడిఉండటం చూసి స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. సబ్‌ఇన్‌స్పెక్టర్ విజయ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు, కేస్లాపూర్‌కు చెందిన గంగ అనే మహిళను అదుపులో తీసుకుని ప్రశ్నిస్తున్నారు.

## గోదావరి బ్రిడ్జిపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య

**భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :** భద్రాచలం పట్టణంలోని గోదావరి నది వంతెనపై నుంచి ఓ వ్యక్తి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఇది. ఇందుకు సంబంధించిన భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి .. పాల్వంచ పట్టణంలోని వనమా కాలనీకు చెందిన తంగేళ్ళ శేషం రాజు(45) గురువారం భద్రాచలం వద్దకు చేరుకుని అకస్మాత్తుగా అతను బ్రిడ్జిపై నుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. విషయం తెలుసుకుని సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించగా అప్పటికే ఆ వ్యక్తి మృతిచెందినట్లు ఎస్సై వెల్లడించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారని తెలిపారు. తరుచూ ఆర్థిక ఇబ్బందులతో మానసికంగా బాధపడుతుంటాడని, మృతికి గల కారణం ఆర్థిక ఇబ్బందులేనని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఎస్సై తెలిపారు. జరిగిన సంఘటనలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

## ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు అందిన వేతనాలు

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త :** నేషనల్ హెల్త్ మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగుల వేతనాలకు నిధులు విడుదలయ్యాయి. ఉద్యోగులకు గత మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు 6000 మంది ఏఎన్‌ఎంలు, 2600 మంది స్టాఫ్ నర్సులు, 3000 మంది ఎంఎల్‌హెచ్‌పిలతో పాటు ల్యాబ్ టెక్నీషియన్లు, వైద్యులు, ఆయుష్ వైద్యులు ఆందోళన బాట పట్టారు. పెండింగ్ వేతనాలను వెంటనే చెల్లించాలని లేనిపక్షంలో 22వ తేదీ నుంచి సమ్మె నిర్వహిస్తామని ఉద్యోగులు రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్‌వి కర్ణన్‌కు సమ్మె నోటీసు అందజేశారు. కమిషనర్ ఈ అంశాన్ని రాష్ట్ర వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మా, ఆ శాఖ కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల వేతనాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.100 కోట్లు విడుదల చేయడంతో ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు చెల్లించారు. కాగా, ఈ అంశంపై ఏఐటీయూసీ రాష్ట్ర ఉప కార్యదర్శి ఎం.నరసింహ మాట్లాడుతూ తాము చేసిన పోరాటం ఫలితంగా ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు రెండు నెలల వేతనాలు విడుదల అయ్యాయనీ, మిగతా బకాయి ఉన్న వేతనాలకు సంబంధించిన నిధులను కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## హాస్పిటల్‌లో బాలుడి కిడ్నాప్

**హైదరాబాద్ (జీడిమెట్ల), మార్చి 21, ప్రభాతవార్త :** భార్య చికిత్స కోసం కుటుంబ సమేతం గా హాస్పిటల్‌కి వెళ్లి పక్కనే ఉన్న మహిళలను నమ్మి ఆమెకు బాలుని అప్పగించి డాక్టర్ వద్దకు చెకప్‌గా వెళ్ళి వచ్చి చూడగా గుర్తు తెలియని మహిళ బాలుని ఎత్తుకెళ్ళిన సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం గాజులరామారంలో నివాసం ఉండే రాజశేఖర్‌రెడ్డి తన భార్య సుజాత ఆరోగ్యం బాగోలేదని తన కొడుకు ఇషాంత్‌రెడ్డి (4), తన కుమార్తె, భార్య సుజాతతో కలిసి మల్లారెడ్డి హాస్పిటల్‌కు చెకప్ కోసం వెళ్ళారు. అక్కడ ఒక మహిళ తన పిల్లలతో కలిసి ఉంది. డాక్టర్ రాగానే సుజాత చెకప్ కోసం డాక్టర్ దగ్గరకు వెళ్ళగా, పక్కనే ఉన్న మహిళ బాబును నేను చూసుకుంటాను, బాబు ఆడుకునేందుకు మీ ఫోన్ ఇచ్చి వెళ్ళండి అని చెప్పింది.

ఆ మాటలు నమ్మి రాజశేఖర్‌రెడ్డి బాబును అక్కడే వదిలి డాక్టర్ వద్దకు వెళ్లి తిరిగి వచ్చేలోపు ఆ మహిళ ఇతర పిల్లలు, తన బాబు కనిపిం చలేదు. వెంటనే సూరారం పోలీసులను ఆశ్ర యించి ఆ గుర్తు తెలియని మహిళే తన బాబును అపహరించినట్లు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



ఇషాంత్‌రెడ్డి (ఫైల్)

# కళలు, సాహిత్యం మనిషి జీవితంతో మమేకం

### రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్

### తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాల ప్రదానం



కీర్తి పురస్కార గ్రహీత మాడిశెట్టి గోపాల్‌తో డా. మంగారి రాజేందర్, తంగెడ కిషన్‌రావు, భట్టు రమేష్ తదితరులు

**హైదరాబాద్ (నాంపల్లి), మార్చి 21, ప్రభాతవార్త :** సాంస్కృతిక కళలు, సాహిత్యం ప్రతీ మనిషి జీవితంతో ముడిపడి ఉంటాయని, వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపైనా ఉందని తెలంగాణ రాష్ట్ర జ్యుడిషియల్ అకాడమీ డైరెక్టర్ డా. మంగారి రాజేందర్ (జింబో) అన్నారు. అందరూ వయస్సుతో నిమిత్తం లేకుండా పనిచేస్తూనే ఉండాలని, ముఖ్యంగా తన గుర్తింపు కోసమే కాకుండా సమాజహితం కోరుతూ ఒక శ్రామికుడుగా పనిచేయడం మంచి లక్షణమని ఆయన పేర్కొన్నారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళా మందిరంలో విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు సభాధ్యక్షతన జరిగిన కీర్తి పురస్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. మంగారి రాజేందర్ (జింబో) విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు కిషన్‌రావు, రిజిస్ట్రార్ భట్టురమేష్‌లతో కలిసి నిపుణుల సంఘం ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన ప్రముఖులు 46మందిని కీర్తి పురస్కారాలకు ఎంపిక చేయగా నిన్న 23మంది సాహితీమూర్తులు ఈరోజు మిగతా 23మంది సామాజిక, సాంస్కృతిక ప్రముఖులు కొల్లాపురం విమల–మహిళాభ్యుదయం; కొడాలి వెంకటేశ్వరరావు–లలితసంగీతం; ప్రసన్నకుమారి–శాస్త్రీయ సంగీత విద్యాంసురాలు; ఎం.భిక్షు నాయక్–జానపద గాయకుడు; ఎస్.కె.బాబూజి–జానపద కళలు; రంగరాజు పద్మజ–ఉత్తమ రచయిత్రి; డా. నామని సుజనాదేవి–ఉత్తమ రచయిత్రి; కె.శ్రీదేవి–నవల; లలితారాజ్–ఉత్తమనటి; మోహన్‌సేనాపతి–ఉత్తమ నటుడు; గరికపాటి కాళిదాస్–నాటకరంగం; డా. ఆర్.ఎల్.వి.రమేష్–ఆంధ్రనాట్యం; డా. ఎస్.పి.భారతి–కూచిపూడి నృత్యం; జి.వి.ఎన్.రాజు–వ్యక్తిత్వ వికాసం; షరీఫ్‌గోరా–హేతువాద ప్రచారంలో కృషి; డా. చేగొని రవికుమార్–గ్రంథాలయ సమాచార విజ్ఞానం; అనుముల శ్రీనివాస్–గ్రంథాలయకర్త; మాడిశెట్టి గోపాల్–సాంస్కృతికసంస్థ నిర్వహణ; బి.వి.సత్యనగేష్–ఇంద్రజాలం; మృత్యుంజయ–కార్టూనిస్ట్; డా. నూనె వెంకటయ్య–జ్యోతిషం; సి.రామనాధశర్మ–ఉత్తమ ప్రధానో పాధ్యాయులు; గౌరివేముల–చిత్రలేఖనం– మహిళలను పలువురు పేర్లమీద నెలకొల్పిన స్మారక కీర్తిపురస్కారాలను, పురస్కారంతోపాటు ఒక్కొక్కరికి 5,116 రూపాయల నగదు, శాలువతో ఘనంగా సత్కరించి ఎంతగానో అభినందించారు. పురస్కారం అందుకున్న మాడిశెట్టి గోపాల్ డిగ్రీ చదువుతున్న రోజుల్లోనే జవహర్ సాహితీ కళాసమితిని స్థాపించి దాని ద్వారా వివిధ సాంస్కృతిక కాంమాడిశెట్టి గోపాల్యక్రమాలు నిర్వహించారు. చైతన్య కళాభారతి నాటక సంస్థలో బాధ్యునిగా తెలంగాణ స్థాయి నాటక పోటీలు నిర్వహించారు. పలు నాటకాలలో నటునిగా కూడా నటించి మెప్పు పొందారు. సమైక్య సాహితీ, సాహితీ గౌతమి సంస్థల అధ్యక్షునిగా అసంఖ్యాకమైన కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ రచయితల వేదిక జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శిగా కళారూపాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. చెలిమి చెలిమెలు కవితా సంపుటిని వెలువరిండంతోపాటు వివిధ పుస్తకాలకు సైతం మాడిశెట్టి గోపాల్ సంపాదకత్వం వహించారు. ముందుగా సభకు రిజిస్ట్రార్ భట్టురమేష్ స్వాగతం పలుకగా, ఉపాధ్యక్షుడు కిషన్‌రావు పురస్కార గ్రహీతలను సభకు పరిచయం కావించి వారు సమాజానికి చేస్తున్న సాహిత్య, సామాజిక, సాంస్కృతిక కృషిని ప్రశంసించారు. విస్తరణ విభాగం ఇన్‌చార్జ్ రింగు రామమూర్తి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# పరిమళంతో జ్ఞాపకం..



అమ్మకిస్తే జాగ్రత్తగా దాస్తుందని, పిల్లలు వస్తువులను మనకిస్తారు. తీరా తిరిగి వాళ్లడినప్పుడే చిక్కంతా. జాగ్రత్తగా దాచిపెట్టామని మాత్రమే గుర్తుంటుంది. అయితే.. ఎంతకూ జ్ఞాపకం రాదు. పని ఒత్తిడి, ఆందోళన, కుంగుబాటు వంటివి ఎదురైనప్పు జ్ఞాపకశక్తి దూరమవుతుంది. అలాగే మెనోపాజ్ సమయంలోనూ ఇది తగ్గుతుంటుంది. దీన్ని తిరిగి తీసుకురావడంలో పరిమళద్రవ్యాలు సహాయపడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మెదడులో మరుగున పడే జ్ఞాపకాలను తిరిగి పరిమళద్రవ్యాల వాసనలతో బయటకి తేవొచ్చని పిట్స్ బర్గ్‌స్కూల్ ఆఫ్ మెడిసిన్ పరిశోధన బృందం తాజాగా ఓ అధ్యయనంలో తేల్చింది. జ్ఞాపకం తెచ్చుకోవడం కోసం తీవ్రంగా ఆలోచించేటప్పుడు మెదడు వెంటనే స్పందించాల్సి ఉంటుంది. అయితే తీవ్ర ఒత్తిడివల్ల మెదడులోని అక్కడి భాగం నియంత్రణకు గురవుతుంది. ఈ సమస్య ఉన్న కొందరికి కాఫీ గింజలు, లవంగ మొగ్గలు, నారింజ ఎసెన్షియల్ ఆయిల్ వంటివాటితో చేసిన కొన్నిరకాల పరిమళనద్రవ్యాల వాసనలను చూపించారు. దాంతో దూరమైన వారి జ్ఞాపకాలు క్రమేపీ తిరిగి రావడం మొదలయ్యాయి. అలాగే పలు రకాల సమస్యలవల్ల కుంగుబాటుకు గురయ్యేవారి. విషయంలో కూడా కౌన్సెలింగ్‌కన్నా పరిమళద్రవ్యాల ప్రభావం ఎక్కువగా ఉన్నట్లు తేల్చారు.

**.. ఎందుకంటే..** చిన్న చిన్న విషయాలను కూడా ఒత్తిడి మర్చిపోయేలా చేస్తోంది. అందుకే ఉదయం ఇంటిపని మొదలుపెట్టేటప్పుడు లేదా రాత్రి నిద్రపోయే ముందు గదిని సహజసిద్ధమైన పరిమళాలతో నింపితే చాలు. జ్ఞాపకశక్తిని కాపాడుకోవచ్చు. మరిగించిన ముప్పావుకప్పు నీటిలో నాలుగు టేబుల్‌స్పూన్ల తులసి ఆకులు వేసి రెండు నిమిషాలు మరగనిచ్చి చల్లార్చాలి. దీన్ని వడకట్టి స్ప్రే సీసాలో నింపాలి. ఇందులో ముప్పావు కప్పు డిస్టిల్డ్ వాటర్, అయిదు చుక్కల నిమ్మ ఎసెన్షియల్ ఆయిల్ వేసిబాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ఇల్లంతా స్ప్రే చేస్తే చాలు. అలాగే చిన్న గిన్నె లేదా మట్టికుండలో గుప్పెడు నారింజపండు ముక్కలు ఏడెనిమిది లవంగాలు, చిన్నచిన్నగా కట్ చేసిన అయిదారు దాల్చినచెక్క ముక్కలను వేయాలి. ఇవి మునిగేలా నీటిని పోసి బాగామరిగిస్తే చాలు. ఇల్లంతా సువాసనతో నిండుతుంది. కుండీలో విరిసిన గులాబీలు నాలుగింటిని వాజ్‌లో ఉంచి భోజనబల్ల లేదా టీపాయిపై సర్దాలి. గులాబీల పరిమళం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తూనే ఉల్లాసంగానూ ఉంచుతుంది. □

# మురికివాడల పిల్లల కోసం..

**విజయవాడకు చెందిన 50 ఏళ్ల జోన్స్ మానికొండ వెనుక ఏ ఆర్థిక అడాదండా లేదు. కాని ఆమె విజయవాడలో, కృష్ణాజిల్లాలో ఇంకా రాష్ట్రవ్యాప్తంగా మురికివాడల పిల్లల కోసం 60 ట్యూషన్ కేంద్రాలను వాలంటీర్లతో నడుపుతోంది. నిరక్షరాస్యులైన తల్లిదండ్రుల వల్ల స్కూల్ పాఠాల పట్ల భయం ఏర్పడకుండా, స్కూల్ మానేయకుండ ఈ ఈవెనింగ్ ట్యూషన్స్ సాయపడుతున్నాయి.**



మొత్తం 6 వేల మంది పిల్లలు ఇప్పటికి జోన్స్ వల్ల మేలు పొందారు. మామూలు పిల్లల సాయంత్రాలు వేరు. తల్లి వారికి స్నానం చేయించి, తినడానికి ఏదైనా ఇచ్చి, కాసేపు ఆడుకోనిచ్చి, ఆ తర్వాత చదువుకు కూచోబెడుతుంది. చదివిస్తుంది. లేదంటే ట్యూషన్‌కు పంపుతుంది. మరి మురికివాడల్లోనో? ఆ పిల్లలు స్కూల్‌కు వెళ్లడమే కష్టం. ఇంటికొచ్చాక పాఠాలు చదివించాలంటే తల్లికి తీరిక ఉండదు. లేదా ఆమెకు చదువు రాదు. తండ్రికి అసలే పట్టదు. మరుసటి రోజు స్కూల్‌కు వెళితే హోమ్‌వర్క్ చేయలేదని టీచర్ తిడుతుందని భయం,దాని బదులు స్కూల్ ఎగ్గొట్టడమే నయం. ఇలా ఆ పిల్లలు డ్రాపవుట్స్‌గా మారితే? అందుకే జోన్స్ మానికొండ మురికివాడల్లో ట్యూషన్లు నడుపుతుంది. ఆదర్స్ ఎడ్యుకేషన్ సెంటర్స్ పేరుతో ఆమె నడుపుతున్న ట్యూషన్లు ఆంధ్రప్రదేశ్‌లో పిల్లల చదువుకు మేలు చేస్తున్నాయి.

**చదువే గౌరవం...**

విజయవాడలోని పుట్టి పెరిగిన జోన్స్ మానికొండ ఏడుగురు సంతానంలో రెండవది. సోషియాలజీలో పోస్ట్‌గ్రాడ్యుయేషన్ చేశాక ఎం.ఈడి, చేసి, సైకాలజీలో మరో పిజి చేసింది. మా అన్నదమ్ములు, అక్కచెల్లెళ్ల అందరం బాగా చదువుకున్నాం. చదువు మాత్రమే మనిషికి గౌరవం, ఉపాధి ఇవ్వగలదు. కాని నేటికీ చాలా పేదవాడల్లో పిల్లలకు చదువు అందడం లేదు. మురికివాడల్లోని పిల్లల కోసం ఏదైనా చేయాలని నిశ్చయించుకున్నాను. ప్రతి ఒక్కరూ చదువుకునేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదనే కాదు సమాజం మీద కూడా ఉంది. అంటుందామె. సమాజసేవ కోసం అవివాహితగా ఉండాలని నిర్ణయించుకుంది జోన్స్.

**వెనుకబడ్డ సమూహాలు...**

మురికివాడల్లో ఎక్కువగా ఉంటున్నది వెనుకబడ్డ సమూహాలు అని గమనించి ఆ సమూహాల మీద దృష్టి పెట్టింది జోన్స్. యానాది, ఎరుకల, వడ్డెర, జంగం, సుగాలి, కోయ.. ఇలా 19 సమూహాలను గుర్తించి వారి నివాస ప్రాంతాల్లో ట్యూషన్ సెంటర్లను నిర్వహిస్తోంది. మొత్తం కృష్ణాజిల్లాలో 22, విజయవాడలో 13, వైజాగ్ 4, హైదరాబాద్‌లో 3 సెంటర్లు ఆమె అధ్వర్యంలో నడుస్తున్నాయి. 48 టీచర్లు, 13 మంది వాలంటీర్లు మురికివాడల్లో ట్యూషన్లు చెబుతూ పిల్లలు స్కూళ్లకెళ్లి బాగా చదువుకునేలా సహాయం చేస్తున్నారు.

**బంధుమిత్రుల సాయంతో...**

జోన్స్ నిర్వహిస్తున్న ఈవెనింగ్ ట్యూషన్లకు నెలకు దాదాపు 2 లక్షల ఖర్చు అవుతుంది. ఈ ఖర్చులో దాదాపు ఎక్కువ భాగం సౌత్ ఆఫ్రికాలోని ఒక సోదరుడు, సింగపూర్‌లో ఉన్న ఒక సోదరి ఇస్తారు. మరికొంత సాయం స్నేహితుల వల్ల దాతల వల్ల అందుతుంది. కేవలం చదువు మాత్రమే కాదు. ఈ పిల్లలకు పౌష్టికాహారం, పరిశుభ్రమైన బట్టలు కూడా కావాలి. ఆ దిశగా కూడా నా సేవ కొనసాగాలని కోరుకుంటున్నాను. పేదరికం వల్ల పిల్లల్ని పనుల్లో పెట్టే తల్లిదండ్రులను ఒప్పించి ఆ పిల్లలను బడికి పంపేలా చూడటం మాకున్న అతిపెద్ద సవాలు అంటుంది జోన్స్. □

# మీకూ మైగ్రెయిన్ ఉందా!



**చిన్నా పెద్దా తేడా లేకుండా మనలో చాలామందిని వేధించే సమస్య మైగ్రెయిన్.** అయితే దాంతోపాటు రాత్రుళ్లు చెమటలు పట్టే ఇబ్బందితోనూ బాధపడుతున్నారా? అయితే జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు.

మైగ్రెయిన్, రాత్రుళ్లు విపరీతమైన చెమటలు పట్టడం.. ఈ రెండు సమస్యలు దీర్ఘకాలంగా ఉన్న మహిళల్లో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉందట. అంతేకాదు అమ్మాయిల్లో మైగ్రెయిన్ ఉంటే వారిలో మెనోపాజ్ లక్షణాలు త్వరగా కనిపిస్తాయని తాజా పరిశోధనల్లో తేలింది. అయితే అందరిలోనూ ఒకేలా జరగకపోయినా, మనవంతు జాగ్రత్తలు తీసుకోవాలి. కాబట్టి పోషకాహారం తీసుకుంటూ మంచి నిద్ర, వ్యాయామం ఉండేలా చూసుకోవాలి. నిరంతరం బిపి, బ్లడ్ షుగర్, అధిక బరువు, కొలెస్ట్రాల్ స్థాయిలను పరీక్షించుకోవాలి. ఇలా చేయటం వల్ల వాటి బారి నుంచి తప్పించుకునే అవకాశం పరిశోధకులు చెబుతున్నారు. □

# వంటకు ఏ నూనె మేలు..

ఆరోగ్యంగా ఉండాలని మార్కెట్‌లోకి వచ్చిన అన్ని రకాల నూనెలను వాడేస్తుంటారు. కాని ఏది మేలు చేస్తుంది అనేది తెలియదు. మరి ఏది మంచిదో తెలుసుకుందామా..



* **వేరు శెనగ..** దీంట్లో విటమిన్ ఇ, మోనో శాచురేటెడ్, ఒమేగా 6 యాసిడ్లు ఎక్కువగా ఉంటాయి. కంటిచూపునూ రక్త సరఫరాను మెరుగుపరుస్తుంది.
* **.నువ్వుల నూనె..** ఇతర వాటితో పోలిస్తే ఇది ఆహారం సులువుగా జీర్ణం కావడానికి సాయపడుతుంది. ఇందులో ఫ్యాటీయాసిడ్లు ఎక్కువ. దీనిలోని యాటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కీళ్లు, వంటి నొప్పులను తగ్గిస్తాయి.
* **సన్ ఫ్లవర్ నూనె ..** దీనిలో శాచురేటెడ్ ఫ్యాటీయాసిడ్లు తక్కువ. మోనోశాచ్చురేటెడ్, పాలీ అన్ శాచురేటెడ్ కొవ్వులు చాలా ఎక్కువ. కాబట్టి ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. దీంట్లో ఉండే యాసిడ్లు రక్తంలో కొవ్వు తగ్గేందుకు తోడ్పడతాయి.
* **ఆవ నూనె..** ఆరోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. దీంట్లో ఒమేగా 3 ఫ్యాటీయాసిడ్లు ఉంటాయి. కాలేయం చుట్టూ కొవ్వు ఏర్పడకుండా చేస్తుంది. ఇది చర్మాన్ని కాంతిమంతంగా మారుస్తుంది. □

# అరటిపండు ఎంత మంచిదో !



ఏడాది పొడవునా దొరికేదీ, అందరికీ అందుబాటులో ఉందేది, ఎంతగానో మేలు చేసేది ఏదంటే.. అది కచ్చితంగా అరటిపండే ఈ పండు తినడం వల్ల ఎన్నెన్ని ప్రయోనాలున్నాయో చూడండి. పొటాషియం, మెగ్నీషియం, మాంగనీస్, రిబోఫ్లేవిన్ ఫొలేట్, కాపర్, పీచు, బి 6, సి-విటమిన్లతో ఇది మంచి పోషకాహారం. తిన్న ఆహారాన్ని త్వరగా జీర్ణం చేస్తుంది రక్తపోటును అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బులను రానివ్వదు. మనసుకు ఆహ్లాదం కలిగిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. ఇందులోని యంటీఆక్సిడెంట్స్ నొప్పి, వాపులను తగ్గించి.. మొత్తంగా శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. హార్మోన్లను క్రమబద్ధం చేస్తుంది. అరటిపండు మూత్రపిండాల్లో సమస్యలను నివారిస్తుంది. వ్యాయామం చేసిన తర్వాత ఒక అరటిపండు తినడం అలవాటు చేసుకుంటే నీరసం తగ్గి, తక్షణ శక్తి వస్తుంది. ఇంత మేలు చేసే అరటిపండు ఎంతో రుచిగా కూడా ఉంటుంది. కనుక ఇష్టంగానే తినేయొచ్చు. దీన్ని ఓట్‌మీల్, మిల్క్‌షేక్, స్మూథీ, సలాడ్స్‌లోనూ వేసుకోవచ్చు. స్వీట్లు చేయొచ్చు. ఇన్ని లాభ్యాలున్నప్పటికెఈ అలుర్జీలు, ఉబ్బసం, సైనస్ లాంటి ఇబ్బందులేమైనా ఉండి బాధపడుతుంటే మాత్రం అరటిపండుకు దూరంగానే ఉండాలి. □

# ఎండలో మొక్కలు జాగ్రత్త..

**ఎండలు మొదలయ్యాయి అలా కాసేపు బయటికి వెళ్లొస్తే శరీరం తట్టుకోలేక పోతోంది కదూ. మనకే ఇలా ఉంటే పాపం.. రోజంతా ఎండలో ఉండే పెరటి మొక్కల పరిస్థితేంటి? వాటినీ జాగ్రత్తగా కాపాడుకోవాలి మరి!**



* మొక్కలకు ఈ కాలంలో సహజంగానే ఎక్కువ నీరు అవసరమవుతుంది. అలాగని పని అయిపోతుంది కదా అని ఒక్కసారే ఎక్కువ నీటిని పోసేయొద్దు. మొక్కలు చనిపోతాయి. మొక్కలు తీరును బట్టి నీటిని అందిస్తుండాలి. అలానే కుండీలు మార్చడం, మట్టిని వదులు చేయడం వంటివన్నీ ఇప్పుడు చేయకపోతేనే మేలు. అయితే ప్రూనింగ్ మాత్రం చేయొచ్చు. అంటే బాగా పెరిగిన, ఎండిన కొమ్మలను కత్తిరించడం అన్నమాట. ఇది మొక్క పెరుగుదలను ప్రోత్సహించడమే కాదు. ఎండ వేడిని తట్టుకునే శక్తినీ ఇస్తుంది.
* ఈ కాలంలో మొక్కలకు నీళ్లెన్ని పోసినా త్వరగా ఆవిరైపోతాయి. లేదా తొట్టెకు ఉండే రంధ్రాలు ద్వారా బయటకు వచ్చేస్తాయి. అందుకే ఉదయాన్నే, సూర్యుడి ప్రభావం తగ్గాక రెండు సార్లు నీటిని అందిస్తే మేలు. కుదరదు అనిపిస్తే.. కావాల్సినప్పుడల్లా నీటిని తీసుకునేలా మొక్కల కోసం కొన్ని పరికరాలు వస్తున్నాయి. వాటిని తెచ్చిపెట్టుకున్నా మంచిదే. లేదా చెక్క పొట్టును మొక్క మొదళ్లలో చల్లండి. అధిక వేడిమిని తట్టుకునేలా చేయడంలో ఇది చాలా బాగా సాయపడుతుంది.
* మొక్కలు ఆరోగ్యంగా ఎదగాలంటే తగిన పోషణ తప్పనిసరి. వీలున్నంత వరకూ ఇంటి వృథాని కంపోస్ట్‌గా మార్చి అందిస్తే మంచిది. ఏవైనా సమస్యలు ఎదురైనా ఈ కాలం రసాయన ఎరువుల జోలికి పోకపోవడమే మేలు. బదులుగా సహజ ఎరువులను

# జుట్టు మెరవాలంటే..



**కేశాలు ఆరోగ్యంగా ఎదగాలంటే ఆహారం ద్వారా అందించే పోషకాలతో పాటు హెయిర్ మాస్క్‌ల ద్వారా కూడా బయట నుంచి పోషణ అందించాలి. ఇవి అలాంటివే..**

**.. స్ట్రాబెర్రీలతో...**

**కావాల్సినవి :** స్ట్రాబెర్రీలు- (జుట్టు పొడవుని బట్టి సరిపడినన్ని) , కొబ్బరినూనె - ఒక చెంచా, తేనె-ఒక చెంచా .

**తయారీ :...** పైన చెప్పిన పదార్థాలన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా మిక్స్ చేయాలి. తర్వాత జుట్టుకి అప్లై చేసి కాసేపు అరనివ్వాలి. గోరువెచ్చగా ఉన్న నీళ్లతో శుభ్రం చేసుకుంటే సరి. నిగనిగలాడే కురులే కాదు. .చక్కటి సువాసన కూడా వస్తుంది.

**పెరుగుతో...**



**కావాల్సినవి :** తేనె-అరకప్పు, పెరుగు-అరకప్పు, బాదం నూనె- ఒక చెంచా.

**తయారీ :** ఇవన్నీ ఒక బౌల్‌లో తీసుకుని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకు రాసి ఇరవై నిమిషాలు ఆరనివ్వాలి. తర్వాత తక్కువ గాఢత ఉన్న షాంపూతో తలస్నానం చేయాలి.

**మందారతో...**



కప్పుకి సరిపడా మందార పూల రేకుల్ని తీసుకొని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే ఆ మిశ్రమాన్ని మెత్తగా చేసి దానికి ఆలివ్‌నూనెని జత చేసి మాడుకి రాయాలి. గంట తర్వాత శుభ్రంగా నీటితో కడిగేయాలి. ఇలా చేస్తే కేశాలు మెత్తబడటమే కాక మెరుపును కూడా సంతరించుకుంటాయి. ఇవే కాకుండా ఇతరత్రా వివిధ రకాల హెయిర్‌మాస్క్‌లు ప్రయత్నించవచ్చు. అయితే మనకి ఏది నప్పుతుంది. అనేది సొంతంగా నిర్ణయించేసుకోకుండా సౌందర్య నిపుణుల సలహాలు తీసుకోవడం ఉత్తమం. □

# జాజికాయ



జాజికాయ ఎక్కువ మోతాదులో తీసుకుంటే మత్తుమందులా హాని చేస్తుంది. చెవి, ముక్కు నాలుకల ఘ్రాణ శక్తి తగ్గుతుంది. ఉద్వేగాలు పెరుగుతాయి. మానసిక అనారోగ్యం కలుగుతుంది. దానికి బానిసలవుతారు. ఇన్ని ఇబ్బందులున్నాయని తెలిశాక. జాజికాయ వీలైనంత తగ్గించడమో, అసలే మానేయడమో చేస్తే మేలు కదా! □

# కరుణించే దైవం వరుణుడు

ఆధ్యాత్మికం



**సకల జీవరాశికీ మేలు చేసేది భగవంతుడు ఒక్కడే. కరువు కాటకాలు సంభవిస్తే దేవుడికే మొర పెట్టుకుంటారు.** చెట్టుకో, పుట్టకో, రాయికో మొక్కుకుంటారు. పూజలు చేస్తారు. విరాటపర్వం చదువుతారు. కష్టాల నుంచి విముక్తి ప్రసాదించమని భక్తిశ్రద్ధలతో ప్రార్థిస్తారు. మన మొర ఆలకించేది, కరువు లేకుండా కరుణించేది వరుణుడే. ఈ లోకాన్ని సదా సంరక్షించే వరుణదేవుడి కరుణ అందరూ పొందాలి. పడమటి దిక్కుకు పాలిస్తూ తెల్లని, చల్లనివాడైన వరుణుడి ప్రస్తావన భారత, విష్ణు ధర్మోత్తర పురాణాలోన కనిపిస్తుంది. ఈ జలాధిదేవత మనల్ని కరుణించాలంటే.. నీళ్లను జాగ్రత్తగా వినియోగిస్తూ జలసంపదను వృద్ధిచేయాలి. జలాన్ని పూజించాలి. మేఘాలు వరుణుడి అధీననంట ఉంటాయి. వరుణుడు వర్షాలు కురిపించంలో సిద్ధహస్తుడే కానీ, నీళ్లను నిర్లక్ష్యంచేస్తే ఆగ్రహిస్తాడని గ్రహించాలి. వరుణుడు శాంతస్వభావం గల దైవం. ఈ స్వామికి నక్షత్రాలు నేత్రాలని, వాటితో విశ్వాన్ని గమనిస్తూ.. ఎక్కడ కరువు సంభవించినా తక్షణం కరుణ చూపిస్తాడని పురాణ కథలు చెబుతున్నాయి. వరుణదేవుడు సముద్రగర్భంలో విశ్వకర్మ నిర్మించిన మణిమయ మందిరంలో కొలువుదీరి ఉంటాడు. ఓం జలబింబాయ విద్మ హే నీల పురుషాయ ధీమహి తన్నో వరుణః ప్రచోదయాత్ అనే మంత్రంతో ఈ జలాధిదేవతను స్మరించాలి. పుష్కరుడు, మనువు.. వరుణుడి సంతానం వరుణ దేవుడు చతుర్భుజాలతో దర్శనమిస్తాడు. భక్తితో ప్రార్థిస్తే ఇట్టే కరిగిపోయే దయామూర్తి. ఆ స్వామి కరుణిస్తే అకాల వర్షాలు రావు. అతివృష్టీ, అనావృష్టీ ఉండవు. సకల సౌభాగ్యాలూ చేకూరతాయి.

-ఎల్ ప్రఫుల్ల చంద్ర

# యుక్త వయసు నుంచీ..

**కొంత మంది పిల్లలు కాలేజీ నుంచి వచ్చిన వేంటనేకనీసం ముఖం కడగరు. ఈ అలవాటు మానుకోమని చెప్పినా వినదు. కానీ యుక్త వయసులో చర్మసంరక్షణపై శ్రద్ధ వహిస్తేనే.. భవిష్యత్తులో అందంగా, ఆరోగ్యంగా ఉండొచ్చు. ఇందుకోసం వారికెలా అవగాహన కల్పించాలంటే..**



◆. ఎదుగుతోన్న పిల్లల్లో హార్మోన్ల హెచ్చు తగ్గులు సహజం. ఈ మార్పునకు చదువుల ఒత్తిడి తోడైతే చర్మం ప్రభావితమవుతుంది. దీంతో మొటిమలు, బ్లాక్, వైట్ హెడ్స్ వంటివి మొదలవుతాయి. ప్రాథమిక దశలోనే వీటిని నిరోధించకపోతే అది శాశ్వత సమస్యగా మారొచ్చు. ఈ ఇబ్బందిని దాటేయాలంటే.. ఒత్తిడి తగ్గించుకోవడం, పరిశుభ్రత పాటించడం, ఆరోగ్యకరమైన ఆహారపుటవాట్లు చేసుకోవడం తప్పనిసరని వారికి వివరించండి. క్రమంగా దాన్ని పాటిస్తారు.

◆స్కూల్, కాలేజీ నుంచి వచ్చిన వెంటనే స్నానం చేయమనాలి. లేదంటే ఉదయం నుంచీ ముఖంపై పేరుకున్న మురికీ, చెమట వల్ల చర్మం ఎలా ప్రభావితమవుతుందో చెప్పాలి. యుక్తవయసుకొచ్చేసరికి వారిది ఎలాంటి చర్మతత్త్వమో అర్థమవుతుంది. దానికి అనుగుణంగా సబ్బు లేదా ఫేస్‌వాష్‌ను ఎంపిక చేసిస్తే సరి. చర్మం ఆరోగ్యకరంగా ఉంటుంది.

◆. ఈ రోజుల్లో రసాయనాల్లేని, గాఢత తక్కువ క్లెన్సర్స్ లభ్యమవుతున్నాయినప్పుడు. ఉదయాన్నే ముఖం మైల్డ్ క్లెన్సర్‌తో శుభ్రపరుచుకోమనండి. ఇవి చర్మరంధ్రాల్లో మురికిని దూరం చేస్తుంది. ముఖం కడిగాక తడిగా ఉన్నప్పుడే మాయిశ్చరైజర్, ఆరాక సన్‌స్క్రీన్ రాయించాలి. ఎండ, దుమ్ము ప్రభావం పడకుండా ఇవి చర్మాన్ని సంరక్షిస్తాయి. రాత్రి నిద్రకు ముందు ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాసే అలవాటు చేయాలి.

◆ టీనేజీ వయసులో అమ్మాయిలకు మేకప్‌పై మోజు ఉంటుంది. మితిమీరి ప్రయత్నిస్తే వాటిల్లో రసాయనాలు.. చర్మానికి హాని కలిగిస్తాయన్న విషయం వివరించండి. సేంద్రియ ఉత్పత్తులు ఎంపిక, సహజ పదార్థాల వినియోగం.. తెలిసేలా చేయండి. వారు దాన్ని కొనసాగిస్తారు.

◆ వారానికి రెండు లేదా మూడుసార్లు తలస్నానం చేస్తే చుండ్రు రాదని చెప్పాలి. రోజులో కనీసం రెండు లీటర్ల నీటిని తాగడం, పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవడం అలవాటు చేస్తే చాలు. వారి ఆరోగ్యంతోపాటు యుక్తవయసులో ఎదురయ్యే చర్మ సమస్యలకూ.. చెక్ పెట్టొచ్చు. □



# నేడే హైటెన్షన్ మ్యాచ్

### ఆర్సీబి-సిఎస్‌కె మధ్య తొలి ఉత్కంఠ పోరు

### ఐపిఎల్-2024కు ఏర్పాట్లు పూర్తి

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** విశ్వవ్యాప్తంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజను 17 మ్యాచ్‌లో నేడు ప్రారంభం కానున్నాయి. దీనికి సంబంధించి ఇండియన్ ప్రీమియర్ లీగ్ బోర్డు, భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. ప్రపంచంలోనే అతి పెద్ద క్రికెట్ లీగ్ పోటీలుగా గుర్తింపు పొందిన ఐపీఎల్‌కు సంబంధించి ఈ నెల 22వ తేదీ నుండి ఏప్రిల్ 7వ తేదీ వరకూ జరుగుతున్నాయి. తొలి నాలుగు రోజుల్లోనే 10 జట్లు ఒక్కో మ్యాచ్ ఆడనున్నాయి. మొత్తంగా తొలి విడతకు సంబంధించి ఈ 15 రోజుల్లో 21 మ్యాచ్‌లు జరగనున్నాయి. నాలుగు రోజులు మాత్రం డబుల్ హెడర్స్ అంటే ఒక రోజే రెండు మ్యాచ్‌లు ఉండనున్నాయి. డబుల్ హెడర్ ఉన్న రోజుల్లో మధ్యాహ్నం 3.30 గంటలకు మ్యాచ్ ప్రారంభం అవుతుంది. మిగిలిన రోజుల్లో జరిగే మ్యాచ్‌లు రాత్రి 7.30 గంటలకు మొదలవుతాయి. ఈ లీగ్‌లో 10 జట్లు ఒకదానితో ఒకటి రెండు సార్లు తలపడతాయి. ఇందులో మొదటి 4 జట్లు ప్లేఆఫ్‌కు అర్హత సాధిస్తాయి. సీజన్ ప్రారంభం రోజు ఈ నెల 22వ తేదీన చెన్నై చిదంబరం స్టేడియంలో గ్రాండ్ ఓపెనింగ్ సిర్మనీ నిర్వహిస్తోంది. మ్యాచ్ ప్రారంభానికి ముందు అంటే మార్చి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు ఈ వెంట్ ప్రారంభం కానుంది. ఈ ఈవెంట్‌లో భారీ లైటింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది. అలాగే ఈ ఐపీఎల్ ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సింగర్, ఆస్కార్ అవార్డు విజేత ఏఆర్ రెహమాన్, సింగర్ సోనూ నిగమ్ పాల్గొననున్నారు. వీరితో పాటు, బాలీవుడ్ స్టార్స్ అక్షయ్ కుమార్, టైగర్ జాకీ ష్రాఫ్ కూడా ఓపెనింగ్ ఈవెంట్‌లో పాల్గొని సందడి చేయనున్నారు. ఈవెంట్ అనంతరం సిఎస్‌కెకు, ఆర్సీబీకి మధ్య మ్యాచ్‌తో ఐపీఎల్ 17వ సీజన్ ప్రారంభం కానుంది. అసలే హై వోల్టేజ్‌గా భావిస్తున్న చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె)కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మధ్య మ్యాచ్, మామూలుగానే చెన్నై సూపర్ కింగ్స్‌కు రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) మ్యాచ్‌కు ఫ్యాన్స్ ఫీవర్ ఎక్కువ. ఈ నేపథ్యంలో ఇప్పుడు అందరి దృష్టి తొలి మ్యాచ్‌పై పడింది.

## ఐపిఎల్‌లో ఛీర్ లీడర్సే

# స్పెషల్ అట్రాక్షన్

### వీరి సెలక్షన్ అంత ఈజీ కాదు




**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ మంతా ఎప్పుడా ఎప్పుడా అని ఆసక్తికరంగా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్ మ్యాచ్‌లు నేడు ప్రారంభం కాబోతున్నాయి. ఈ నెల 22 నుండి మొదలయ్యే ఈ మ్యాచ్‌ల్లో ఆడే జట్లు తరపున ఛీర్ లీడర్స్ కూడా అందమైన విన్యాసాలతే అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఇక ప్రపంచంలోనే రిచెస్ట్ స్పోర్ట్స్ లీగ్‌లో (ఐపీఎల్) ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఒకటి. ఐపీఎల్ అనగానే స్టేడియం దాటే సిక్సులు, గాల్లో ఎగిరే వికెట్లు, కళ్లు చెదిరే క్యాచ్‌లే కాకుండా బౌండరీ లైన్ వద్ద అందంగా డ్యాన్స్ చేసి ప్రేక్షకులను ఉత్సాహపరిచే చీర్ లీడర్స్ కూడా ఒక భాగమే. ప్రతీ ఐపీఎల్ సీజనులో ఛీర్ లీడర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటారు. తమ జట్టు సాధించిన ప్రతీ బౌండరీ, వికెట్‌ను అదిరిపోయే స్టెప్పులతో సెలబ్రేట్ చేస్తారు. అంతేకాకుండా ఈ అందమైన భామల ఎంపిక, వారికి ఇచ్చే రెమ్యూనరేషన్, ఇతర సౌకర్యాలను గూర్చి తెలుసుకుంటే ఆసక్తికరంగా ఉంటాయి.

సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లోనూ ప్రేక్షకులను ఉత్సాహపరిచే ఛీర్ లీడర్స్‌గా మారడం అంత సులభం కాదు. వీరి ఎంపిక కూడా మామూలుగా ఉండదు. డ్యాన్సు, మోడలింగ్, ప్రేక్షకుల ముందు పర్ఫార్మ్ చేయడంలో అనుభం ఆధారంగా వీరిని ఎంపిక చేస్తారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో పాల్గొనే ఛీర్ లీడర్ రోల్‌కి ఆడిషన్ చేస్తున్నప్పుడు అభ్యర్థులు ప్రిపేర్డ్ పర్ఫార్మెన్స్‌తో సిద్ధంగా ఉండాలి. ఆడిషన్‌లో సెలక్ట్ అయిన తర్వాతనే ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ప్రేక్షకులను అలరించే రోల్ లభిస్తుంది. సాధారణంగా ప్రతీ మ్యాచ్‌లో ఛీర్ లీడర్స్‌కు మంచి రెమ్యూనరేషన్ లభిస్తుంది. ఛీర్ లీడర్‌లు ఒక్కో మ్యాచ్‌కి దాదాపు 14 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకూ అందుకుంటారు. అయితే ఈ మొత్తం ఆయా ఫ్రాంచైజీలను బట్టి మారుతూ ఉంటుందని తెలుస్తోంది. అందరూ ఒకే మొత్తాన్ని ఆఫర్ చేయకపోవచ్చని కూడా చెబుతున్నారు. ఇక చెన్నై సూపర్ కింగ్స్, పంజాబ్ కింగ్స్,

సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ వంటి జట్లు తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 12 వేల రూపాయలకు పైగా చెల్లిస్తాయి. ముంబాయి ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు జట్టు దాదాపు 20 వేల రూపాయలు చొప్పున ఇస్తాయని సమాచారం. అత్యధికంగా కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ తమ ఛీర్ లీడర్‌లకు ఒక్కో మ్యాచ్‌కు 24 వేల రూపాయల నుండి 25 వేల రూపాయల మధ్య చెల్లిస్తుంది. చాలా మంది ఛీర్ లీడర్‌లు విదేశాల నుంచే వస్తుంటారు. దీంతో వీరికి రెమ్యూనరేషన్‌తో పాటు, భారత్‌లో ఉన్న సమయంలో విలాసవంతమైన వసతి, రోజువారీ ఆహారం, ఇతర సౌకర్యాలు వంటి ప్రయోజనాలు లభిస్తాయి. ఈ ఖర్చులను ఆయా ఫ్రాంచైజీలే భరిస్తాయి. తమ క్రికెట్ జట్టు బాగా రాణిస్తే ఈ ఆదాయంతో పాటు, ఛీర్ లీడర్‌లకు ప్రత్యేకంగా కొంత బోనస్ అమౌంట్ అందచేస్తారని తెలుస్తోంది. అంతే కాకుండా టోరీన గెలిచిన తర్వాత కూడా కొంత డబ్బు ఇచ్చే అవకాశాలు ఉన్నాయని ఫ్రాంచైజీలు చెబుతున్నాయి.

ఆట




## ఐపిఎల్‌లో

# కొత్త రూల్స్

### జట్ల మధ్య పోరు రసవత్తరంగా మార్చే యత్నం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** యావత్ క్రికెట్ ప్రేమికులు ఎప్పుడెప్పుడా అని కళ్లు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న ఇండియన్ ప్రీమియరల్ లీగ్ (ఐపీఎల్) సీజను 17 నేటి నుండి ప్రారంభం కానున్నాయి. అయితే ఈ మ్యాచ్‌లను రసవత్తరంగా మార్చేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ ఇండియా (బిసీసీఐ) ప్రయత్నం చేస్తోంది. తొలి మ్యాచ్‌లోనే రెండు జట్ల మధ్య జరిగే భీకర పోరుతో హైటెక్షన్ నెలకొననుంది. ఈ నెల 22న తొలి మ్యాచ్ చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్‌కె), రాయల్ చాలెంజర్స్ బెంగుళూరు (ఆర్సీబీ) జట్లు తలపడడంతో ఈ మ్యాచ్‌పై భారీ హైప్ నెలకొంది. ఇప్పటికే ఈ మ్యాచ్ కోసం బెంగుళూరు జట్టు చెన్నై చేరుకుంది. మరోవైపు సొంతగడ్డపై చెన్నై చెలరేగడానికి సిద్ధంగా ఉంది. ఈ విధంగా ఐపీఎల్ సీజన్ మొత్తం వివిధ జట్ల మధ్య హాట్ హాట్‌గా పోటీ నెలకొంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు ఈ సారి ఐపీఎల్ మ్యాచ్‌ల్లో కొత్త నిబంధనలు తెరముందుకు తెచ్చింది. ఈ ఐపీఎల్‌లో బ్యాట్, బాల్ మధ్య పోరు రసవత్తరంగా మార్చే ప్రయత్నం చేసేందుకు ఈ కొత్త రూల్స్‌ను ప్రవేశపెట్టింది. ఒక ఓవర్లో ఫాస్ట్ బౌలర్లకు రెండు బౌన్సర్లు సంధించేందుకు అనుమతించింది. ఇప్పటి వరకూ ఫాస్ట్ బౌలర్లు క్రికెట్‌లో ఒక ఓవర్లో ఒక్క బౌన్సర్ మాత్రమే వేసే రూల్ ఉంది. ఈ ఏడాది జరిగిన సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ప్రయోగాత్మకంగా ప్రతీ ఓవర్‌లో రెండు బౌన్సర్లకు ఛాన్స్ వర్తింప చేసే అవకాశాన్ని ఇచ్చారు. ఈ రూల్ విజయవంతం కావడంతో ఇండియన్ ప్రీమియర్ లీగ్-2024, సీజన్ 17 నుండి కొనసాగనుందని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా స్పష్టం చేసింది. అలాగే ఐపీఎల్ 2024 మ్యాచ్‌ల సమయంలో స్టంపింగ్ కోసం రిఫరల్ అభ్యర్థించబడినప్పుడు క్యాచ్‌ను చెక్ చేసే నియమాన్ని కొనసాగించాలని భారత్ క్రికెట్ కంట్రోల్ ఆఫ్ ఇండియా ఎంచుకుంది. ఈ నిర్ణయం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) నిబంధనలకు లోబడి లేదు. స్టంపింగ్ నిర్ణయాలను ఖరారు చేసే ముందు క్యాచ్‌ల కోసం చెక్‌లను చేర్చడం ద్వారా బిసిసిఐ ఫీల్డింగ్ వైపు నిష్పక్షపాతంగా ఉండేలా చూస్తుంది. ఇక జూన్ నెలలో జరగబోయే టీ20 వరల్డ్ కప్‌కు ఐసిసి మరోసారి స్టాప్ క్లాక్ రూల్‌ను తీసువచ్చింది. అయితే ఈ రూల్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వర్తించదు. ఓవర్‌కు ఓవర్‌కు మధ్య 60 సెకండ్ల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదన్న రూల్ తెచ్చింది. బౌలింగ్ టీమ్ ఒక ఓవర్ వేసిన తర్వాత నిముషం లోపు తర్వాతి ఓవర్ స్టార్ట్ చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం స్టాప్ క్లాక్‌ను ఉపయోగిస్తారు. ఒక వేళ ఇన్నింగ్స్‌లో మూడు సార్లు 60 సెకండ్ల రూల్‌ను బ్రేక్ చేస్తే బౌలింగ్ టీమ్‌కు ఐదు రన్స్ పెనాల్టీ విధించి వాటిని బ్యాటింగ్ టీమ్ స్కోరులో జత చేరుస్తారు. వీటితో పాటు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ 17వ సీజన్‌లో మరో కొత్త టెక్నాలజీని అమలు చేయనున్నారు. ఎంపైర్లు తీసుకునే నిర్ణయాల్లో మరింత కచ్చితత్వాన్ని, వేగాన్ని పెంచడానికి స్మార్ట్ రీప్లే సిస్టమ్‌ను అమలు చేయనున్నారు.

## వరల్డ్ హాకీ ఫెడరేషన్ ర్యాంకింగ్స్‌లో భారత్‌కు రెండో స్థానం

**హైదరాబాద్, మార్చి 21, ప్రభాతవార్త:** ప్రపంచ హాకీ సమాఖ్య విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో భారత పురుషుల, మహిళల జట్లు రెండో స్థానంలో నిలిచాయి. భారత్ పురుషుల జట్టు ఒమన్, మలేషియాతో పాటు, రెండో స్థానంలో నిలిచింది. మూడు జట్లు 1400 పాయింట్లతో సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచాయి. ఇటీవలే ఆసియా చాంపియన్ షిప్‌ని గెలుచుకున్న భారత్ మస్కట్‌లో జరిగిన ప్రపంచ కప్‌లో ఐదో స్థానానికే పరిమతమైంది. మరోవైపు ఒమన్ తొలి ప్రపంచకప్‌లోనే కాంస్య పతాన్ని గెలుచుకుంది. వరల్డ్ కప్‌లో రన్నరప్‌గా నిలిచిన మలేషియా ఆసియా చాంపియన్ షిప్‌లో నాలుగో స్థానానికి పరిమితమైంది. ఇక వరల్డ్ కప్ చాంపియన్ షిప్‌లో విజయం సాధించడమే కాకుండా, యూరోపియన్ చాంపియన్ షిప్ గెలుచుకున్న నెదర్లాండ్స్ తొలి స్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ర్యాంగింగ్స్‌లో తొలిస్థానానికి ఎగబాకింది. మరోవైపు తలో 1350 పాయింట్లతో పోలాండ్, ఈజిప్ట్ ఐదో స్థానంలో నిలిచాయి. వరల్డ్ చాంపియన్ షిప్‌లో పోలాండ్ కాంస్య పతకాన్ని కోల్పోగా, ఈజిప్ట్ ఆరో స్థానంతో సరిపెట్టుకుంది. 1200 పాయింట్లతో ట్రినిడాడ్, కెన్యా ఏడో స్థానంలో ఉన్నాయి. ప్రపంచ కప్ ఛాలెంజర్ ట్రోఫీని గెలుచుకున్న పాక్ 1150 పాయింట్లతో తొమ్మిదో స్థానంలో, 1100 పాయింట్లతో ఆస్ట్రేలియా టాప్ 10లో చోటు దక్కించుకుంది. మరోవైపు వరల్డ్ కప్, యూరోపియన్ చాంపియన్ షిప్ టైటిల్స్ గెలుచుకున్న నెదర్లాండ్స్ మహిళల జట్టు ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో నిలిచింది. 1750 పాయింట్లతో ఉరుగ్వే, సౌతాఫ్రికా నాలుగో స్థానంలో నిలిచాయి. 1250 పాయింట్లతో మలేషియా ఆరో స్థానంలో ఉంది. చెరో 1200 పాయింట్లతో ఉక్రెయిన్, న్యూజిలాండ్, యూఎస్ ఏడో స్థానంలో ఉన్నాయి. 1150 పాయింట్లతో నమీబియా పదో స్థానానికి పరిమితమైంది.



# 'ఫెడ్' జోష్..సూచీల ర్యాలీ

## దమానీ కంపెనీల్లో బుల్లిష్ రేటింగ్

**ముంబై, మార్చి 21:** రాధాకిషన్ దమానీ దేశంలో అవెన్యూ సూపర్ మార్ట్స్ కింద డీమార్ట్ పేరుతో రిటైల్ స్టోర్లను దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. గురువారం మార్కెట్లో పెట్టుబడి దారుల ఫోకస్ ఈ కంపెనీ షేర్లపై ఉంది. ప్రారంభ ట్రేడింగ్‌లో కంపెనీషేర్లు 3శాతం పడిపోయి రూ.4,175.05 వద్ద ట్రేడవుతున్నాయి. రానున్న రోజుల్లో ఈ స్టాక్ మరింత పెరగవచ్చని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. బ్రోకరేజ్ సంస్థ సిఎల్ఎస్ఇ అవెన్యూ సూపర్ మార్ట్స్ లిమిటెడ్ షేర్లపై 'బై' ఇచ్చింది. ఈ క్రమంలో షేర్ టార్గెట్ ధరను రూ.5,107గా నిర్ణయించింది. ఇది ప్రస్తుత మార్కెట్ ధర కంటే దాదాపు 22 శాతం అధికం. రానున్న కాలంలో దేశంలో డీమార్ట్ స్టోర్ల సంఖ్య ప్రస్తుతం ఉన్న 341 నుంచి మూడు రెట్లు పెరుగుతాయని సిఎల్ఎస్ఎ అంచనా వేసింది. కంపెనీ చైన్‌లు కొత్త రాష్ట్రాలతో పాటు ఇప్పటికే ఉన్న రాష్ట్రాల్లోనూ తమ ఉనికిని విస్తరిస్తున్నాయి. అవెన్యూ సూపర్‌మార్ట్స్ స్టాక్‌లో తదుపరి దశ వృద్ధిని ప్రైవేట్ లేబుల్‌లు ముందుకు తీసుకువెళతాయని కూడా సిఎల్ఎస్ఇ ఆశిస్తోంది. స్టాక్‌ను ట్రాక్ చేస్తున్న 26 మంది నిపుణుల్లో, 11 మంది స్టాక్‌పై 'బై' రేటింగ్ అందించారు. ఆరుగురు హోల్డ్ రేటింగ్ ఇవ్వగా మిగిలిన 9మంది షేర్లను విక్రయించాలని సూచిస్తున్నారు. గడచిన యేడాది కాలంలో డీమార్ట్ స్టాక్ దాదాపు 22శాతం ర్యాలీని నమోదు చేసింది. కంపెనీ వ్యాపారం విషయానికి వస్తే, రాధాకిషన్ దమానీ, అతని కుటుం బం మద్దతుతో నడుస్తున్న డీమార్ట్ రిటైల్ స్టోర్స్ ప్రాథమిక గృహ, పర్సనల్ కేర్ ఉత్పత్తులను రిటైల్ చేస్తోంది. కంపెనీ తన స్టోర్లను దేశవ్యాప్తం గా మహారాష్ట్ర, గుజరాత్, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఎన్‌సిఆర్, తమిళనాడు, పంజాబ్, రాజస్థాన్‌లలో కలిగి ఉంది.




**ముంబై, మార్చి 21:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో సూచీలు రాణించాయి. కీలక వడ్డీరేట్లను స్థిరంగా కొనసాగిస్తూనే, ఈ యేడాది మూడుసార్లు వడ్డీ రేట్ల తగ్గింపు ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతాలు ఇవ్వడం సెంటిమెంట్‌ను బలపరించింది. ఉదయం సెన్సెక్స్ 72,507.36 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమై చివరికి లాభాల్లో ముగిసింది. ఇంట్రాడేలో 72,416.03-72,882.46 పాయింట్ల వద్ద చలించిన సూచి చివరికి సెన్సెక్స్ 539.50 పాయింట్లు పెరిగి 72,641.19 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 175.70 పాయింట్లు పెరిగి 22,014.80 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.15గా ఉంది.



భారతీ ఎయిర్‌టెల్, మారుతి సుజుకీ, ఐసిఐసిఐ బ్యాంకు, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మినహా అన్ని షేర్లూ పుంజుకున్నాయి. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 85.73 డాలర్ల ఎగువన ట్రేడవుతుండగా, బంగారం గరిష్టస్థాయికి చేరింది. అమెరికా కేంద్ర బ్యాంకు తన ప్రామాణిక వడ్డీరేట్లలో ఎలాంటి మార్పు చేయలేదు. 23యేళ్ల గరిష్టస్థాయి అయిన 5.25-5.50శాతంగానే కొనసాగించింది. అయితే ప్రతికూల పరిస్థితులేవీ లేకపోతే జూన్ నుంచి వడ్డీరేట్లలో కోత ఉంటుందని ఫెడ్ చీఫ్ సంకేతం ఇచ్చారు. దీంతో ఈ యేడాది మూడుసార్లు వడ్డీరేట్లలో కోత ఉండొచ్చని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## దేశంలో ఇళ్ల డిమాండ్ పెంచుతున్న ఎన్నికలు : అనరాక్



**న్యూఢిల్లీ, మార్చి 21:** 2024 లోక్‌సభ ఎన్నికలు దేశంలో ఇళ్ల డిమాండ్‌ను పెంచుతాయని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెన్సీ సంస్థ అనరాక్ నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్నటువంటి సంస్కరణలు కూడా తర్వాత కొనసాగే అవకాశం ఉండడం, ప్రపంచ వ్యాప్తంగా అనేక సంస్థలు ఇండియా ఆర్థిక వ్యవస్థ బలంగా ఉంటుందని, జిడిపి వృద్ధి సానుకూలంగా ఉంటుందని పేర్కొనడంతో దేశంలో ఇళ్ల విక్రయాలు పుంజుకుంటాయని నివేదిక అంచనా వేసింది. గతంలోల 2014, 2019 ఎన్నికల సమయాల్లో ఇళ్ల విక్రయాలు గణనీయంగా పెరిగాయని నివేదిక పేర్కొంది. 2014లో మొదటి ఏడు నగరాలలో అమ్మకాలు దాదాపు 3.45లక్షల యూనిట్లకు చేరుకోగా, కొత్త లాంచ్‌లు దాదాపు 5.45 లక్షల యూనిట్లకు చేరుకున్నాయి. అదేవిధంగా 2019లో ఇళ్ల విక్రయాలు దాదాపు 2.61 లక్షల యూనిట్లకు పెరగ్గా, కొత్త లాంచ్‌లు 2.37 లక్షల యూనిట్లకు పెరిగాయి. అలాగే 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో ఇళ్ల విక్రయాలు పెరుగుతాయని అనరాక్ పేర్కొంది. ప్రస్తుతం ఐఎంఎఫ్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాబోయే కొన్ని సంవత్సరాల్లో భారత్ బలమైన జిడిపి వృద్ధిని సాధిస్తుందని పేర్కొనడం, ద్రవ్యోల్బణం కూడా బాగా నియంత్రణలో ఉండడంతో ఇళ్ల కొనుగోలుదారుల్లో ఆర్థిక ఆశావాదం, విశ్వాసాన్ని పెంచిందని నివేదిక తెలిపింది. ప్రస్తుతం ఉన్న పరిస్థితుల ప్రకారం, 2024లో అన్ని సంకేతాలు రెసిడెన్షియల్ మార్కెట్‌కు అనుకూలంగా ఉన్నాయని, ఈ సంవత్సరం ఇళ్ల విక్రయాలు, కొత్త లాంచ్‌లలో మరో గరిష్టస్థాయిని సృష్టించగలదని అనరాక్ గ్రూప్ తెలిపింది.

## 8 నెలల గరిష్టానికి తయారీ రంగం

**న్యూఢిల్లీ, మార్చి 21:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చిలో భారత వ్యాపార కార్యకలాపాలు ఎనిమిది నెలల గరిష్టానికి చేరాయి. ఆర్థికవ్యవస్థ వృద్ధి అత్యంత వేగంగా ఉండడమే దీనికి కారణం. ఎస్అండ్‌పి గ్లోబల్ ఆధ్వర్యంలో రూపొందించిన హెచ్ఎస్‌బిసి ఫ్లాష్ ఇండియా కాంపోజిట్ పర్చేజింగ్ మేనేజర్స్ ఇండెక్స్ (పిఎంఐ) ఫిబ్రవరిలో 60.6 పాయింట్ల నుంచి ప్రస్తుతం 61.3 పాయింట్లకు పెరిగింది. దేశంలో దాదాపు మూడున్నరేళ్లలోనే బలమైన తయారీ కారణంగా పిఎంఐ సూచి అత్యంత సానుకూలంగా ఉందని హెచ్ఎస్‌బిసి చీఫ్ ఇండియా ఎకనమిస్ట్ ప్రంజుల్ భండారి చెప్పారు. సంస్థలకు కొత్త ఆర్డర్లు మునుపటి నెలల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి. దేశీయంగానే కాకుండా ఎగుమతి ఆర్డర్ల రెండూ అధికంగానే ఉన్నాయని ప్రంజుల్ తెలిపారు. కొత్త ఆర్డర్లలో ప్రధానంగా ఫ్యాక్టరీ వస్తువులకు డిమాండ్ ఎక్కువగా ఉంది.



## 5జి డేటా వినియోగం ఎక్కువే..

**ముంబై, మార్చి 21:** భారత్‌లో5జి వినియోగదారులు భారీగా డేటాను వాడేస్తున్నారని ప్రముఖ టెలికం గేర్ తయారీ కంపెనీ నోకియా తన నివేదికలో వెల్లడించింది. 2022 అక్టోబర్‌లో దేశీయంగా 5జి నెట్‌వర్క్ సేవలు ప్రారంభమయ్యాయి. అప్పటి నుంచి 4జి వినియోగదారులతో పోలిస్తే 5జి సబ్‌స్క్రైబర్లు 3.6 రెట్లు ఎక్కువ మొబైల్‌డేటాను వినియోగిస్తున్నారు. 'మొబైల్ బ్రాడ్‌బ్యాండ్ ఇండెక్స్' పేరుతో నోకియా విడుదల చేసిన నివేదికప్రకారం, 2023లో మొత్తండేటా ట్రాఫిక్‌లో 15శాతం 5జిదే కావడం విశేషం. 'గడచిన ఐదేళ్ల కాలంలో వినియోగదారులు యేడాదికి 26శాతం వృద్ధితో నెలకు 17.4 ఎక్సాబైట్‌ల డేటాను వినియోగిస్తున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధిక డేటా వినియోగంలో ఒకటి. సగటున ఒక వ్యక్తి నెలకు 24జిబిల డేటాను వాడుతున్నాడు. ఇది భారత్‌లో డేటా వినియోగం అత్యధికంగా ఉందని సూచిస్తోందని' నోకియా ఇండియా, మార్కెటింగ్, కార్పొరేట్ వ్యవహారాలశాఖ వెల్లడించింది. దేశంలో 5జి ట్రాఫిక్ ఉన్న టెలికం సర్కిళ్లలో అధిక భాగం మెట్రో నగరాలదే. మొత్తం మొబైల్‌డేటా ట్రాఫిక్‌లో 20శాతం వీటిదేనని నివేదిక తెలిపింది. భవిష్యత్తులో 5జిలభ్యత, పనితీరు, పరికరాల ధరలుతగ్గడం, కొత్త డేటాఆధారిత యాప్‌లు, సేవలతో 5జివృద్ధి మరింతవేగవంతం కానుంది.

## ఆదివారం కూడా పనిచేయనున్న బ్యాంకులు!


**న్యూఢిల్లీ, మార్చి 21:** బ్యాంకు ఖాతాదారులకు గుడ్‌న్యూస్. బ్యాంకులకు ఆదివారం సెలవు అని అందరికీ తెలుసు. ప్రతి నెల ఆదివారం, రెండో శనివారం బ్యాంకులకు సెలవు దినాలు. అందువల్ల ఏవైనా ముఖ్యమైన పనులు ఉంటే వర్కింగ్ డేస్‌లో కంప్లీట్ చేసుకుంటారు. కానీ ఈ నెలలో ఆదివారం కూడా బ్యాంకులు పనిచేయనున్నాయి. ఈ యేడాది మార్చి 31 ఆదివారం కానుంది. దీంతో ఈ మేరకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ప్రకటన విడుదల చేసింది. మార్చి 31 ఆదివారం ప్రభుత్వం రంగ బ్యాంకులన్నీ యధావిధిగా సేవలు అందిస్తాయని ప్రకటించింది. అయితే ఈ యేడాది ఫైనాన్షియల్ ఇయర్ ముగింపు రోజు ఆదివారం కావడంతో ఆర్‌బిఐ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా మార్చి 31న ఫైనాన్షియల్ ఇయర్ ముగిసిన తర్వాత ఏప్రిల్ 1న బ్యాంకులకు సెలవుగా పరిగణిస్తారు. బ్యాంకు దస్త్రాల అడిటింగ్ కోసం ఏప్రిల్ 1న లావాదేవీలు నిర్వహించరు. కాబట్టి సెలవు దినమైనా ఆదివారం రోజున దేశవ్యాప్తంగా ప్రభుత్వ లావాదేవీలు నిర్వహించే బ్యాంకుల శాఖలు యధావిధిగా పనిచేయాలని ఆర్‌బిఐ సూచించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా ప్రభుత్వ లావాదేవీలను, ఖాతాల్లోకి నగదు చెల్లింపులు, జమలను యధావిధిగా కొనసాగించాలని తెలిపింది. ఆర్‌బిఐ ఆదేశాలతో తెలుగు రాష్ట్రాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు ఆదివారం యధావిధిగా పనిచేయనున్నాయి.




# వాణిజ్యం

## క్రెడిట్ కార్డులకు కొత్త రూల్స్

**ముంబై, మార్చి 21:** కొత్త ఆర్థిక సంవత్సరంలో క్రెడిట్ కార్డు విషయంలో కొన్ని మార్పులు రాబోతున్నాయి. ఎస్‌బిఐ, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, ఎస్ బ్యాంకు వంటి ప్రధాన బ్యాంకులు లాంజ్ యాక్సెస్, రివార్డ్ పాయింట్ల విషయంలో కీలక మార్పులు తీసుకొస్తున్నాయి. ప్రముఖ ప్రభుత్వ రంగ బ్యాంకు ఎస్‌బిఐ క్రెడిట్‌కార్డు రివార్డ్‌పాయింట్ల విధానాల్లో మార్పు చేసింది. ఇప్పటివరకు అద్దె చెల్లింపులపై రివార్డ్ పాయింట్లను అందిస్తున్న బ్యాంకు, ఇకపై ఆ తరహా రివార్డులను నిలిపివేయనుంది. ఏప్రిల్ 1 నుంచి ఈ నిబంధనలు వర్తించనున్నాయి. ఎస్‌బిఐ అందిస్తున్న ఎస్‌బిఐ కార్డ్ ఎలైట్, సింప్లీ క్లిక్ ఎస్‌బిఐ కార్డులు వినియోగిస్తున్న వారిపై ఈ ప్రభావం ఉండనుంది. కాంప్లిమెంటరీ ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ విషయంలో నిబంధనల్ని ఐసిఐసిఐ బ్యాంకు సవరించింది. రానున్న త్రైమాసికంలో ఈ సదుపాయం పొందాలంటే మునుపటి త్రైమాసికంలో కార్డ్




ద్వారా కనీసం రూ.35వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. కోరల్ క్రెడిట్ కార్డు, మేక్ మై ట్రిప్ ఐసిఐసిఐ బ్యాంకు ప్లాటినం క్రెడిట్ కార్డు సహా వివిధ రకాల కార్డులకు ఈ నిబంధనలు వర్తిస్తాయి. ఐసిఐసిఐబ్యాంకు తరహానే ఎస్‌బ్యాంకు కూడా లాంచ్ యాక్సెస్‌లో నిబంధనల్ని సవరిం చింది. ఏప్రిల్1 నుంచి ఏ త్రైమాసింలో లాంజ్ సదుపాయం పొందాలన్నా అంతకు మునుపటి త్రైమాసికంలో కార్డ్ ద్వారా కనీసం రూ.10వేలు వెచ్చించాల్సి ఉంటుందని పేర్కొంది. ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంకు అందిస్తున్న మాగ్నస్ క్రెడిట్‌కార్డ్‌పై రివార్డ్‌పాయింట్లు, లాంజ్‌యాక్సెస్ తో పాటు వార్షిక రుసుముల్లో కీలక మార్పుల్ని తీసుకొచ్చింది. బీమా, గోల్డ్, ఇంధనం కోసం క్రెడిట్ కార్డ్ ద్వారా జరిపే చెల్లింపులపై ఇక నుంచి ఎలాంటి రివార్డ్ పాయింట్లూ ఇవ్వబోమని స్పష్టంచేసింది. ఎయిర్‌పోర్ట్ లాంజ్ యాక్సెస్ పొందాలంటే మూడు నెలల్లో కనీసం రూ.50 వేలు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఒక కేలండర్ ఇయర్ దేశీయ, అంతర్జాతీయలాంజ్‌ల్లోకి కాంప్లిమెంటరీ గెస్ట్ సందర్శనల సంఖ్యను కూడా యేడాదికి 8 నుంచి 4కు తగ్గించనుంది. ఏప్రిల్ 20నుంచి ఈకొత్త మార్పులుఅమల్లోకి వస్తాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.